# AADHUNIKA RACHANA BHASHA - PARISILANA

**(Pathrikalu Aadharanga)**

A thesis submitted during **June 2011** to the University of Hyderabad in partial fulfillment of the award of a Ph.D. degree in Department of Telugu.


Researcher

**Chunduru Manikya Rao**

Supervisor

**Prof. N.S. Raju**

Department of Telugu

School of Humanities

University of Hyderabad

(P.O.) Central University, Gavhibowli

Hyderabad – 500 046

Andhra Pradesh

India

# ఆధునిక రచనాభాష - పరిశీలన

(పత్రికలు ఆధారంగా)

పరిశోధకుడు

**చుండూరు మాణిక్యరావు**

పర్యవేక్షణ

**నడుపల్లి శ్రీరామరాజు**

హైదరాబాద్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖకు పిహెచ్‌డి పట్టా కోసం సమర్పించిన సిద్ధాంత గ్రంథం.

**యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్**

**హైదరాబాద్**

**2011**

Date : 03/06/ 2011

# DECLARATON

I **Chunduru Manikya Rao** hereby declare that this thesis entitled ***"AADHUNIKA RACHANA BHASHA – PARISILANA (Pathrikalu Aadharanga)"*** submitted by me under the guidance and supervision of Professor **N.S. Raju** is a bonafide research work. I also declare that it has not been submitted previously in part or in full to this University or any other University or Institution for the award of any degree or diploma.

Date: 3/6/11

(Chunduru Manikya Rao)

Regd. No. 06HTPH01

Date:03 /06/2011

# CERTIFICATE

This is to certify that the thesis entitled ***"AADHUNIKA RACHANA BHASHA - PARISILANA (Pathrikalu Aadharanga)"*** submitted by **Chunduru Manikya Rao** bearing Regd. No. 06HTPH01 in partial fulfillment of the requirements for the award of Doctor of Philosophy in **Telugu** is a bonafide work carried out by him under my supervision and guidance.

The thesis has not been submitted previously in part or in full to this University or any other University or Institution for the award of any degree or diploma.

(Prof. N.S. Raju)
Research Supervisor

Head
Department of Telugu
University of Hyderabad

Dean
School of Humanities
University of Hyderabad

# కృతజ్ఞతలు

నాకు జన్మనిచ్చిన అమ్మ (సుందరమ్మ)కు, నేను ఈ స్థాయిలో ఉంటే చూడాలని అభిలషించిన నాన్న (కీ.శే. శ్రీరాములు) కు శిరస్సు వంచి వినమ్రంగా...

పిహెచ్.డి కోసం తెలుగు శాఖలో పరిశోధన చేసేందుకు అవకాశం కల్పించిన హైదరాబాదు విశ్వవిద్యాలం వారికి, పరిశోధనకు ఉపకరించే విధంగా అందించిన ఫెల్లోషిప్ (JRF) గాను యూ.జి.సి వారికి ప్రత్యేకంగా...

రాజ్యాంగంలో రిజర్వేషన్ల ఏర్పాటు చేసి సమాజంలో నాకు ఒక గుర్తింపు తెచ్చుకునేందకు అవకాశం ఇచ్చిన డా. బి.ఆర్.అంబేద్కర్ గారికి నిండు మనస్సుతో ...

ఆధునిక రచనా భాషలో పరిశోధన చేసేందుకు ప్రోత్సహించి, విలువైన సూచనలతో సక్రమ మార్గంలో సిద్ధాంత గ్రంథం రాసేందకు అన్ని విధాల సహకరించిన గురువు, నా పరిశోధనా పర్యవేక్షకులు, ఆచార్య నడుపల్లి శ్రీరామరాజు గారికి ఆత్మీయంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ అంశాన్ని పరిశోధనగా గ్రహించడం వలనే నేను ఆస్ట్రేలియా దేశం (2010 జులై 4-7) వెళ్లి, బ్రిస్‌బెయిన్ నగరంలో గల 'యూనివర్సిటీ ఆఫ్ క్వీన్స్‌లాండ్' లో "The Effect Of News Papers On Modern Telugu Language" (ఆధునిక తెలుగుభాషపై పత్రికల ప్రభావం) అనే అంశం పై పత్రసమర్పణ చేసే అవకాశం వచ్చింది. ఈ విషయంలో నా గురువు గారు ఎన్. ఎస్. రాజుగారు ప్రోత్సాహం చాలా ఉంది.

నా పరిశోధనకు విలువైన సూచనలు, సలహాలు అందించిన ఆచార్య బేతవోలు రామబ్రహ్మం గారు, ఆచార్య ఎస్. శరత్‌జ్యోత్స్నారాణి గారు, ఆచార్య. తుమ్మల రామకృష్ణ గారు, ఆచార్య. అరుణకుమారి గారు, ఆచార్య రేమిల్ల వేంకట రామకృష్ణశాస్త్రి గారు, డా. పిల్లలమర్రి రాములు గారు, డా. దార్ల వెంకటేశ్వరరావు గారు, డా. విజయలక్ష్మి గారు, డా. పవన్ కుమార్ గారు, డా. భుజంగ రెడ్డి గారు, డా. దాసరి విజయ కుమారి గారు, డా. అద్దంకి శ్రీనివాస్‌గార్లకు...

నా పరిశోధనకు విలువైన సూచనలు ఇచ్చిన డాక్టర్స్ కమిటీ సభ్యులు ఆచార్య గారపాటి ఉమామహేశ్వరరావు గారు, ఆచార్య పరిమి రామనరసింహం గారికి ...

నా చదువుకి, పరిశోధనకు విలువైన సూచనలు, సలహాలు అందించిన మేనేజ్‌మెంట్ శాఖ ఆచార్యులు, స్టూడెంట్స్ వెల్ఫేర్ డీన్ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ గారికి ప్రత్యేక కృజ్ఞతలు. ఎక్కడో కృష్ణాజిల్లాలో మారుమూల గ్రామం పోలుకొండలో పుట్టిన నేను ఆస్ట్రేలియాలో సెమినార్‌కు వెళ్లగలిగానంటే ఆయన ప్రోత్సాహమే. నా అభివృద్ధిలో ఆయన సూచనలు, సలహాలు అంత విలువైవని. అలాగే నేను ఆస్ట్రేలియా వెళ్లేందుకు ఆర్థిక సహాయం అందించిన యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ యాజమాన్యానికి ప్రత్యేకంగానూ, యూనివర్సిటీలో ఆత్మీయులు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా. సిహెచ్. వెంకటేశ్వరరావు గారికి...

కష్టాలను దిగమింగి నా అభివృద్ధిలోనే సంతోషాన్ని పొందిన అన్నయ్యలు ప్రకాశరావు గారు, వాసు గారు, విల్సన్‌రాజు గారు, అక్క పూర్ణజ్యోతి గారు, బావ కుమార్‌రాజు గారు, వదినలు కుమారి గారు, కళ్యాణి గారు, శ్యామల గారు, ఇంకా నా కుటంబ సభ్యులందరికీ... అలాగే మావయ్య మధుబాబు గారు, అత్తయ్య కృపావతి, బావమర్థులు సునీల్, అనీల్ లకు ...

ఇంగ్లీషు వ్యాసాలను అనువదించడంలో సహాయం అందించిన మిత్రుడు చిట్టిబాబుకి, మిత్రులు సుబ్బారావు, మాధవరావు, వెంకట్రావు, రమేష్, శ్యాంప్రసాద్, సునీల్, సిద్దార్థ, విజయ్ కుమార్, రవి కుమార్, అలాగే జూనియర్స్ గిన్నె రవి, గంగాప్రసాద్, రవిబాబు, సాయిబాబు, బాలకృష్ణ అలాగే మిగిలిన వారందరికీ...

తెలుగు శాఖ కార్యాలంలో సహాయ సహకారాలందించిన భవానీగారు, విష్ణువర్ధనరెడ్డి, శ్రీధరన్, కిషన్ గారు. .. ఇంకా నా పరిశోధనకు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను సహకరించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.

నా కష్టాల్లోను, సంతోషంలోను తోడు ఉన్న నా జీవిత భాగస్వామి సునీతకు నిండు మనస్సుతో కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

చుండూరు మాణిక్యరావు

3 - 6 - 2011

# ముందు మాట

'ఆధునిక రచనాభాష - పరిశీలన (పత్రికల ఆధారంగా)' పరిశోధన అంశంగా తీసుకోవడానికి నేపథ్యం ఏమిటంటే, ప్రస్తుత కాలంలో తెలుగులో రచనలు చాలా వరకు స్థానిక మాండలికల్లో రాయాలనే బలమైన వాదన ఉంది. కానీ ఆవిధంగా రచనలు చేయడం వల్ల రచనల్లోని విషయం అందరికి చేరడంలేదనేది స్పష్టం. ప్రమాణభాష అందరికి అర్థమవుతుంది. అయితే ఏది ప్రమాణభాష, దాని లక్షణాలు ఏమిటి అనేది ప్రశ్నార్థకం. ఈ నేపథ్యంలో ప్రమాణభాషా లక్షణాలను గ్రంథస్తం చేయాల్సిన అవసరం ఉంది. కావ్యభాషకు ఈ రకమైన లక్షణ గ్రంథాలు ఉన్నాయి. కానీ ఆధునిక రచనాభాషకు ఎలాంటి లక్షణగ్రంథం లేదు. దీనిని అధిగమించడానికి పత్రికలలో భాషను ఆధారంగా చేసుకుని 'ఆధునిక రచనా భాష'ను పరిశీలించడమైంది.

ముందుగా సంప్రదాయ వ్యాకరణాలపై పిహెచ్.డి చేయాలని సంకల్పించినా, దానిని వారించి, వ్యాకరణాలపై ఇప్పటికే చాలా పరిశోధనలు వచ్చాయని, ప్రస్తుత కాలంలో రచనా విధానంపై పరిశోధనలు అంతగా రాలేదని దానిని మనం కొంత భర్తీ చేయాలని ఆచార్య నడుపల్లి శ్రీరామరాజుగారు ఈ అంశాన్ని పరిశోధన అంశంగా నిర్ధారించారు. ఈ విషయంపై ప్రముఖ భాషాశాస్త్రవేత్తలు ఆచార్య చేకూరి రామారావు గారితోనూ, డాక్టర్స్ కమిటీ సభ్యులు ఆచార్య గారపాటి ఉమామహేశ్వరరావు గారితోనూ, ఆచార్య పరిమి రామనరసింహం గారితోనూ చర్చించిన తర్వాత పరిశోధన ప్రారంభించడమైంది. ఆచార్య చేకూరి రామారావుగారు ఇచ్చిన 'మాట్లాడే భాషకు రాసే భాషకు మధ్యసంబంధం'కు సంబంధించిన ఇంగ్లీషు వ్యాసాలు ఈ పరిశోధనకు బాగా ఉపకరించాయి. అలాగే అప్పకవీయంలోని

ద్వితీయాశ్వాసంలో విరించిన భాషాంశాలను 'దీపిక' పేరుతో ఆచార్య నడుపల్లి శ్రీరామరాజు పరిశోధనాగ్రంథం ముద్రించారు. అయితే ఇది కావ్యభాషలోని భాషాంశాలు గురించి విపులంగా వివరించడం జరిగింది. కానీ ఆధునిక రచనాభాషలో కూడా భాషాంశాలు గురించి చర్చించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత పరిశోధనకు మాదిరిగా 'దీపిక' పుస్తకం చాలా వరకు ఉపయోగపడింది. విశ్వవిద్యాలయం నిర్ధారించిన సెమిస్టర్ చివరలో డాక్టర్స్ కమిటీ సభ్యులు మీటింగ్స్‌లో ఈ పరిశోధనకు సంబంధించిన విషయాలు ఎప్పటికప్పుడు చర్చించి లక్ష్యం దిశగా విలువైన సలహాలు ఇచ్చారు.

"ఆధునిక రచనాభాష - పరిశీలన (పత్రికల ఆధారంగా)" గురించి చూస్తే, పరిశోధనకు సంబంధిచిన దినపత్రికలు అన్ని 'హైదరమాద్ సిటీ సెంట్రల్ గ్రంథాలయం' (అఫ్జల్‌గంజ్)లో సేకరించడమైంది. ఉపయుక్త గ్రంథాలు తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయంలోనూ, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ లోని ఇందిరాగాంధీ మెమోరియల్ గ్రంథాలయంలో సేకరించడమైంది. ఇక పరిశోధనలో మొదటి విభాగంలో పరిశోధనా విధానం గురించి, రెండవ విభాగంలో మాట్లాడేభాషకు రాసేభాషకు మధ్యసంబంధ లక్షణాలు, మూడవ విభాగంలో తెలుగులో రాసేభాష, నాల్గవ విభాగంలో పత్రికాభాష, ఐదవ విభాగంలో పత్రికలలో భాషాంశాలు విశ్లేషణ, వాక్యం, పత్రికలపై ఇంగ్లీషు ప్రభావం, ఆరోవ విభాగంలో సింహావలోకనం తదితర అంశాలు వివరించడమైంది. ఈ అంశాలు తెలుగు భాషా సమాజానికి కొంతమేర అయినా ఉపయోగపడతాయిని పరిశోధన అంశం ఉద్దేశం.

చుండూరు మాణిక్యరావు

3 - 6 - 2011

# విషయ సూచిక


| | |
|---|---|
| కృతజ్ఞతలు | i |
| ముందుమాట | iii |
| విషయ సూచిక | v |
| సంకేత పద వివరణ | xii |
| 1. పరిశోధన విధానం (Research Methodology) | 1 |
| 1.1 పరిచయం | 1 |
| 1.2 పరిశోధన ఆవశ్యకత (Purpose of the Study) | 1 |
| 1.3 పరిశోధన ఆశయాలు (Objectives of the Study) | 3 |
| 1.4 పరిశోధన ప్రణాళిక (Research Design) | 3 |
| 1.5 ఊహా ప్రతిపాదన (Hypothesis) | 5 |
| 1.6 పరిశోధన సామాగ్రి సేకరణ (Collection of Source Material and Data) | 5 |
| 1.7 పరిశోధన సామాగ్రి పట్టిక (Source Material and Data Table) | 6 |
| 2. ఆధునిక రచనాభాష పరిశీలన | 10 |
| 2.1 పరిచయం | 10 |
| 2.2 భాష - సంస్కృతి | 10 |

2.3 మాట్లాడే భాషకు - రాసేభాషకు మధ్య సంబంధం 13

2.3.1 భాష 13

2.3.2 లిపి - రచనా వ్యవస్థ 15

2.3.2.1 పదలిపి (Logographic) 17

2.3.2.2 అక్షర లిపి (Syllabic) 17

2.3.2.3 ధ్వని లిపి (Alphabetic) 17

2.3.2.4 భాషకు లిపికి మధ్య సంబంధం 18

2.4 మాట్లాడే భాష - రాసేభాష పై చర్చ 21

2.4.1 పాశ్చాత్యుల అభిప్రాయాలు 21

2.4.2 చేకూరి రామారావుగారి అభిప్రాయం 28

2.4.3 రంగనాయకమ్మగారి అభిప్రాయం 31

2.5 ముగింపు 35

2.5.1 మాట్లాడే భాష - రాసేభాషల మధ్య సంబంధ లక్షణాలు 37

3. తెలుగులో రాసేభాష 39

3.1 సృజనాత్మక రచనలు 39

3.1.1 పూర్వ మండలం (ఉత్తరాంధ్ర/కళింగ) 39

3.1.2 ఉత్తర మండలం (తెలంగాణ) 42

3.1.3 దక్షిణ మండలం (రాయలసీమ) 44

3.14 మధ్య మండలం (కోస్తాంధ్ర) 46

3.2 ముగింపు 48

4. పత్రికా భాష 49

4.1 పరిచయం 49

4.2 తొలి తెలుగు పత్రిక 49

4.3 పత్రికా భాష 50

4.4 పత్రికలలో రచనా పద్ధతులు 51

4.4.1 పత్రికల్లో సాధారణ శైలిలో రాసే పద్ధతి 52

4.4.2 పత్రికల్లో కవితాత్మకంగా రాసే పద్ధతి 54

4.5 ముగింపు 57

5. పత్రికాభాష - విశ్లేషణ 58

5.0 పరిచయం 58

5.1 వర్ణస్థాయిలో పర్యాయత 59

5.1.1 ఉ / ఒ (వర్తమానం / భవిష్యత్) 59

5.1.2 ఒ/వో, ఉ/వు, వ/వొ 60

5.1.3 అయిన /ఐన 61

5.1.4 ఔ / అవ్ 61

5.1.5 అ / ఇ 63

5.1.6 ట / డ 63

5.1.7 మహాప్రాణం / అల్పప్రాణం 64

5.1.8 ఇతర వర్ణాలు 65

5.2 పదస్థాయిలో పర్యాయత 66
5.2.0 పరిచయం 66
5.2.1 ఏం / ఏమి 67
5.2.2 లేకుంటే / లేకపోతే 67
5.2.3 వద్దు / కూడదు 70
5.2.4 అయ్యారు - అయినారు / ఐనారు 72
5.2.5 అయ్యాయి - అయినాయి /ఐనాయి 73
5.2.6 అయ్యింది - అయినది / ఐనది 75
5.2.7 చేశారు /చేసినారు 76
5.2.8 బోతుంది /నుంది 77
5.2.9 యే / నే 78
5.2.10 న్న / ం, న / ం 79
5.3 లిపిలో పర్యాయత 81
5.3.1 ణ్ణ / ణ్న 81
5.3.2 ళ్ళ / ళ్ల 82
5.4 వ్యాకరణ కార్యాలు 83
5.4.1 తెలుగు సంధులు 83
5.4.1.1 ఉకారసంధి 83
5.4.1.2 ఇకారసంధి 90
5.4.1.3 అకారసంధి 93
5.4.1.4 యడాగమ ప్రయోగాలు 93

5.4.1.5 టుగాగమ ప్రయోగాలు 94

5.4.1.6 గసడదవాదేశ ప్రయోగాలు 94

5.4.1.7 ని + అ = న్న 94

5.4.1.8 సరళాదేశ ప్రయోగాలు 94

5.4.1.9 ఆమ్రేడిత ప్రయోగాలు 94

5.4.1.10 లు-ల-న ల ప్రయోగాలు 95

5.4.1.11 వకారలోపం 95

5.4.1.11.1 లకారంలో అచ్చు లోపం ... 95

5.4.1.11.2 వకారం లోపించడం ... 97

5.4.1.11.3 హ్రస్వ వకారానికి లోపం ... 98

5.4.1.12 లకారంలో అచ్చు లోపం ... 98

5.4.1.13 భవిష్యతర్థంలో అకార లోపం 99

5.4.1.14 సందేహార్థంలో నకారాగమం 100

5.4.2 సంస్కృత సంధులు 101

5.4.2.1 సవర్ణదీర్ఘసంధి 101

5.4.2.2 గుణసంధి 102

5.4.2.3 విసర్గసంధి 102

5.4.2.4 యణాదేశసంధి 103

5.4.3 సమాస రూపాలు 103

5.4.3.1 ద్వంద్వ సమాసం 103

5.4.3.2 తత్పురుష సమాసం 104

5.4.3.3 కర్మధారయ సమాసం 104

5.5 మాండలికాలు 105

5.6 నానుడి / జాతీయం / సామెత 106

5.7 జంట పదాలు 108

5.8 జన వ్యవహారంలో తక్కువగా ఉండే ప్రయోగాలు 108

5.9 వాక్యం 115

5.9.1 దీర్ఘ వాక్యాలు 116

5.9.2 సంశ్లిష్ట వాక్యాలు 122

5.9.3 'కొను' ధాతువు లేని వాక్యాలు 124

5.9.4 కర్మణి వాక్యాలు 126

5.9.4.1 'బడు'బదులుగా "జరుగు' క్రియతో రాసే వాక్యాలు 127

5.9.5 కుండలీకరణాల్లోని వాక్యాలు 128

5.9.5.1 వార్తాకథనం మధ్యలో కుండలీకరణాల్లో మరో వాక్యం 128

5.9.5.2 తెలుగు పదానికి కుండలీకరణాల్లో ఇంగ్లీషు 132

5.9.5.3 ఇంగ్లీషు పదానికి కుండలీకరణాల్లో తెలుగు 134

5.9.6 నామ్నీకరణాలు 135

5.9.6.1 ఉల్లేఖన చిహ్నాల్లో శీర్షికలు 136

5.9.6.1.1 ఒక పదానికి మాత్రమే అర్థం ఉండే వాక్యాలు 136

5.9.6.1.2 రెండు పదాలకు అర్థం ఉండే వాక్యాలు 137

5.9.6.1.3 కొత్త పదాలు కల్పించి రాయడం 141

5.10 పత్రికలలో ఇంగ్లీషు పదాలు రాయడం 142

5.11 ఇంగ్లీషు - తెలుగు రెండు ప్రయోగాలు రాయడం 148

5.12 తెలుగులో ఇంగ్లీషు జాతీయాలు 150

5.13 పద సంగ్రహ రూపం 151

5.14 పత్రికలలో ఉర్దూ, హిందీ పదాలు 154

5.15 ముగింపు 155

6. సింహావలోకనం 157

7. అనుబంధం 163

8. ఉపయుక్త గ్రంథసూచి 171

!!!!!!!!

## సంకేత పద వివరణ

చూ - చూడు

చూ. పు - చూడు పుట

చూ. అ - చూడు అనుబంధం

చూ. అ. పు. సం.  - చూడు అనుబంధం పుట సంఖ్య

# 1. పరిశోధన విధానం (Research Methodology)

## 1.1 పరిచయం :

మాట్లాడేభాష గురించి యూనివర్సిటీ స్థాయిలో భాషాశాస్త్ర దృక్పథంతో ఇప్పటివరకు చాలా పరి శో ధనలు జరిగాయి. రాసేభాష గురించి పరిశోధనలు అంతగా జరగలేదు. ప్రస్తుత కాలంలో పత్రికలలో రాస్తున్న తెలుగు భాష అందరికి అర్థమవుతుంది. అంటే ఇతర రచనలు అర్థం కావడంలేదని కాదు, కాని కొన్ని రచనలు తక్కువ స్థాయి విద్యావంతులకు చదవటానికి ఇబ్బందులు కలుగుతున్నాయి. కానీ పత్రికలలో రాసేభాషలో ఇలాంటి ఇబ్బందులు ఎదురుకావని చెప్పవచ్చు. అందరికి అర్థమయ్యే రీతిలో రాసేదే పత్రికాభాష, దీనిని ఆధునిక రచనాభాషగా నిర్ధారించడానికి సాధ్యాసాధ్యాలు చర్చించడానకి "ఆధునిక రచనాభాష - పరిశీలన (పత్రికలు ఆధారంగా)" అనే అంశాన్ని పరిశోధనకు ఎంచుకోడమైంది. ఈ అంశాన్ని ఏవిధంగా పరిశోధించింది 'పరిశోధన విధానం' (Research Methodology) లో వివరించడమైంది.

## 1.2 పరిశోధన ఆవశ్యకత (Purpose of the Study)

మాట్లాడే భాష అందరికి ఉంది. రాసే భాష కొందరికే ఉంటుంది. అయితే భాషను గూర్చి మాట్లాడటమంటే, మాట్లాడే భాషను గూర్చి మాట్లాడటమే అనే అభిప్రాయం బలంగా ఉంది. మొదటి ప్రపంచ యుద్ధం - రెండవ ప్రంపచయద్ధాల మధ్య కాలంలో యూరప్‌లోని చెకోస్లోవేకియాలో (ప్రేగ్) నగరంలో అభివృద్ధిచెందిన భాషాశాస్త్రవేత్తల అభిప్రాయాలను PRAGUE SCHOOL OF LINGUISTICS అనే పేరుతో పిలిచేవారు. ఆ సిద్ధాంత కర్తల్లో ఒకరైన జోసేఫ్ వాకీఫ్ "లిఖిత భాష మౌఖిక భాష నుంచే

ఏర్పడ్డా, కొన్నాళ్లకు స్వంత్రతంతగా అభివృద్ధి చెందుతుందని అందువల్ల దానిని వేరుగా అభివృద్ధి చేయాల్సి ఉంటుంది.''(1935) అని అన్నారు. అలాగే అమెరికన్ లింగ్విస్ట్ జెరాల్డ్ కెలీ (1928-1987) ఇదే అంశం పై ''మాట్లాడే భాష రాసే భాష ఒకటేనా అంటే, పూర్తిగా అవును అనలేము, పూర్తిగా కాదు అనలేము.'' అని అభిప్రాయపడ్డారు. ఇదే అంశంపై తెలుగు భాషా శాస్త్రవేత్త చేకూరి రామారావు గారు (87 : 2000). ''అవును కాదు అనేది సత్యానికి సన్నిహితమైన సంబంధం. ఎంత కాదు, ఎంత అవును అనేది భాషకూ - భాషకూ విద్యావ్యాప్తిని బట్టి నిర్ణయమవుతుంది.'' అని పేర్కొన్నారు. అందువల్ల రాసేభాష మాట్లాడే భాషల సంబంధం ఆధారంగా తెలుగులో రచనాభాష స్వరూపాన్ని తెలుసుకోవలసిన అవసరం ఉంది.

తెలుగు భాషలో రాతలో ఏకరూపత ఇప్పటికీ ఉందని గట్టిగా చెప్పలేకపోతున్నాం. దానికి ఉదాహరణగా నేడు వస్తున్న ప్రధాన రచనల్లో మాండలిక లక్షణాలు కనిపించడాన్ని ప్రధానంగా చూపవచ్చు. మౌఖిక - లిఖిత భాషల మధ్య భేదాలు ప్రస్తుత కాలంలో ప్రస్ఫుటంగా కనబడుతున్నప్పటికీ, ఆ తేడాను ఎక్కువమంది రచయితలు అంతగా పట్టించుకోడంలేదు అని అనిపిస్తుంది.

ఈ నేపథ్యంలో 'ప్రజలకు అర్థమయ్యేదే భాష' అనుకొంటే తెలుగు ప్రజలందరికీ అందిచాల్సిన సమాచారం ప్రాంతీయ లేదా మాండలిక భాషలో అందిస్తే విషయం కొందరికే చేరుతుంది. ఇటువంటి తరుణంలో పత్రికలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని చెప్పాలి. ఇక్కడ మళ్లీ మాట్లాడే భాషను పత్రికలు రాస్తున్నాయా? అంటే అలా చెప్పటమూ సరికాదు. ప్రజలకు సులువుగా అర్థమయ్యే రీతిలో రాస్తున్నాయని చెప్పవచ్చు. అందుకే

ఆధునిక రచనాభాష గూర్చి చర్చించాల్సిన అవసరం ఉందని తెలుస్తుంది. అందులో భాగంగా "ఆధునిక రచనా భాష - పరిశీలన (పత్రికలు ఆధారంగా)" అనే పరిశోధన అంశం గ్రహించడం జరిగింది.

### 1.3. పరిశోధన ఆశయాలు (Objectives of the Study)

1. తెలుగులో రాసేభాషకు ఉన్న ఏకరూపతను గుర్తించడం.
2. తెలుగులో రాసేభాష గురించి లక్షణాలను తెలుసుకోడం.
3. పత్రికాభాషాంశాలను విశ్లేషించడం.
4. మాట్లాడేభాషకు దగ్గరగా పత్రికలు రాసేభాషను రూపొందిస్తున్నాయి.
5. పత్రికలు సులువుగా అర్థమయ్యే రీతిలో రాస్తున్నాయి.

### 1.4. పరిశోధన ప్రణాళిక (Research Design)

ఈ పరిశోధన గ్రంథం ప్రధానంగా ఐదు విభాగాలుగా విభజించడం జరిగింది.

1. పరిశోధన విధానం - ఈ విభాగంలో పరిశోధన విధానం, పరిశోధన ఆవశ్యకత, ఊహాప్రతిపాదన, పరిశోధన ప్రణాళిక, పరిశోధన సామాగ్రి సేకరణ తదితర అంశాలు వివరించడమైంది.

2. ఆధునిక రచనాభాష పరిశీలన - ఈ విభాగంలో భాష - సంస్కృతి, మాట్లాడేభాషకు రాసేభాషకు మధ్య సంబంధం, ఇదే అంశంపై పాశ్చాత్యుల

అభిప్రాయాలు, చేకూరి రామారావుగారి అభిప్రాయాలు, రంగనాయకమ్మగారి అభిప్రాయాలు పేర్కొనడమైంది. మాట్లాడేభాషకు రాసేభాషకు మధ్య సంబంధం గురించి లక్షణాలు వివరించడమైంది.

3. తెలుగులో రాసేభాష - ఈ విభాగంలో సృజనాత్మక రచనలు రాష్ట్రంలో నాలుగు మాండలిక ప్రాంతాలనుంచి తీసుకుని పరిశీలించడమైంది. ఈ రచనలు ఎక్కువ మండలికంలో రచన చేసినవే తీసుకోడం జరిగింది. దీని సారంశం పరిశీలిస్తే సృజనాత్మక రచనలు ఎంత మాండలికంలో జరిగినా, రచన మొత్తం పరిశీలిస్తే రచయిత ప్రమాణభాషలోనే రచన చేసినట్టు కనిపిస్తుంది. అలాగే పత్రికలలో వచ్చే ప్రభుత్వ ప్రకటనల్లోని తెలుగును పరిశీలిస్తే ఇంగ్లీషు నుంచి తెలుగులోకి అనువదించి ప్రచురించినట్టు తెలుస్తుంది.

4. పత్రికాభాష - పత్రికాభాష కొద్దిపాటి చదువుకున్నవారికి సైతం అర్థమవుతుంది. ఇందులో సాధారణంగా, కవితాత్మకంగా వార్త రచనలు కనిపిస్తున్నాయి. ఈ విషయాలను పరిశీలించడమైంది.

5. పత్రికల్లో భాషాంశాలు - ఈ విభాగం పరిశోధనలో ప్రధానమైనది. దీనిలో వర్ణ స్థాయిలో కనిపించే పర్యాయత ఉదా : మహాప్రాణం / అల్పప్రాణం. ఉ /ఓ మొదలైనవి. ఆలాగే పదస్థాయిలో కనింపిచే పర్యాయత ఉదా : లేకుంటే / లేకపోతే. వద్దు / కూడదు మొదలైనవి. లిపిస్థాయిలో కనింపించే పర్యాయత ఉదా : ణ్ణ / ణ్న. ళ్ళ /ళ్ల మొదలైనవి. ఇంకా మాండలిక పర్యాయత, పత్రికలలో వ్యాకరణాంశాలు, మాండలిక పదాలు,

నానుడి/జాతీయం/సామెత, జంటపదాలు, రచనాభాషలోను, ప్రత్యేక ప్రసంగాల్లోనూ మాత్రమే కనింపిచే ప్రయోగాలు, వాక్యం, పత్రికలలో ఇంగ్లీషు ప్రభావం తదితర అంశాలు చర్చించడమైంది.

## 1.5. ఊహాప్రతిపాదన (Hypothesis)

1. ఆధునిక రచనాభాషలో పత్రికల రచన ఒకే విధంగా ఉంటుంది.
2. పత్రికాభాష మాట్లాడే భాషకు దగ్గరగా ఉంటుంది.
3. పత్రికాభాష ప్రమాణ భాషగా గుర్తించబడుతుంది.
4. ఆధునిక రచనాభాష అంటే పత్రికాభాషను చూపవచ్చు.
5. పత్రికాభాషకు ప్రత్యేక శైలి ఉంటుంది.

## 1.6 పరిశోధన సామాగ్రి సేకరణ (Collection of Source Material and Data)

ఆంధ్రప్రదేశ్‌లో సర్క్యులేషన్ లో ఎక్కువగా ఉన్న ఈనాడు, వార్త, ఆంధ్రజ్యోతి, ఆంధ్రప్రభ అనే పత్రికలు 2006 జూన్ నుంచి 2007 జూన్ వరకు తీసుకోడం జరిగింది.

ఈ నాలుగు పత్రికలు ఒక జూన్ నెలలో మొదటి ఆదివారం ఈనాడు, మొదటి సోమవారం వార్త, మొదటి మంగళవారం ఆంధ్రజ్యోతి, మొదటి బుధవారం ఆంధ్రప్రభ సేకరించడమైనది. మళ్లీ అదేనెలలో రెండవ సోమవారం ఈనాడు, రెండవ మంగళవారం వార్త, రెండవ బుధవారం ఆంధ్రజ్యోతి, రెండవ గురువారం ఆంధ్రప్రభ ఈవిధంగా పత్రికలు అన్నివారాలు వచ్చేలాగా అన్ని నెలలు ఒక సంవత్సరం పాటు సేకరణ జరిగింది.

ప్రతి పత్రిక 12 నెలలు (ఒక సంవత్సరం) గ్రహించడం జరిగింది. ఒక్కో పత్రిక నెలకు నాలుగు చొప్పున, వారాల వారీగా తీసుకోడం జరిగింది. అంటే ఒక్కో పత్రిక **12*** 4 = 48**.** ప్రతి పత్రిక 48 చొప్పున మొత్తం నాలుగు పత్రికలు కలిపి 4* 48 = 192**.** ఈ పత్రికల్లోని ప్రధాన పేజీలు మొదటి పేజీ నుంచి 4వ పేజీ వరకు తీసుకొని, అందులోని వార్తాంశాలు, సంపాదకీయల్లో భాషాంశాలు పరిశీలించడమైంది. జిల్లా ఎడిషన్లు ఈ పరిశోధనలోకి తీసుకోలేదు. ఎందు కంటే ప్రధాన పేజీలే రాష్ట్రమంతటా ఒకటిగా ఉంటాయి. జిల్లా ఎడిషన్లు ఆయా జిల్లా ప్రాధాన్యంతో ప్రచురిస్తారు. కాబట్టి ప్రధాన పేజీలు మాత్రమే పరిశోధనకు స్వీకరించడం జరిగింది. ఇందులో ఒక్కొక్క పత్రికలలోని భాషాంశాలను పరిశోధించడం జరగింది. ప్రతీ నెలలో ఏ పత్రిక ఏ ఏ వారం గ్రహించబడిందో క్రింద పట్టికలో చూపబడింది.

**పరిశోధన సామాగ్రి పట్టిక (Source Material and Data)**

| నెల | ఈనాడు (తేది) | వార్త (తేది) | ఆంధ్రజ్యోతి (తేది) | ఆంధ్రప్రభ (తేది) |
|---|---|---|---|---|
| 1. జూన్ 2006 | ఆదివారం (4/6) | సోమవారం (5/6) | మంగళవారం (6/6) | బుధవారం (9/6) |
| | సోమవారం (12/6) | మంగళవారం (13/6) | బుధవారం (14/6) | గురువారం (15/6) |
| | మంగళవారం (20/6) | బుధవారం (21/6) | గురువారం (22/6) | శుక్రవారం (23/6) |
| | బుధవారం (28/6) | గురువారం (29/6) | శుక్రవారం (30/6) | శనివారం (1/6) |
| 2. జులై 2006 | గురువారం (6/7) | శుక్రవారం (7/7) | శనివారం (8/7) | ఆదివారం (9/7) |
| | శుక్రవారం (14/7) | శనివారం (15/7) | ఆదివారం (16/7) | సోమవారం (17/7) |

| | | | | |
|---|---|---|---|---|
| | శనివారం (22/7) | ఆదివారం (23/7) | సోమవారం (24/7) | మంగళవారం (25/7) |
| | ఆదివారం (30/7) | సోమవారం (31/7) | మంగళవారం (3/7) | బుధవారం (11/7) |
| 3. ఆగస్టు 2006 | సోమవారం (7/8) | మంగళవారం (8/8) | బుధవారం (9/8) | గురువారం (10/8) |
| | మంగళవారం (15/8) | బుధవారం (16/8) | గురువారం (17/8) | శుక్రవారం (18/8) |
| | బుధవారం (23/8) | గురువారం (24/8) | శుక్రవారం (25/8) | శనివారం (19/8) |
| | గురువారం (3/8) | శుక్రవారం (11/8) | శనివారం (5/8) | ఆదివారం (6/8) |
| 4. సెప్టెంబరు 2006 | శుక్రవారం (1/9) | శనివారం (2/9) | ఆదివారం (3/9) | సోమవారం (4/9) |
| | శనివారం (9/9) | ఆదివారం (10/9) | సోమవారం (11/9) | మంగళవారం (12/9) |
| | ఆదివారం (17/9) | సోమవారం (18/9) | మంగళవారం (19/9) | బుధవారం (20/9) |
| | శనివారం (30/9) | మంగళవారం (26/9) | బుధవారం (27/9) | గురువారం (28/9) |
| 5. అక్టోబరు2006 | మంగళవారం (3/10) | బుధవారం (4/10) | గురువారం (5/10) | శుక్రవారం (6/10) |
| | బుధవారం (11/10) | గురువారం (12/10) | శుక్రవారం (13/10) | ఆదివారం (15/10) |
| | గురువారం (19/10) | శుక్రవారం (20/10) | శనివారం (21/10) | ఆదివారం (22/10) |
| | బుధవారం (25/10) | శనివారం (28/10) | ఆదివారం (29/10) | సోమవారం (30/10) |
| 6.నవంబరు2006 | శనివారం (4/11) | ఆదివారం (5/11) | సోమవారం (6/11) | మంగళవారం (7/11) |
| | ఆదివారం (12/11) | సోమవారం (13/11) | మంగళవారం (14/11) | బుధవారం (15/11) |
| | సోమవారం (20/11) | మంగళవారం (21/11) | బుధవారం (22/11) | గురువారం (23/11) |

| | | | | |
|---|---|---|---|---|
| | మంగళవారం (28/11) | బుధవారం (29/11) | గురువారం (30/11) | శుక్రవారం (2/11) |
| 7. డిసెంబరు2006 | బుధవారం (6/12) | గురువారం (7/12) | శనివారం (9/12) | శనివారం (2/12) |
| | గురువారం (14/12) | శుక్రవారం (15/12) | శనివారం (16/12) | ఆదివారం (17/12) |
| | శుక్రవారం (22/12) | శనివారం (23/12) | ఆదివారం (24/12) | సోమవారం (25/12) |
| | శనివారం (30/12) | ఆదివారం (31/12) | సోమవారం (4/12) | మంగళవారం (5/12) |
| 8. జనవరి2007 | ఆదివారం (7/1) | మంగళవారం (9/1) | సోమవారం (8/1) | గురువారం (11/1) |
| | సోమవారం (15/1) | మంగళవారం (16/1) | బుధవారం (17/1) | గురువారం (18/1) |
| | మంగళవారం (23/1) | బుధవారం (24/1) | గురువారం (25/1) | శుక్రవారం (26/1) |
| | బుధవారం (31/1) | గురువారం (4/1) | శుక్రవారం (5/1) | శనివారం (6/1) |
| 9. ఫిబ్రవరి2007 | గురువారం (1/2) | శుక్రవారం (2/2) | శనివారం (3/2) | ఆదివారం (4/2) |
| | శుక్రవారం (9/2) | శనివారం (10/2) | ఆదివారం (11/2) | సోమవారం (12/2) |
| | శనివారం (17/2) | ఆదివారం (18/2) | సోమవారం (19/2) | మంగళవారం (20/2) |
| | ఆదివారం (25/2) | సోమవారం (26/2) | మంగళవారం (27/2) | బుధవారం (28/2) |
| 10. మార్చి2007 | సోమవారం (5/3) | మంగళవారం (6/3) | బుధవారం (7/3) | గురువారం (8/3) |
| | మంగళవారం (13/3) | బుధవారం (14/3) | గురువారం (15/3) | శుక్రవారం (16/3) |
| | బుధవారం (21/3) | గురువారం (22/3) | శుక్రవారం (23/3) | శనివారం (24/3) |
| | గురువారం (29/3) | శుక్రవారం (30/3) | శనివారం (31/3) | ఆదివారం (11/3) |

| | | | | |
|---|---|---|---|---|
| 11. ఏప్రిల్2007 | శుక్రవారం (6/4) | శనివారం (7/4) | మంగళవారం (10/4) | సోమవారం (9/4) |
| | శనివారం (14/4) | ఆదివారం (15/4) | సోమవారం (16/4) | మంగళవారం (17/4) |
| | ఆదివారం (22/4) | సోమవారం (23/4) | మంగళవారం (24/4) | బుధవారం (25/4) |
| | సోమవారం (30/4) | మంగళవారం (3/4) | సోమవారం (2/4) | గురువారం (5/4) |
| 12. మే 2007 | మంగళవారం (1/5) | బుధవారం (2/5) | గురువారం (3/5) | శుక్రవారం (4/5) |
| | బుధవారం (9/5) | గురువారం (10/5) | శుక్రవారం (11/5) | శనివారం (12/5) |
| | గురువారం (17/5) | శుక్రవారం (18/5) | శనివారం (19/5) | ఆదివారం (20/5) |
| | శుక్రవారం (25/5) | శనివారం (26/5) | ఆదివారం (27/5) | శనివారం (26/5) |
| మొత్తం **192** | **48** | **48** | **48** | **48** |

!!!!!

# 2. ఆధునిక రచనాభాష - పరిశీన

## 2.1 పరిచయం

'ఆధునిక రచనా భాష పరిశీలన' అంశం గూర్చి చర్చించే ముందు సమాజం, సంస్కృతి, భాష అనే వాటికి ఉన్న సంబంధం గురించి తెలుసుకోవలసి ఉంది.

ఒకే రకమైన సంప్రదాయాలు, కట్టుబాట్లు కలిగిన కొన్ని కుటుంబాలు కలసి ఒక సమాజంగా స్థిరపడతాయి. అంటే పరిసరాలకు తగినట్టుగా జీవనంసాగించే కొన్ని గుంపుల కూటమి అని చెప్పవచ్చు. అలా ఏర్పడ్డ గుంపులు తమ జీవనవిధానం కోసం కొన్ని అలవాట్లు ఏర్పరుచుకుంటారు. ఉదాహరణకు నివాస గృహం, దేవతారాధనలు, వివాహ సంబంధాలు మొదలైనవి. ఒకే రకమైన సమాజంతో మాత్రమే వారికి సంబంధ బాంధవ్యాలు ఉంటాయి. ఈవిధంగా ఏర్పడ్డ సమాజంతో తమకు తాముగా  ఏర్పరుచుకున్న సంస్కృతి - భాషలు ఆయా గుంపుల మధ్య స్నేహసంబంధ విషయాల్లోనూ, ఇతర అవసరాల్లోను కీలక పాత్ర పోషిస్తాయి. అంటే ఒక సమాజానికి సంస్కృతి - భాషలు రెండు కళ్లులాంటివి అని చెప్పవచ్చు.

## 2.2 భాష - సంస్కృతి

భాషాసంస్కృతుల గురించి తెలుగులో చెప్పిన భాషాశాస్త్రవేత్తలున్నారు. వాటిని క్లుప్తంగా పరిశీలిస్తే కింద విషయాలు తెలుస్తాయి.

“మానవజాతి భౌతిక సాంస్కృతిక వ్యవస్థల గురించి చెప్పే (ఆంత్రోపాలజీ) శాస్త్రంలో ఇటీవల జరిగిన పరిశోధనలను బట్టి భాషాసంస్కృతుల పరస్పర సంబంధాన్ని గురించి ఎన్నో విశేషాలు బయటపడ్డాయి. మిగిలిన సాంఘిక వ్యవస్థల లాగానే భాష సాంఘికవ్యవస్థ. ఒక సమాజంలో ఉన్న వ్యక్తుల ఆలోచనావిధానం, వాళ్ళు మాట్లాడే భాషలో కలిగిన కొన్ని మార్గాల్లోనే నడుస్తుంది. మన అలవాట్లూ, నమ్మకాలు, మనకు పరిసర వస్తువులతోటి, వ్యక్తులతోటి ఉన్న సంబంధం, మన ప్రవర్తనను నియమించి మనం వాడే మాటల్లో ప్రతిఫలిస్తాయి. మనం అలవర్చుకున్న అలవాట్లకు మనమే లోబడిపోతాం. అలాగే మన ఆలోచనను వ్యక్తీకరించడానికి సృష్టించి అలవర్చుకొన్న భాషకు, మన ఆలోచనాశక్తికి లోబడి, ఆ భాషతో కట్టుబడిపోతుంది. వాడుకొనే మాటలను వదిలిపెట్టి ఆలోచించడం దుర్లభం అవుతుంది. దీన్నే మనం ‘భాషలో ఆలోచించడం’ అంటాం.” (కృష్ణమూర్తి భద్రిరాజు, 1985 : 149). పై మాటలను బట్టి సమాజం భాషతో భాష, భాషతో సమాజం ముడిపడి ఉన్న సంబంధం తెలుస్తుంది.

“సాధరణంగా చాలామంది భాషను సాంస్కృతిక అంశాల కింద లెక్కిస్తారు. ఆలోచిస్తే భాషను ప్రత్యేకంగా గుర్తించవలసిన అవసరం కనిపిస్తుంది. ఒక ప్రాంతానికి లేదా ఒక భాషాసమాజానికి చెందినవారి సాహిత్యం, సంగీతం వంటి కళలు, ఆచారావ్యవహారాలు, మతసంబంధ కార్యకలాపాలు, పండగలు, వేడుకలు మొదలైన వాటిని సంస్కృతి కింద పరిగణిస్తాం. భాషతోపాటు సంస్కృతి కూడా ఒక సమాజానికి వారసత్వ సంపదగా అందుతూ ఉంటుంది. భాషాసంస్కృతులు జాతి

వికాసానికి పెట్టుబడి అక్కరలేని మూలసంపద. అయినప్పటికీ భాషకుండే స్పష్టమైన వ్యవస్థ, సామాజిక వినియోగం అనేవి సాంస్కృతికాంశాలలో కొన్నిటికి అంత పటిష్ఠంగా కనిపించవు.

భాష ధ్వని రూపంలో ఉంటుంది. సమాజానికి ప్రత్యక్ష ప్రయోజనం ఉంటుంది. భాషా సమాజం నుంచి పుట్టే సాంస్కృతికాంశాలను ప్రయోజన దృష్టిలో కాకుండా జాతికి గుర్తింపు కలిగించే వారసత్వసంపదగా గుర్తించాలి. ఇవి మానసిక వికాసం కలిగించడంతోపాటు, జాతి చరిత్రను నిర్మిస్తాయి. వాడుకలో సహజభాష అభివృద్ధి చెందుతూ ఉంటే సంస్కృతి సహజంగా వికసిస్తూ ఉంటుంది. ఇలా అలోచిస్తే భాషాసంస్కృతులలో భాషకు ప్రత్యేక ప్రతిపత్తి ఉందని తెలుస్తుంది."(రాజు.ఎన్.ఎస్ - 2002 : 27) పై వాక్యాలు వల్ల భాష సమాజంలో ఏవిధంగా వృద్ధి చెందుతుందో అర్థమవుతుంది.

ఈ విషయాలు పరిశీలించిన తర్వాత సమాజాలు భాష ప్రాతిపదికన కూడా ఏర్పడినట్టు కనబడుతున్నాయి. సమాజంపై భాష ఏవిధంగా ప్రభావం చూపుతుందంటే మూలంలో ఒకే జాతికి చెందినప్పటికీ భాష వల్ల వేరు వేరు సమాజాలుగా ఏర్పడి మనుగడ సాగించినట్టు తెలుస్తుంది.

## 2.3 మాట్లాడే భాషకు - రాసే భాషకు మధ్యసంబంధం

### 2.3.1 భాష

భాష గూర్చి పలువురు భాషాశాస్త్రవేత్తల నిర్వచనాలను పరిశీలిస్తే అనేక విషయాలు బహిర్గతమవుతాయి. "*మానవుడు తన మనుసులోని అభిప్రాయాలను బహిర్గతం చేయడానికి నోటి ద్వారా చేసే ధ్వనులే భాష.*" (సుబ్రమణ్యం.పి.ఎస్ - 1984 : 1). "*A Language is a system of Arbitrary vocal symbols by means of which a Social group co-oparation.*" (Black and Traggar - 1980 :12). (ఒక సమాజంలోని సభ్యులు సరస్పరం సహాకరించుకోవడానికి ఉపయోగించే నిర్వ్యాజ వాక్సంకేతాల వ్యవస్థ భాష. మనకు తెలియని భాషను వేరొక వ్యక్తి ఉచ్చరిస్తున్నపుడు ఆ భాషా ధ్వనుల అర్థం మనకు బోధపడదు. ఆ భాష తెలిస్తే ఆ ధ్వనుల అర్థం బోధపడుతుంది. "*Writing is not language, but merely, away of recording language by means of visible marks.*" (Lenonard Bloomfield - 1933 : 44). (రాత భాష కాదు. భాషను రికార్డు చేయడానికి ఉపయోగించే దృశ్య చిహ్నాలు మాత్రమే). "*Speech and writing are merely two different manifestations of something of fundamentally same things*." (Charles Hockett - 1958 : 77). (మాట, రాత అనేవి ఒక మూల పదార్థానికి రెండు వ్యక్త రూపాలు).

"*భాష మానవ సమాజానికి సహజమైంది. ఇది మానవునికి జీవలక్షణంగా పుట్టి సామాజిక లక్షణంగా ఏర్పడిన ఒక స్వతంత్రమైన వ్యవస్థ. దీని స్వరూపాన్ని*

వర్ణించగలమే కానీ, ఇది ప్రవర్తిల్లే తీరును వివరించడం ఏమంత తేలికకాదు. భాషావ్యవస్థకు సంబంధించి ఉండే సమాన లక్షణాల వల్ల  ఒక భాష సామాజిక అంశం కాబట్టి, అది సామాజిక  సాంస్కృతిక స్వరూపానికి మానవుల మేధా శక్తిచుట్టూ ఏర్పడే ఆలోచనలకు ప్రధాన భూమిక అవుతుంది. పర్యవసానంగా మానవజీవిత వికాసానికి భాష ప్రధాన ఆధారం అవుతోంది. అంటే మానవ జీవితానికి గాలి, నీరు, ఆహారం ఎటువంటివో భాష కూడా అటువంటిదే.” (రాజు.ఎస్.ఎస్ - 2008 : 14)

‘ప్రతీ మానవునికి భాష మాట్లాడి అర్థంచేసుకోగలిగే శక్తి పుట్టుకతో వస్తుంది. పుట్టిన పిల్లవాడు మొదట అవ్యక్త  ధ్వనులు చేస్తూ, పెరుగుతున్నకొద్దీ తన చుట్టూఉన్న వ్యక్తులు చేసే ధ్వనులు వింటూ అవి సూచించే అర్థాలు తెలుసుకుంటూ మాట్లాడటం చేర్చుకుంటాడు. కానీ అదే పిల్లవాడిని నిర్జనప్రదేశంలో వదిలేస్తే అతనికి (పెద్దయినా) ఏ భాషా రాదు. కారణం తన చుట్టూ ఉన్న ప్రదేశంలో మనుషులు లేకపోడం. మాట్లాడే సమాజం అతనికి అందుబాటులో లేదు కాబట్టి అతడు ఏ భాషా నేర్చుకోలేడు. మరొక విషయం పరిశీలిస్తే తెలుగు మాతృభాషగా ఉన్న తల్లీదండ్రులకు పుట్టిన పిల్లవాడిని ఉర్దూ కుటుంబంలో పెంచితే అతనికి  ఉర్దూ భాషే వస్తుంది కాని తెలుగు రాదు. దీంతో భాష అభ్యాసం వల్ల వచ్చేదని అర్థమవుతుంది.’ (సుబ్రహ్మణ్యం.పి.ఎస్ - 1984 : 4).

“ప్రతీ మానవుడికి తన మాతృభాష లేదా సమాజసంబంధ భాష వస్తుంది. కొందరు మాతృభాషతోపాటుగా ఒకటికన్న ఎక్కువ భాషలు మాట్లాడగలుగుతారు.

ఇప్పుడు భూమిమీద మూడువేలకుపైగా మాట్లాడేభాషలు ఉన్నాయి. మానవజాతి కోతి నుంచి కోటి కోటిన్నర సంవత్సరాల క్రితమే విడిపోయిందని శాస్త్రజ్ఞుల అభిప్రాయం. కానీ భాష దాని తర్వాత 25 వేల సంవసత్సరాల క్రితమే పుట్టి ఉంటుంది. ఈ మధ్యకాలంలో మానవుల మెదడు పరిమాణం పెరిగి ఒక తరాన్నించి మరొక తరానికి మొదట సంస్కృతి తర్వాత భాషా ప్రసరించడం మొదలై ఉండవచ్చు. మానవుడికి అన్నపానాల మాదిరి ముఖ్యమైనది భాష." (సుబ్రహ్మణ్యం.పి.ఎస్ - 1984 : 8).

దీనిని బట్టి మానవుడి తన అభిప్రాయాలను బహిర్గతం చేయడానికి నోటి ద్వారా చేసే అర్థవంతమైన ధ్వనుల సముదాయమే ముఖ్య సాధనం అని తెలుస్తుంది. భాషకు సమాజానికి సంస్కృతికి మధ్య అవినాభావ సంబంధం ఉంది. సమాజం మనుగడ సాగించలన్నా, సంస్కృతి తర్వాత తరాలకూ, ఇతరులకు తెలియాలన్నా భాష వారధిగా నిలుస్తుంది. కాబట్టి భాష సమాజానికి ప్రధాన సాధనంగా ఉపయోగపడుతుంది.

పై విషయాలు పరిశీలించిన తర్వాత భాష అంటే నోటినుంచి చేసే అర్థవంతమైన కొన్ని ధ్వనుల సముదాయం అని, మాట్లాడేదే అని తెలుస్తుంది.

### 2.3.2 లిపి - రచనా వ్యవస్థ

భాషా ధ్వనులను సూచించేది లిపి. భాషలు పుట్టిన చాలాకాలం తర్వాత లిపులు పుట్టాయి. ఇప్పటికీ లిపి లేని భాషలూ ఉన్నాయి. విద్యావిధానంలో లిపి

నేర్చుకోడం ఎంత ప్రధాన స్థానాన్ని ఆక్రమించినా, భాషకి లిపికన్నా ధ్వని ముఖ్యమని గ్రహించాలి. ఏ భాషకైనా లిపి అసమగ్రమైంది. కొన్ని ధ్వనులకు ప్రత్యేక లిపి లేకపోడం, అవసరమైన లిపి చిహ్నాలు ఉన్నా, ఒక ధ్వని రెండు మూడు రకాలుగా సూచించడం, ఉచ్చారణలో శ్రుతిభేదాలు లిపిలో చూపించలేకపోడం గమనించాల్సిన విషయాలు. ఒక భాషకీ దానిని రాయడానికి ఉపయోగించే లిపికీ సహజసంబంధం లేదు.

"*రచనా పద్ధతి మొదట ఎలా ప్రారంభమైందో సరిగా చెప్పలేం కానీ, చిత్రలేఖనం నుంచి పుట్టిందని చెప్పవచ్చు. బొమ్మలు గీయడం ఒక కళగా లేదా పూజకోసం గానీ మొదలై ఉంటుంది. లిపి మొదట ఈజిప్టు, సుమేర్, చైనా ఈ మూడు దేశాల్లో ప్రారంభమైంది. మెక్సికో, మధ్య అమెరికా ప్రాంతాల్లో కూడా ప్రాచీనకాలంలో లిపి ఉండేదని ఆధారాలున్నాయి. ఈ మూడు ప్రాంతాలు రాకపోకలు లేని కాలంలో లిపులు ఉన్నాయి కాబట్టి, లిపులు కూడా పరస్పర సంబంధం లేకుండానే ఉద్భవించి ఉండొచ్చు.*" (సుబ్రహ్మణ్యం.పి.ఎస్ -1984:10).

ప్రాచీనకాలం నుంచి అంటే రాతలేని సమాజం నుంచి క్రమంగా లిపి పుట్టి అభివృద్ధి చెందిన సమాజం వరకు జరిగిన పరిణామాలు ఇక్కడ కనబడుతున్నాయి.

‘ఈ లిపులను స్థూలంగా మూడు విధాలుగా చూపవచ్చు.

**2.3.2.1 పదలిపి - Logographic**

ఇందులో ఒక గుర్తు ఒక పదాన్ని సూచిస్తుంది. ప్రాచీన ఈజిప్షయన్, చైనీస్ లిపులు ఇటువంటవే. పదలిపులు కొంత కాలనానికి పదాక్షర లిపి (Logo - Syllabic) గా మార్పు చెందింది. ఇందులో ఒక గుర్తు ఒక పదాన్ని లేక అక్షరాన్ని సూచిస్తుంది. ప్రాచీన ఈజిప్షియన్ లిపి ఇలాంటిదే.

**2.3.2.2. అక్షర లిపి - Syllabic**

ఈ లిపిలో ఒక గుర్తు ఒక అక్షరాన్ని అంటే అచ్చు, హల్లు కలిసిన దాన్ని సూచిస్తుంది. సంస్కృతం, భారతదేశ లిపులు ఈ కోవకు చెందినవి.

**2.3.2.3. ధ్వని లిపి - Alphabetic**

ఇక్కడ హల్లులకు, అచ్చులకు గుర్తులు వేరువేరుగా ఉంటాయి. గ్రీకు మొదలైన పాశ్చాత్య భాషాలిపులు ఈ వర్గానికి చెందుతాయి.’ (సుబ్రహ్మణ్యం.పి.ఎస్ - 1984:12).

‘ప్రాచీన పారశీకులు బాణాలవంటి గుర్తులతో ఒక లిపిని వాడుకలోకి తెచ్చారు. దీన్ని పాశ్చాత్య విద్వాంసులు "క్యూనీఫారం’ లిపిగా పేర్కొన్నారు. ఇది ఈజిప్టు దేశంలో ఒకప్పుడు చిత్రలిపిగా ఉన్నది, క్రమంగా వంకర గీతల లిపిగా మారి

ప్రపంచమంతా వ్యాపించి చాలా లిపులకు మాతృక అయ్యిందని పాశ్చాత్య విద్వాంసుల వాదన మరొకటి ఉంది. ఇక తెలుగు లిపిని గూర్చి ప్రస్తావిస్తే దక్షిణ భారత బ్రాహ్మీలిపి నుంచే తెలుగు లిపి ఆవిర్భవించిందని చెప్పవచ్చు.' (రామచంద్ర తిరుమల - 1974:243).

'భారతీయ లిపి కూడా చిత్రలిపి నుంచి పుట్టిందని కొందరి అభిమతం. దీనికి వాద ప్రతివాదాలు చాలా ఉన్నాయి. అయితే తెలుగులిపి అశోకుని కాలం నుంచే ఉందని ఐ. కార్తికేయశర్మ అమరావతిలో జరిపిన తవ్వకాల్లో వెలువడిన ప్రాచీన శాసనం బట్టి తెలుస్తుంది. ఈ లిపిని బ్రాహ్మీలిపిగా వ్యవహరించారు.' (రామచంద్ర తిరుమల - 1974:243).

ఈవిధంగా తెలుగు (లిపి) భాషలో రచనలు ప్రారంభమైనవి.

### 2.3.2.4 భాషకు లిపికి మధ్య సంబంధం

మాట్లాడే భాషకూ, రాసే భాషకు వేరు వేరు పరిమితులున్నాయి. సౌకర్యాలు ఉన్నాయి. ముందుగా ధ్వని సంబంధ భాష అంటే మాట్లాడేభాష గూర్చి పరిశీలిస్తే నోటి నుంచి వచ్చే కొన్ని ధ్వనుల సముదాయం మాటలుగా ఏర్పడతాయి. అలా వచ్చిన ధ్వనుల సముదాయమే భాష అని ప్రస్ఫుటంగా తెలుస్తుంది. "*మాట్లాడే భాషకు దేశ, కాల వ్యత్యాసాలు ఉంటాయి. ధ్వని సంబంధమైంది కనుక భాషకు యంత్రసహాయం లేకుండా వేరొకచోటికి ప్రయాణం చేసే శక్తి లేదు. ఉచ్చరించిన*

*ధ్వనులు త్వరగా గాలిలో కలిసిపోతాయి. ఈ రెండు పరిమితులు మానవ నాగరికత అభివృద్ధిలో అధిగమించాల్సిఉంది.*" (రామారావు చేకూరి - 2000 : 87). ఇంకా దీని గూర్చి చెప్తూ 'ఒక కాలంలో ఒక జాతి సంపాదించిన విజ్ఞానం మరొక కాలానికి అందాలన్నా, దూరప్రాంతాలకు సమాచారం చేరవేయాలన్నా భాష అవసరం. ఈ రెండు అవసరాలు రాసేభాష వల్ల తీరతాయి.' (రామారావు చేకూరి - 2000 : 89).

మాట్లాడే భాష సమయంతో ముడిపడి ఉంటుంది. అంటే అప్పుడే ధ్వని రూపంలో ఉద్భవించి వెంటనే అదృశ్యం అవుతుంది. యంత్రం సాయంతో దానిని భద్రపరచవచ్చు. కానీ రాత మాత్రం చాలాకాలం వరకు ఉంటుందని తెలుస్తుంది.

"*మాట్లాడే భాషను ఏకమితికం (Unidimensional) గా వర్ణిస్తారు. కాలమే దాని మానం. అది వినబడుతుంది కానీ కనబడదు. జనించిన వెంటనే గతిస్తుంది. రాసేభాష ద్విమితికం (Two dimensional) గా వర్ణిస్తారు. ఇది కాలంలో జనించిన వెంటనే గతించదు. దీని ముందు వెనకలు మనకు కనిపిస్తాయి. చూడగలుగుతాం. అందుకే మాట్లాడే భాషను గతి (Process) అని, రాసేభాషను ద్రవ్యం (Matter) అని అంటారు. అంతేకాదు ముందు వెనుకలకు జరిగే సౌకర్యం, సమాచారగ్రహణాన్ని సుగమం చేస్తుంది. ఈవిధంగా జ్ఞాపకం పెట్టుకోనక్కరలేకుండా అవసరం వచ్చినప్పుడు సరిచూసుకోవచ్చు.*"(రామారావు చేకూరి -2000 : 83). ఈ విధంగా మాట్లాడే భాష ఏక కోణంలో, రాసే భాష ద్వికోణంలో చూపించవచ్చు.

మాట్లాడే భాషలో ప్రాంతీయం, సాంఘికం మొదలైన కారణాలు ఆధారంగా భేదాలు ఉంటాయి. సంభాషణ చేసేప్పుడు కొన్ని మాటలు అవసరానికి మించి లేదా అధికంగా వాడతాం. అందులో సమాచారాన్ని బట్టి వెంటనే మర్చిపోతాం. ఇద్దరు తెలిసిన వ్యక్తుల మధ్య జరిగే సంభాషణ ఇష్టంవచ్చినట్టు సాగుతుంది. కానీ పరిచయం లేని వ్యక్తుల మధ్య సంభాషణ జాగ్రత్తగా సాగుతుంది. ఆచితూచి మాట్లాడతారు. దీన్ని "హాకెట్" అనే భాషాశాస్త్రవేత ఎడిటింగ్ (Editing - కూర్పు) అని పేర్కొన్నారు. రాసేభాషలో వాక్యాలను  సరిచూసుకునే అవకాశం ఎక్కువుగా ఉంటుంది. ఈ ఎడిటింగ్ రాసేభాషలో చాలా మార్పులను తీసుకువస్తుంది.

## 2.4 మాట్లాడే భాష - రాసే భాష పై చర్చ :

### 2.4.1 పాశ్చాత్యుల అభిప్రాయాలు :

మాట్లాడేభాష - రాసేభాషకు మధ్యసంబంధం గూర్చి పాశ్చాత్యులు వివిధ అభిప్రాయాలను వెల్లడించారు. అందులో భాగంగా 'An Annotated Bibliography Of Spoken And Written Language' పుస్తకంలో యాడమ్స్ బ్రూస్ (Adms.Bruce)* కథను గూర్చి చెప్తూ, మౌఖికంగా ప్రదర్శించిన కథను రాత రూపంలోకి మార్చితే : ప్రదర్శనలో ఎక్కువ పునారావృతం ఉందని, రాతలో పునారావృతం లేదని పేర్కొన్నారు.

చేఫ్(Chafe. Walla)** అనే భాషాశాస్త్రవేత్త 'ఒకే వ్యక్తి మాట్లాడిన మాటలు, అదే వ్యక్తి రాసిన మాటల రాతను పోల్చి చూస్తే పలు తేడాలు కనిపించాయి. మౌఖిక భాషలో ముక్కలుగా (ప్రాగ్మెంటెడ్), కలిసిపోవడం(ఇన్వాల్వ్డ్), దూరం(డిటాచ్డ్) లు మాటల మధ్య ఈ తేడాలు నిరూపించారు.

క్లాసీ(Clacy. Patricia)*** అనే భాషాశాస్త్రవేత్త ఒకే సినిమా మాటల్లోను, రాతలోను ప్రస్ఫుటమైన తేడాలు గుర్తించారు. అయితే ఈ తేడాలు శ్రోతగానీ, పాఠకుడుగానీ వారు ఆశించే రీతి వల్ల అలానే ఉన్నాయి. అంటే మాట్లాడేప్పుడు ఇలా మాట్లాడతాడు, రాసేప్పుడు ఇలా రాస్తాడు అని సమాజం ఆశిస్తుంది కనుక ఆ తేడాలు వచ్చాయి కానీ, లిఖిత - మౌఖిక భాషలమధ్య వచ్చిన తేడాలవల్ల కాదని పేర్కొన్నారు.

** Adms.Bruce.1972. A Wolamo fable : The editing of oral literature. Notice on Literacy .13:24 - 29. Compares the oral version of a Wolaamo(N.Ethiopia) fable as told by a local storyteller with the same fable as edited by amore educated Wolaamo.The editorial changes in the written version include correction of performance errors, elimination of repetition and redundancy, omission of formulaic abstract and coda, and deletion of a suspense-building parenthetical paragraph.*

** * Chafe. Wallace L. 1982. Integration and involvement in speaking, writing , and oral literature. Spoken and written language: Exploring orality and literacy.ed.by Deborah Tannen. 35-53.Norwood. NJ: Ablex.*
*Reports differences in syntactic and other linguistic structures between spoken dinnertable coversation and written academic prose produced by the same individuals. Find that written samples are more TEGRATED whereas the spoken are more FRAGMENTED and that written saples are more DETACHED whereas the spoken are more INVOLVED. Notice that these features need not be associated with writing and speaking, demonstrating that ritual seneca (an merican Indian language) has much in common with written English.*

** **Clacy. Patricia M. 1982. Written and spoken style in japanese narratives. Sopken and written language : Exploring orality and literacy. ed. by Deborah Tennen. 55-76. Norwood. NJ. Ablex.Finds significant differences in written and spoken narratives produced in Japanese about the same film. Suggests that the differences grow out of cognitive and social demands of speaking and writing in the respective contexts.*

లిఖితభాష మౌఖికభాషకు కొనసాగింపు, అనుకరణలు మాత్రమే అనే వాదన ఒకటుంది. దీన్ని కాదని అంటూ లిఖితరూపభాష గురించి, మాట్లాడేభాష గరించి పరిశోధన జరిగింది. ఉదాహరణకు 1500 సంవత్సరాల క్రితం జపనీయులు చైనీయుల లిపిని స్వీకరించారు. తర్వాత వారు మాట్లాడే భాషలో వచ్చిన మార్పులను అధ్యయనం చేశారు. అంటే లిపి ఆ భాషపై ఎంత వరకు ప్రభావం చూపుతుందనేది ఈ పరిశీలనలో వెల్లడయ్యింది. ఈ పరిశోధన కోల్‌మస్(Coulmas. Florian)* అనే భాషాశాస్త్రవేత్త చేశారు.

ఇర్వింగ్ గోఫ్‌మన్ (Goffman. Erving)** అనే సామాజిక శాస్త్రవేత్త లిఖితభాషనే రెండు రకాలుగా చెప్పాడు. ఒకే అంశం గూర్చి ఉపన్యాసం కోసం రాసిన వాచకం, కేవలం పాఠకుల కోసం రాసిన వాచకం మధ్య తేడాలు ఉన్నాయని చూపాడు. పాఠకుల కొరకు రాసేదానిలో నిడివి ఎక్కువగా ఉంటుంది. ప్రసంగం కోసం రాసేది నిడివి తక్కువగాను, పాయింట్ల వారీగా కూడా కనిపిపిస్తుంది.

'మాట్లాడే భాషలో ఎక్కువగా సంక్లిష్టత ఉంటుందని, రాతలో సంక్లింష్టత తక్కువగా' ఉంటుందని హాలిడే ( Halliday)*** అనే భాషాశాస్త్రవేత్త పేర్కొన్నారు.

**Coulmas. Florian. 1979. The impact of writing on language. Proceedings of the second World Congress of Semiotics, Vienna.Discusses how writing, usually regarded as only a derivative of spoken language, in fact influences the development of spoken language. Takes examples from Japanese, showing how the adoption of Chinese script 1500 years ago affected the development of spoken Japanese.*

***Goffman. Erving. 1981. The lecture. Froms of talk.160-97. Philadelphia. PA : University of Pennsylvania Prees.The topic of goffiman's lecture is lectures : The following paper ... was designed to be spoken. and throgh its text and delivery to provide an actual instance - not merely a discussion - of some differences between talk and the printed word. Morreover, the original speaking was not extemporaneous talk. merely aloud reading from a typed text. ...( pp. 160-61). Some differences between a lecture and a printed text. according to Goffman. are (a) the lecturer is not only the author of his text he is also a perfomer. (b) The lecture as a whole is a social affair. which reading is not .(c) The lecturer must adapt his remarks to the audiece at hand. (d) There are possibilities for more spontaneity and intimacy in lecturing than in writing. spontaneity and intimacy can occur in 'text brackets' (opening and cosing remarks). in 'overlayed keyings' (sarcasm , mony and jokes which depend on distancefrom the text). in 'text parenthetical remarks' (asides and elaborations from the read text). and 'noise' (the speaker's personal stly - fidgeting pauses. stuttering etc .).*

****Halliday,M.A.K. 1979.Differences between spoken and written language: Some implications for literacy teaching. Communication throuth reading. ed. by. Glenda page. John Elkins and Barrie O'Connor, 37-52. Proceedings of the Fourth Australian Reading Conference. Ade;aode. SA: Aistralian Reading Association. vol.2*

పరిమాణాలకు అంటే కొలతలు, తేదిలు సంబంధిచిన విషయాల్లో లిఖిత భాషలో కచ్చితత్వం ఎక్కువగా ఉంటుంది. ఇది మాట్లాడే భాషలో తక్కువగా కనబడుతుందని డివిటో(DeVito. Joseph)* అనే భాషాశాస్త్రవేత్త పేర్కొన్నారు. నైరూప్యపదాలు (Abstract words) మౌఖిక భాషలో తక్కవగా ఉన్నాయని, రాతలో ఎక్కువగా ఉన్నాయని తేల్చారు. ఉదా : వ్యక్తిత్వం, వ్యసనం కచ్చితత్వంగా విషయం చూపాలి అంటే రాత ముఖ్య ఆధారమైందని పేర్కొన్నారు.

ఫ్రైస్(Fraisse.Paul )** అనే భాషాశాస్త్రవేత్త 12 మందిని తీసుకుని వారిపై మాట్లాడే భాష - రాసేభాష అంశంపై అధ్యయనం చేశారు. వీరికి రెండేసి బొమ్మలు చూపి ఒకదాన్ని గూర్చి రాయడం, మరొక దాన్ని గూర్చి మాట్లాడటం చేయమంటే మూడు తేడాలు కనిపించాయి. అవి 1.లిఖిత వర్ణన కంటే మౌఖిక వర్ణనల నిడివి ఎక్కువగా ఉంది. 2. రాతలో క్రియలకంటే విశేషణాల సంఖ్య ఎక్కువగా ఉన్నాయి. 3. మాటల్లో విశేషణాలకంటే క్రియలు ఎక్కువగా మాట్లాడారు. ఈ మూడు తేడాలు గమనిస్తే, లిఖిత వర్ణనల్లో విలక్షణత ఎక్కువగా కనబడిందని పేర్కొన్నారు.

రాత అనేది ఒక పనిముట్టుగా చూస్తే దాని వల్ల ఆ సమాజం కొంత ముందుకు లేదా అభివృద్ధికి నోచుకుంటుంది. కానీ ఆ పనిముట్టు లేకుండా కుడా మనుగడ సాగుతుంది. అయితే రాత అనే పనిముట్టు లేనంతమాత్రాన రాతలేని సమాజాన్ని తక్కువగా చూడనవసరంలేదు. అదే సమయంలో ఇద్దరూ సమానం కాదు. రాత వల్ల రాసే సమాజంలో హేతుబద్ధమైన ఆలోచనలు ఉంటాయి. ఇది మేధాశక్తి వల్ల కాకుండా రాత వల్ల

**DeVito. Joseph A. 1966. Phychogrammatical factors in oral and written discourse by skilled communicators. Speech Monographs. 33:73-76.Quanitative study was based on an 18,000 - words sample of the expository writing and extemporaneous discussion of 10 male speech teachers. Controlling for topic. compared the frequency of occurrence of six psychogrammatical features - word classes indicating personal intrusion detachment from the tex,. and quanitative precision of the speaker/writer. Oral style contained more words indicative of personal involvement and of relatively less precise quantification. Written style displayed a converse pattern.*

***Fraisse. Paul and Madeleine Breyton. 1959. Comparaisons entre les language oral et ecrit.L'Annee Psychologique. 1: 61-71. Twelve subjects commented on matched pictures (2 still life. 2 Brueghels, 2 storries without words). describing one picture in each category in writing, and one orally. The written and oral descriptions were analyzed and compared.Findings: (1) Oral descriptions were an average of 1.85 times longer than writte descriptions. (2) Slightly more adjectives than verbs were used in the written versions, but more verbs than asjectives were used in the spoken versions. (3) The ratio of different words used to total number of words used was slightly higher in the written versions than in the oral.*

మాత్రమే వచ్చిందని జాగ్‌గూడీ(Goody. Jack)* అనే ఆంత్రోపాలజిస్ట్ పేర్కొన్నారు. 'చరిత్ర' అనే భావనపుట్టడానికి 'రాత' కారణమని ఈయన భావన. చరిత్ర పూర్వాపరాలు అంటే పూర్వం జరిగిన సంఘటనలకు ఒకదాని తర్వాత ఒకటి వచ్చే సంఘటనల తీరు కేవలం రాత వాడుక తెలిసిన తర్వాతే వచ్చిందనేది ఈయన భావన, అది ఏమైనాకావచ్చు . కాబట్టి చరిత్రకు ప్రధాన కారణం రాత లేదా లిఖితభాష అని ఈయన పేర్కొన్నారు.

ఒక విషయం చూసే కోణంలో భిన్న దృక్కోణాలు రాత ఉన్న సమాజంలో కనబడతాయి. కానీ మౌఖిక సమాజంలో ఒక విషయాన్ని భిన్న కోణాలలో చూడలేము. అంటే Different point of view రాతలో చూడగల్గుతాం. ఇది మౌఖిక సమాజంలో కనబడదని గ్రీన్‌ఫీల్డ్ (Greenfield. Particia)** అనే భాషాశాస్త్రవేత్త పేర్కొన్నారు.

'అచ్చు (Print) వచ్చిన తర్వాత పదాల కూర్పు, ఏకరూపత స్థిరంగా ఏర్పడ్డాయి. చారిత్రకంగా పదాల వరుస శైలీపరమైన ఏకరూపత ఏర్పడ్డాయని' మక్‌లూహాన్(McLuhan, Marshall )*** పేర్కొన్నారు.

**Goody. Jack and Ian watt. 1963. The consequences of literacy. Comparative studies in society and History. 5:304-45. (Excerpts reprinted in Language in social context. ed. by P. P. Giglioli. New York : Penguin. 1972.)Discusses the causal link between widespread literacy and the development of a historical and critical perspective. maps, impersonal monotheism, individualism. and specialization in western culture. Discusses Greece in the 5th century B. C.. when widespread literacy and its consequence first appeared. Relatesthe different tasks of anthropology and scociology to the different demands of studying oral or literate societies.*

***Greenfield. Particia. 1972. Oral or written language : the consequences for cognitive developmentt in Africa, the United States. and England. Language and Speech. 15 : 169 - 78. Contrasts cognitive development of speakers of unwritten vs. speakers of written languages. Concludes that people in written language culture develop both abstract thinking and the concept of different points of wiew of reality people in oral (unwritten language) cultures do not. Points out that althouth writing and language are often considered cterminous, writing and speech differ in several impot\rtant aspects, includes that 'spoken language is on the whole more complex than written language in its grammar, and informal spontaneous conversation....... is the nost grammatically compex of all.' (cva)*

****McLuhan, Marshall.1960. The effect of the peinted book on language in the sixteenth sentury. Explorations in communivatios. ed. by Ddmund Carpenter and Marshall McLuchan. 125-135. boston, MA: Beacon Press. Print made possible uniformity of lexical uwe, historical awareness, stlistic homogeneity within a given work, and fisity of word order.(cva) McLuchan, Marshall. 1962. The Gutenberg falaxy. The making of typographic man toronto: University of Toronto press.'any technology tends to create a new human environment'. McLuhan presents the technology of print, showing its effect on the individual an society.McLuhan, Marshall. 1964. Understanding media. The extensions of man. New York: McGraw-Will. The sensory, cognitive, psychological, and social effects of literacy and effects of other media on human personality and social organization.*

చెప్పే విషయం లేదా మాటలు ఎదుట వ్యక్తి వింటున్నాడా? లేదా? అనే ఎరుకను మౌఖికభాష కలిగి ఉంటుంది. లిఖితభాషకు శ్రోతతో పనిలేదు. కాని వినేవాడు, పాఠకుడు ఉన్నాడన్న ఎరుకని తప్ప మరొక తేడా లేదు. ఈ తేడాను మినహాయించి, లిఖితభాషకు - మౌఖిక భాషకు ఇతిమిద్ధంగా ఒక గీత గీసి భేదం చెప్పలేమని దెబొరా టానెన్(Tanne,Deborah)* అనే భాషాశాస్త్రవేత్త పేర్కొంటున్నారు.

మాట్లాడే భాష - రాసే భాష రెండింటిలోనూ నేర్చుకోడం అనే ప్రక్రియ ఉంది. చదవడం నేర్చుకోడంలో 'ఉచ్చారణ' ముఖ్యమైంది. నేర్చుకునే సమయంలో పైకి ఉచ్చరించే శబ్దాలు చెవికి వినబడేలా జరిగే ప్రక్రియను 'శాబ్దిక మాధ్యమం'** (Phonic midiation) అంటారు. చదవడం నేర్చుకోడంలో (Lerner process) క్రమానుగత దశ ఉంటుంది. ఉదా : ఒక అక్షరం తర్వాత ఒక అక్షరం చదివినట్టు. కంటితో చూసి చదవడానికి వినడం అనేది అవసరంలేదు అనేది మరో వాదం ఉంది. అంటే ఒక పదాన్ని చూసినప్పుడ ఊహాప్రతిపాదనతో చేస్తాం. అక్షరాలు చదవరు, రెండుమూడు అక్షరాలు చదవగానే పదం స్ఫురిస్తుంది. కొన్నిసార్లు కష్టమైన పదాలు మనసులో చదువుతున్నప్పుడు పెదవులు కదులుతాయి. దీన్నిబట్టి చదవడం నేర్చుకోడానికి శబ్దం సాయం అవసరమనిపిస్తుంది. కొత్తపదాల అర్థాలు ఆయా వాక్యాల మధ్య వాడబడిన తీరును బట్టి, ఆ పదాలు ఏవిధంగా ఉచ్చరించాలో నిర్ధారించుకుంటాం. ఉదా: Tear - కన్నీరు / చింపడం. తెలుగులో అయితే విచారిస్తున్నారు అనే మాటను పోలీసులు నేరస్తుడిని విచారిస్తున్నారు అని, వ్యక్తి చనిపోతే బంధువులు విచారిస్తున్నారు అని వేరు వేరు అర్థాల్లో వాడతాము. ఇటువంటి పదాలు పరిశీలింపదగినవి.

**Tanne, Deborah. In press. Relative focus on involvement in oral and written discourse. Literacy, language and learning: The nature and consequenes of reading and writing. Cambridge: Cambridge University Press.*
*Suggests that many of the differences between spoken and written language that have been pinted out in ptevious wotk result not from spoken vs, written modes themselves but rather from the communicative goals of the exemplar discourse types face- to- face conversationvs, expository prose. Accepts the hypothesis that written discourse tends to make use of lexicalization wetreas spoken descourse tends to use paralinguistic features to establish cohesion, but questions the hypothesis that written discourse is decontextualized. Finally, suggests that difference that have been observed between spoken and written discourse reflect relative focus on interpersonal involvement.*
***The Process Of Resding And Writing - Matsuhashi - 1982. p. 210-13.*

చెవిటివారు చదవడం నేర్చుకుంటారు. కానీ చాలా కష్టపడతారు. వినికిడి సిద్ధాంతం లేకుండానే నేర్చుకుంటారు. అయితే వినికిడి లేదా వినడం అనే దశ ఇక్కడ ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. చదవడం / నేర్చుకోడం ఏదో ఒక ఇంద్రియం కంటే అన్ని ఇంద్రియాలతో నేర్చుకోడం సుభలమని 'The Process Of Reading And Writing'* లో భాష శాస్త్రవేత్తలు నిర్ధారించారు. రాసేవాడు మూడు దశల్లో పూర్తి చేస్తాడు. 1. ప్రణాళిక వేసుకుని ఏమిరాయాలో అదే రాస్తాడు. 2. రాత నియమాలు పద్ధతులు పాటిస్తాడు. ఉదా : ఉత్తరం ప్రారంభించడం అంటే యోగక్షేమాలు ప్రస్తావన మొదలైనవి. 3. శారీరక నియమాలు - కూర్చోడం, పెన్ను, కాగీతం సిద్ధం చేసుకోడం.

పై విషయాలకు కొనసాగింపుగా మరొక కొత్త విషయం గూర్చి పరిశీస్తే, ఒక విషయం రాయడానికి చెప్పడం కంటే ఎక్కువ సమయం పడుతుంది. రాయాలనుకున్నపుడు రాయదల్చిన విషయం మర్చిపోవచ్చు. రాసే విషయాన్ని తర్వాత చూస్తాం. మాట్లాడే భాషలో ఇది సాధ్యం కాదు. రాతను పరిశోధిస్తే మనుసులో ఉన్నది కాగితంపై పెట్టడం కాదు. మనిషిని తెలుసుకోడం కోసం ఒక సాధనం. మనుసులో ఉన్నది రాయడం కాదు. మనుసులో ఏముందో రాయడం. చాలాసార్లు రాసిన తర్వాత మనుసులో ఏముందో తెలుస్తుంది.

**The Process Of Resding And Writing - Matsuhashi. A - 1982. p. 210-13.*

రాత గూర్చి ఉల్‌రిష్ బెక్(*Ulrich. Bach*)* అనే భాషాశాస్త్రవేత్త తన 'Oral Rhetoric In Writings For A Mixed Literate And Illiterate Audience' లో రాత నిరక్షరాస్యులకు సమాచారం అందించేందుకు అంటే చదివి వినిపించేందుకు అనగా రేడియో, టి.వి, పత్రికల్లో రాసే భాష; చదువుకునే వారికోసం రాసే భాష అని రెండు విధాలుగా చెప్పారు. 1941 సంవత్సరంలో రాయల్ కంట్రోల్ పై వచ్చిన ఒక కరపత్రాన్ని ఆధారంగా చేసుకుని వివరించారు. చదివి వినిపించడం అనేది స్థూలంగా చూస్తే మాటల్లో చెప్పడం. సంభాషణ విధానం పత్రికల్లో ప్రవేశించడం అనేది నిరక్షరాస్యుల్లో ఉన్న సంప్రదాయాన్ని అచ్చులోకి లేదా ప్రసార మాధ్యమంలోకి ప్రవేశించిందని చెప్పవచ్చని ఈయన భావన.

ఇక భాషకు ఎవరైనా లిపి రాయాలని ప్రయత్నం చేస్తే, ఆ వ్యక్తి భాషగానీ, తాను నేర్చుకున్న భాష ప్రభావం గానీ తప్పని సరిగా ఆ లిపిపై ఉంటుంది. అంటే ఏ భాషకు లిపి రాస్తామో దాని మాతృ స్పృహ లోపిస్తుందని వాల్టర్ జె ఒన్గ్** అనే భాషాశాస్త్రవేత్త పేర్కొన్నారు. పలికే మాట రాతలోకి మారి, ఆ మౌఖికపదం కొంత స్థలాన్ని ఆక్రమిస్తుంది. రాత అంటే కొంత స్థలాన్ని ఆక్రమించి ఉన్న లిఖితబద్ధం చేసిన మౌఖిక పదమే. రాతలో ఉన్న పదాలు తప్పనిసరిగా ధ్వనిలో ఇమిడి ఉంటాయి. రాతను చదివినప్పుడు సంబంధిత ధ్వనులను ఊహించుకుంటాం. మాట్లాడేభాష రాత లేకుండా నిలబడగలదు. రాత మాట్లడేభాష లేకుండా నిలబడలేదు.

***Oral Rhetoric In Writings For A Mixed Literate And Illiterate Audience - Ulrich. Bach - 1987. p.257-270.**
****The Orality And Literacy - Walter .J. Ong. - 1982.**

చేకూరి రామారావు గారు 'భాషాంతరంగం'(2000) లోనూ కొంత చర్చ చేశారు. రాసేభాషకూ మాట్లాడే భాషకు మధ్య సంబంధం గూర్చి రంగనాయకమ్మ గారు 'వాడుకభాషే రాస్తున్నామా?'(1990) లోనూ, ఈ చర్చకు ప్రాతిపదికగా పత్రికల్లోని భాషను ఉదాహరణగా తీసుకొన్నారు. వీరి రచనల్లోని అంశాలు పరిశీలిస్తే మాట్లాడే భాష - రాసే భాషల మధ్య సంబంధం కొంతమేర తెలుస్తుంది.

**2.4.2 చేకూరి రామారావు గారి అభిప్రాయం :**

మాట్లాడే భాషకు రాసేభాషకు మధ్య సంబంధం గూర్చి చేకూరి రామారావు గారు 'భాషాంతరంగం' (2000), 'భాషానువర్తనం'(2000) అనే రచనలలో వివరించారు.

'నాగరిక సమాజాల్లో మాట్లాడే భాష, రాసేభాష అని రెండు రకాల వ్యవస్థలుంటాయి. రాసేభాషకు మాట్లాడే భాష మూలం. అయినా ప్రయోజన భేదాలను బట్టి మాట్లాడే భాషకన్నా భిన్నమైన సంప్రదాయాలు రాసే భాషలో ఏర్పడతాయి. వీటి మధ్య భేదాల్ని సుత్రనిర్మాణ ప్రవర్తనల మధ్య భేదంగా గుర్తించవచ్చు. అంటే మాట్లాడే భాషకు, రాసేభాషకు సూత్రనిర్మాణంలోనూ, సూత్ర ప్రవర్తనలోనూ భేదాలుండొచ్చు.' (రామారావు చేకూరి 2000 : 81).

*"మాట్లాడే భాషలో కొత్త సూత్రాలు ఏర్పడ్డట్టుగా రాసేభాషలోనూ ఏర్పడవచ్చు. అయితే రెండు భాషలమధ్య పరస్పర సంబంధాల సాంద్రతననుసరించి ఈ సూత్రాలు ఒకచోట నుంచి మరొక చోటికి ప్రయాణిస్తాయి.*

*అప్పుడీ సూత్రాలు ఎక్కడ మొదలయిందీ తెలుసుకోడం కష్టం. యూరోపియన్ భాషల్లో లిటరసీ ఎక్కువగా ఉంది. దాదాపు మాట్లాడే వాళ్ళంతా చదువుతారు. చదివేవాళ్ళంతా మాట్లాడతారు. అటువంటి భాషాసమాజాల్లో రాసేభాషకు, మాట్లాడే భాషకు భేదకరేఖ గియ్యడం కష్టం. కొన్ని సమాజాల్లో చదవడం - రాయడం వచ్చినవాళ్ళు తక్కువగా ఉంటారు. రాసేవాళ్ళ భాషలో అంటే రాసేభాషలో ఏదైనా మార్పు వస్తే అది మాట్లాడే వాళ్ళందరికి వెళ్ళడానికి కొంత కాలం పడుతుంది. ఉదా : పత్రికా భాషలో ప్రచురంగా వాడబడుతున్న 'జరిగింది' వాక్యాలు చదువురాని వారిభాషలో తక్కువగా ఉంటాయి. అలాగే రాసేభాషలో కనిపించే కర్మణి వాక్యాలు చదువురాని వారిభాషలో ఉండకపోవచ్చు. చదువుకున్నవారి భాషలో ఈ కర్మణి వాక్యాలు మాట్లాడే భాషకు మన భాషలకన్న ఎక్కువ వ్యాపించాయి."* (రామారావు చేకూరి 2000 : 155).

రాసేభాషకూ, మాట్లాడే భాషకు ఉన్న భేదాలను కేవలం సూత్రపద్ధతిలోనే కాక లక్ష్యాలు - వ్యూహాలు (Goals and Strategies) అనే పద్ధతిలోనూ చూడొచ్చు. అవసరమైనదంతా, అవసరమైనది మాత్రమే చెప్పే పద్ధతిని 'క్లుప్తత' అంటున్నానంటూ పేర్కొంటున్నారు. దీన్నే 'సంక్షిప్తత' (Precision) అనికూడా అనవచ్చు.

*"మాట్లాడే భాషలో భావగ్రహణ సౌలభ్యం కోసం 'వైపుల్యం' (Elaboration) ఎక్కువగా ఉంటుంది. మాట్లాడే భాష కాల (Time) నిబద్ధమైనది. కాలంలో వెనక్కి*

వెళ్ళలేం. రాసేభాష 'స్థల' (Space) నిబద్ధమైనది. ముందు వెనకలు చూసుకొనే అవకాశం ఉంది. మాట్లాడే భాషలో భాషణకు పూర్వం భావాన్ని ఎడిట్ చేసుకోవచ్చు గాని, భాషితాన్ని  ఎడిట్ చేసుకోలేం. మాట్లాడేభాషకు భావ పునరుక్తి సౌకర్యం. రాసేభాషకు ఇది  అసౌకర్యం. ఈ పునరుక్తిని Redundancy అని పేర్కొన్నారు. భాషానిర్మాణ పద్ధతిలో ఈ పునరుక్తిని తొలగించే ప్రయత్నమే 'కుదింపు' (Reduction). అర్థగ్రహణకు అడ్డురానంత వరకు పునరుక్తిని తొలగించే ఒక వ్యూహం లోపకార్యం (Deletion). ఇది తెలుగులో 'పద బంధ సంకలనం' (Co-ordination) లో జరుగుతుంది. ఉదా : "ఇంతకీ గేదెలు, గోవులు, గొర్రెలు, పందులు, కుందేళ్ళ శాఖలంటూ విభజిస్తారని నాకు తెలీదు" (ఈనాడు - 26/9/1990).  ఇది మాట్లాడే భాషలో గేదెల శాఖలు, గోవుల శాఖలు, గొర్రెల శాఖలు, పందుల శాఖలు, కుందేళ్ళ శాఖలు అని ఉంటుందనుకుందాం. అయితే రాతలో ఏమి జరిగిందంటే పునరుక్తమైన శాఖలు అనే మాటను చివర మాత్రమే ఉంచి మిగతా చోట్ల తొలగించబడింది. దీనిని (Co-ordinate reduction) 'సముచ్చయ సంకోచం' అనుకోవచ్చు" అని పేర్కొన్నారు. (రామారావు చేకూరి 2000 : 156).

'ఈ కుదింపు సూత్రం పదస్థాయిలో ఉన్న ప్రత్యయాలకు పాకిఉంటుంది. ఉదా: పైనా, మీదా, లోపల, నుంచి, గురించి మొదలైనవి.  ఉదా : 'రవూఫ్ తాటిచెట్టు, కొబ్బరిచెట్టు మీద పద్యాలు రాశాడు.' అలాగే విభక్తి కుదింపు, పదం కుదింపు మొదలైనవి ఉదహారణలతో చూపారు. ఉదా : 'గిరిజన సంస్థలు గ్రామపంచాయతీలు, యువజన క్లబ్బులు, ఆయకట్టు దార్లకు జిల్లాయంత్రాంగం ఈ పనులను

అప్పగించింది.' ఇక్కడ -కు - విభక్తి కుదింపు జరిగింది. ఈవిధంగా మాట్లాడేభాషలోఉన్న అంశాన్ని రాతలో ఒక సుత్రాన్ని వర్తింప చేసి కుదింపు చేశారు.' (రామారావు చేకూరి 2000 : 156).

తొలినాళ్లలో రాసేభాష నుంచి మాట్లాడేభాష వైపు ఒక మార్గం పయనించగా, మాట్లాడేభాష నుంచి రాసేభాష వైపు రెండోమార్గం పయనించింది. అంటే మాట్లాడేభాష, రాసేభాష ఒకటేనా అంటే పూర్తిగా అవును అనలేము, వేరు అనలేము. ఈ రెండింటికి మధ్య ఒక అవినాభావసంబంధం ఉందని తెలుస్తుంది.

### 2.4.3 రంగనాయకమ్మ గారి అభిప్రాయం :

'వాడుక భాషే రాస్తున్నామా?' అనే రచనలో "భాష అనేది మొదట మాట్లాడేదే భాష. మాట్లాడే భాష ఏర్పడిన తర్వాతే దాన్ని 'రాయడం' అనేది వచ్చింది. కాబట్టి రాసే భాష, మాట్లాడే భాషని బట్టే వుండవలసి వుంటుంది. అంటే మాట్లాడే భాష ఏ సూత్రాలతో వుంటుందో ఆ సూత్రాలతోనే రాసే భాష కూడా ఉండాలి."(రంగనాయకమ్మ - 1990 : 11) అని పేర్కొన్నారు. ఇక్కడ మాట్లాడే భాషలో పాటిస్తూ, రాసేభాషలో పాటించని కొన్ని సూత్రాల్నీ, కొన్ని ఇతర విషయాల్ని ఈ కింద పేర్కొన్న ఆరు అంశాలుగా రంగనాయకమ్మగారు సూచించారు.

### 2.4.3.1 అవసరమైన చోట్ల దీర్ఘాలు పెట్టకపోవడం :

దీర్ఘాలు అవసరమయ్యే సందార్భాలు అనేక రకాలుగా ఉంటాయి. కొన్నిచోట్ల ఏకదీర్ఘాలు, కొన్నిచోట్ల జంట దీర్ఘాలు, కొన్నిచోట్ల అనేక దీర్ఘాలు అవసరమవుతూ ఉంటాయి. ఉదా : *'ఆమె ఎప్పుడు పడవ ఎక్కలేదు' (పత్రికలో వార్త)*

*ఆమె ఎప్పుడూ పడవ ఎక్కలేదు.*

మాట్లాడే భాషలో ఉండే 'దీర్ఘం' రాసే భాషలో లోపించిందన్నమాట. మాట్లాడే భాషలో ఉండే సూత్రాన్ని రాసే భాషలో పాటించలేదన్నమాట.

ఉదా: *'ఆమె అటు ఇటు ఎటు దారిలేక ఆపనిచేసింది' (పత్రికలో వార్త)*

*ఆమె అటూ ఇటూ ఎటూ దారిలేక ఆపని చేసింది. అంటాం.*

(రంగనాయకమ్మ - 1990 : 14).

### 2.4.3.2 అవసరమైన చోట్ల విభక్తి చిహ్నాలు పెట్టకపోవడం :

అవసరమైన చోట్ల విభక్తి చిహ్నాలు పెట్టకపోతే ఆ వాక్యాల భావమే మారిపోతుంది.

ఉదా : *'భుట్టో భార్య, కుమార్తెపై ఆంక్ష' (పత్రికలో వార్త)*

*భుట్టో భార్య పై, కుమార్తెపై ఆంక్షలు.*

మాట్లాడేప్పుడు ఈ విధంగా చెపుతూ, రాసేప్పుడు ఇలాంటి పొరపాట్లు కనబడుతున్నయని పేర్కొన్నారు. అలాగే మరో ఉదాహరణ :-

*'ప్రధాని, రాజీవ్ పేర ఫోర్జరీ వుత్తరాలు' (పత్రిక వార్త)*

*ప్రధాని పేరా, రాజీవ్ పేర ఫోర్జరీ వుత్తరాలు. లేదా*

*ప్రధాని, రాజీవ్‌ల పేర ఫోర్జరీ వుత్తరాలు. అని రాయాలి.*

(రంగనాయకమ్మ -1990 : 35 ).

### 2.4.3.3 షష్ఠీ విభక్తి చిహ్నాలు సరిగా రాయకపోవడం :

ఉదా : *'ప్రజలు జేబుకొట్టి పొదుపా?' (పత్రికలో వార్త)*

*ప్రజల జేబుకొట్టి పొదుపా? అంటాం.*

మాట్లాడే భాషలో ఏ సూత్రాలు తెలియకుండానే దీన్ని అవలీలగా మాట్లాడతాం. రాయడంలో మాత్రం తప్పు జరిగి 'ప్రజల జేబు' అయ్యింది. అలాగే

ఉదా : *'జైల్‌సింగ్, రాజీవ్ హత్యకై బెదిరింపు.' (పత్రికలో వార్త)*

*జైల్‌సింగ్ రాజీవ్‌ల హత్యలకై బెదిరింపులు.*

(రంగనాయకమ్మ- 1990:54)

### 2.4.3.4 'బడు' పద్ధతి వదలకపోవడం :

" 'బడు' ప్రయోగాన్ని గూర్చి గిడుగు రామమూర్తి కాలం నుంచి పెద్ద ఎత్తున చర్చలు జరిగాయి. రంగనాయకమ్మ కూడా 'బడు' పద్ధతి వ్యతిరేకించారు. కర్మణి వాక్యమే 'బడు' వాక్యంగా చూపారు.

ఉదా : *అన్నం, రాముడు చేత తినబడింది. (కర్మణి వాక్యం)*

*రాముడు అన్నం తిన్నాడు. (కర్తరీ వాక్యం)"*

వాడుక భాషలో ఈ పద్ధతి బొత్తిగా లేదని వాదించారు. ఉదాహరణలు చూస్తే ...

*'ఆత్మహత్య కాదు, హత్య చేయబడింది.' (పత్రికలో వార్త)*

*ఆత్మహత్య కాదు, హత్య చేశారు. అని రాస్తే చాలు.*

*'దొంగతనం చేయువారు శిక్షించబడుదురు'*

*దొంగతనం చేసేవారిని ప్రభుత్వం శిక్షిస్తుంది.*

*దొంగతనం చేసేవారికి శిక్ష పడుతుతుంది.* (రంగనాయక్మ - 1990 : 59)

'బడు' లేని వాక్యాలు మాట్లాడే భాషలో ఉంటాయని వివరించారు.

**2.4.3.5 వర్తమాన కాలంలో స్త్రీలింగ, నపుంసకలింగ, ఏకవచన క్రియల్ని సరిగా రాయకపోవడం :**

ఉదా : *'రెండు రోజుల నుంచి కోస్తా జిల్లాలలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది.* (పత్రికలో వార్త) ఇక్కడ వర్షం నపుంసకలింగం. వాక్యంలో ఉన్నకాలం వర్తమాన కాలం. *'రెండు రోజుల నుంచి ... ... వర్షం కురుస్తోంది.'* అని రాయాలి. *మాట్లాడేటప్పుడు కురుస్తోంది, కురుస్తూంది, కురుస్తాంది, కురుస్తంది, కురుస్తన్నది,* కురుస్తున్నది అని పలుకుతాము. కానీ జరగబోయే అంటే భవిష్యత్కాల క్రియలు వాడం. అంటే - ఉదా : కాస్సేపట్లో వర్షం కురుస్తుంది. *(భవిష్యత్ కాలం)రాత్రికి తప్పకుండా వర్షం కురుస్తుంది. (భవిష్యత్ కాలం)* (రంగనాయకమ్మ - 1990 : 71). మాట్లాడే భాషలో ఉండే సూత్రాన్ని రాసే భాషలో పాటించకుండా భాషను ఇష్టంవచ్చినట్టు రాస్తున్నారు అని ఆమె అభిప్రాయం. మరో ఉదాహరణ చూస్తే ... *'అదే మీరట్ పట్టణం, నేడు మత దురహంకారంతో వుడుకుతుంది.'*(పత్రికలో వార్త). మీరట్ పట్టణం - నపుంసకలింగం, నేడు - వర్తమాన కాలం. వుడుకుతోంది లేదా వుడుతూంది లేదా వుడుకుతున్నది అని రాయాలి. వుడుకుతుంది అనిమాత్రం కాదు. (రంగనాయకమ్మ - 1990 : 71).

**2.4.3.6 వాడుక భాషే రాస్తున్నామా? :**

*"మాట్లాడే భాషకు ఒక సగటువేగం ఉంటుంది. మాట్లాడే భాషలో ఉండే సూత్రాలన్నింటినీ, రాసే భాషలో పాటిస్తూ, రాస్తే దాన్ని చదివేప్పుడు అదికూడా మాట్లాడే భాషలాగే సగటువేగంతో వెళ్ళిపోతూ వుంటుంది. రాసే భాష, మాట్లాడే భాషలో ఉండే సూత్రాలు లేకపోతే 1. కొన్ని వాక్యాలు పూర్తిగా అర్థంకావు. 2. కొన్ని*

*వాక్యాల్లో సారాంశమే అర్థమవుతుంది గానీ, మాటల సంబంధాలు అర్థంకావు. 3. కొన్ని వాక్యాలు బాగానే అర్థమవుతాయి కానీ వాటిని చదివేటప్పుడు వేగం సరిగా ఉండదు. ఉదా : 'ఆర్థిక సంక్షోభం తీవ్రమైన ఫలితంగా అమెరికాకు ప.యూరప్ దేశాలు, జపాన్‌కు మధ్య, రష్యాకు దాని ఉపగ్రహరాజ్యాలైన తూర్పు యూరపు దేశాలకు మధ్య విభేదాలు పరాకాష్ఠకు చేరుకుంటున్నాయి' (పత్రికలో వార్త)"* ఈ వాక్యం అంత సులువుగా అర్థంకాదు. (రంగనాయకమ్మ - 1990 : 110).

ఈవిధమైన పత్రికల్లోని ఉదాహరణలు పేర్కొంటూ రంగనాయకమ్మ రాసేభాషను, మాట్లాడే భాషలో వాడే సూత్రాలను పాటించి రాయాలని వివరించారు. మాట్లాడే భాషలో పాటించే సూత్రాలను రాసేభాషలో వాడితే ఎలాంటి ఇబ్బంది లేకుండా పాఠకుడు సులువుగా చదువుకోగలుగుతాడని రంగనాయకమ్మ తెలిపారు.

**2.5 ముగింపు :**

చేకూరి రామారావు మాట్లాడేభాషకు - రాసేభాషకు వేరు వేరు సూత్రాలు ఉన్నాయని వాటిని నిశితంగా పరిశీలించి వర్తింపచేయాలని పేర్కొన్నారు. అంటే ఈరెండిటి మధ్య సంబంధం ఇతిమిద్ధంగా చెప్పాలంటే వాటి సంబంధాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించాలి. రంగనాయకమ్మ మాట్లాడేభాషలో ఉపయోగించే సూత్రాన్ని రాతలో కూడా ఉపయోగించాలని పేర్కొన్నారు.

మాట్లాడేభాషలో సమాచార పునరుక్తి (Reinforcement) ఉంటుంది. విషయగ్రహణకు ఈ పునరుక్తి అవసరం. రాసేభాషలో ముందు వెనుకలకు పోయే సౌకర్యం ఉంటుంది. రాసేభాష - మాట్లాడేభాష నుంచి దూరం గా జరుగుతుందని, అసలు ఈ దూరం ఉండకూడదని ఇటీవలి భాషాశాస్త్రవేత్తలు అంటున్నారు. (రామారావు చేకూరి 2000 : 88). వ్యవహారిక భాషావాదం నుంచి ఈ ధోరణలున్నాయి. వ్యవహారిక భాషావాదం అంటే మాట్లాడినట్టు రాయడం అనే వర్థం వచ్చింది. అసలు విషయమేమిటంటే పూర్తిగా మాట్లాడినట్టు రాయలేం. రాసినా అది అవసరాలకు తగిన సమాచారం పూర్తిస్థాయిలో ఇవ్వదు. అనవసరమైన పునరుక్తులు ఎక్కువగా ఉంటాయి.

మాట్లాడేభాష రోజువారీ అవసరాలకు ఉద్దేశించింది. అందువల్ల ఆ అవసరాలకు పరిమితమవుతుంది. మాట్లాడే భాషలో భాషేతర భావప్రకటన అంశాలు ఉంటాయి. మూతి విరుపులు, కనుబొమలు ఎగరవేయడం, కళ్లు ఆర్పడం మొదలైనవి. ఛీ, ఛా, థూ అనేక ధ్వనులు భాష చేసే భావప్రవకటనకు విశేషంగా తోడ్పడతాయి. 'మాట్లాడేభాషలో సరిగ్గా చెప్పకపోడం ఉందనీ, మాట్లాడే భాషలో ఉండే సుత్రాలన్నిటినీ రాసేభాషలో కూడా పాటిస్తే రాసేభాషలో కూడా ఏ సమస్యలు ఉండవనీ, రాసేభాషలో చిక్కులు వస్తే మాట్లాడేభాష సాయంతో పరిష్కరించుకోవాలని' రంగనాయకమ్మ వాదిస్తున్నారు.

### 2.5.1 మాట్లాడే భాష- రాసేభాష మధ్య సంబంధ లక్షణాలు :

1. మాట్లాడే భాషకు సమయం ప్రధానం. రాసేభాషకు స్థలం ప్రధానం.
2. మాట్లాడే భాషకు, రాసే భాషకు రెండిటింటికి లక్ష్యాలు, వ్యూహాలు ఉంటాయి.
3. మాట్లాడే భాషలో పునరుక్తులు ఉంటాయి.
4. రాసేభాషలో పునరుక్తులు ఉండవు, ప్రణాళికాబద్ధంగా రాస్తారు.
5. మాట్లాడిన భాషను ఎడిట్ చేయలేం. రాతలో ఉన్నదాన్ని ఎడిట్ చేయవచ్చు.
6. ఒకే వ్యక్తి మాట్లాడిన అంశం మాటల్లోనూ, రాతలోనూ చూపితే మాట్లాడినప్పుడు ముక్కలు ముక్కలుగా ఉన్నట్టు తెలుస్తుంది. అదే రాతలో అయితే కలిసిపోవడం ఉంటుంది. దాని లింక్ ప్రస్ఫుటంగా తెలుస్తుంది.
7. మాట్లాడే భాష అలానే రాస్తే పాఠకుడికి కష్టంగా ఉంటుంది.
8. ఒక అంశాన్ని వర్ణించేప్పుడు రాతలో క్రియలకంటే విశేషణాల సంఖ్య ఎక్కువగా ఉంటుంది.
9. మాట్లాడేటపుడు విశేషణాలకంటే క్రియలు ఎక్కువగా ఉంటాయి.
10. ఒక అంశాన్ని మాటల్లోను, రాతలోనూ ఉండే తేడాలను శ్రోత, పాఠకుడు వాటి శైలి ఆవిధంగా ఉంటుందని ఆశిస్తారు కాబట్టి అలానే ఉంటాయి.
11. మాట్లాడే భాషకు శ్రోత ఉన్నాడా? లేదా ? అనే స్పృహ ఉంటుంది. రాత పాఠకుడు ఉన్నాడానే స్పృహతో కొనసాగుతుంది.
12. మాట్లాడేప్పుడు "ఉచ్చారణ' ప్రధానంగా ఉంటుంది. రాసేపుడు ఉచ్చారణ ఉండదు.కానీ మనసులో చదువుకుంటారు. చదివేప్పుడు దీని అవసరం ఉంటుంది.
13. మాట్లాడే భాష ప్రభావం రాసేభాష పై ఉంటుంది.

14. మాట్లాడేభాషలో దీర్ఘాలు ఉంటాయి. రాసేభాషలో కొన్నిచోట్ల దీర్ఘాలు ఉండాల్సినచోట అవి కనబడవు. (చూ. పు. )

15. రాతలో చూపించే ముగింపు చుక్క, ప్రశ్నార్థకం వంటి చిహ్నాలు ( . ? ! , ) మాట్లాడే భాషలో భావప్రకటనల్లో చూపుతాం. అంటే స్వరంలో ఊనిక, స్వరభేదం, వ్యవధానం మొదలైనవాటితో ప్రకటిస్తాం.

16. మాట్లాడే భాష వేంటనే గతిస్తుంది. రాసేభాష ఎప్పటికీ అలానే ఉంటుంది.

ఈవిధంగా మాట్లాడేభాష రాసేభాషల మధ్యసంబంధం గూర్చి వివరించవచ్చు.

!!!!!

# 3. తెలుగులో రాసే భాష

## 3.1 సృజనాత్మక రచనలు

సృజనాత్మక రచనల్లోని రచనా విధానం ఏ విధంగా ఉందో వివరిచేందుకు చేసే ప్రయత్నంలో ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు భాషామండలాలుగా పరిగణించబడుతున్న నాలుగు ప్రాంతాల రచనలను తీసుకోడం జరిగింది. సృజనాత్మక రచనలలో కథ, కవిత్వం (పద్యం, గేయం, వచనం), నవల, నాటకం, నాటిక అనే ప్రక్రియలు ఉన్నాయి. అయితే కేవలం వచన రచనలోని భాష ఎలా ఉందో తెలుసుకొనేందుకు మాత్రమే ప్రస్తుత పరిశీలన కనుక కథా ప్రక్రియను మాత్రమే తీసుకుని ఇందులో చూపడం జరిగింది. పూర్వ మండలం (ఉత్తరాంధ్ర / కళింగ), దక్షిణ మండలం(రాయలసీమ), ఉత్తర మండలం(తెలంగాణ), మధ్య మండలం (కోస్తాంధ్ర) ప్రాంతల్లోని రచయితలు రాసిన కథలు తీసుకుని అందులోని భాష ఏవిధంగా ఉందో పరిశీలించడమైనది. ఇటీవల కాలంలో వచ్చిన రచనలు ఇందులో తీసుకోడం జరిగింది. నాలుగు ప్రాంతాల నుంచి కథా సంపుటాల్లోని కథలను తీసుకుని పరిశీలించడమైంది.

### 3.1.1 పూర్వ మండలం (ఉత్తరాంధ్ర / కళింగ)

ఇందులో ముందుగా ఉత్తరాంధ్రకు చెందిన రచయిత చింతా అప్పలనాయుడు రాసిన 'నకజినకరి...నాం...నాం..' కథలో పాత్రల సన్నివేశాల్లో ఉత్తరాంధ్ర మాండలికంలో రాసిన తీరు పరిశీలించడం జరిగింది. ఇక్కడ రచయిత వర్ణన చేసిన తావులు ప్రమాణభాషలోను, పాత్రల సంభాషణలు స్థానిక మాండలికంలోనూ కనిపిస్తున్నాయి. కథలో ఈ భాగం పరిశీలింపదగినవి.

“ **‘ఒదినే నీను బాగా కదిపీసీనాను కందిరీగల పట్టు. ఏడకు. తొంగో’** చాలా సేపు దాలెమ్మను ఓదారుస్తు గంగ దావీదు పక్కన చేరబడింది. దాలెమ్మ కూడా మంచం మీద సొగరబడింది. జ్ఞాపకాలు చుట్టిముట్టి ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఏడ్చి ఏడ్చి అలసిపోయిన దాలెమ్మకు కునుకు పట్టింది. దబీమని ఏదో శబ్దం వంటింటిలో తపేలాలు పడిపోయినట్టు. మంచం మీద నుంచి లేచి వెళ్ళింది. పడిపోయిన తపేలాలు, గ్లాసులు బల్లమీద సర్దింది. పిల్లి ఎలుకను పట్టి మూలకు చేరి పరాపరా కొరుక్కు తింటుంది.

**‘ఆహా ఎవులెలాగా బతకాలో బతమంతుడే నేర్పుతాడు గావాలా’** ఎలుకను తింటున్న పిల్లిని చూస్తున్న ఆమెకి ఏదో స్ఫురించినట్లేయింది. ఇంట్లోకి వచ్చి మంచం మీద చేరబడబోయింది. ఎదురింటి నుండి ఏడుపు రాగం దాలెమ్మ చెవిలో పడింది. **‘అమ్మ నేనెలాగ మరిసిపోతనే అమ్మ. నన్ను నీదగ్గరికి తీసుకెలి పోయే అమ్మ. నీనెందుకింకా బతకాలే అమ్మ’** గొంతులోంచి పెళ్ళుబికి శోకం రాగమై వీధిలో తేలియాడి గుండెల్ని తాకుతుంది. దాలెమ్మ అనుకుంది.

**‘దినేడుపు ఎప్పుడూ ఉన్నిదే... పగలల్ల అందరికీ నిబ్బరం సెపుతాది. రాతిరైతే సొల్లు. సచ్చిపోయిన కూతుర్ని ఏదకి తెచ్చుకోని గుండెలు బాదుకోని ఏడుత్తాది’** అనుకుంటూనే ఎదురింటి సూరమ్మ ముసిలిదాని ఇంటి వేపు అడుగులేసింది. దాలెమ్మను చూసిన సూరమ్మ గొంతెత్తి గట్టిగా రాగం తీసి ఏడవబోయే సరికి ...

**‘ఔనప్పా సూరప్పా!... మాకందరికి నిబ్బరం సెప్పి నువ్వెలగ నీరుగారిపోతే ఎలాగ. అప్పా దరిద్రంగాపోప్తే సేతులార పెంచిన మేకని కటికోడి కొప్పజెప్పేసినట్టిగ**

*గవరమెంటాసుపత్రికి పిల్లలని అప్పజెప్పేసినావు. తూ్ఫా... ఏమి డాకటేర్లు. ఆలకొకగాడుపు రాను... డబ్బుకి పడుసుకుంతంట్రు గానీ... పేదారోదా సూత్తంట్రా. ముండగుంట పురుడవ్వనేక సేప పిల్లనాగ కొట్టుకోనీ సచ్చిపోయింది. ముందల ముందల ఎయ్యే... నూరో దోపిత్తే సూసును. ఓలే... దనికి నీకూ రుణము తీరిపోయింది. ....***"** (అప్పలనాయుడు చింతా - 2000 : 147).

పైన ఉదాహరించిన కథాభాగం పరిశీలిస్తే రచయిత కథను గూర్చి చేప్పే తావులు అందరికి అర్థమయ్యే రచనావిధానంలో కనిపిస్తుంది. ఉదా : ***"దాలెమ్మ కూడా మంచం మీద సాగరబడింది. జ్ఞాపకాలు చుట్టిముట్టి ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఏడ్చి ఏడ్చి అలసిపోయిన దాలెమ్మకు కునుకు పట్టింది."*** ఇక కథలో పాత్రల సంభాషణలు స్థానిక మాండలికంలో రచించినట్టు తెలుస్తుంది. ఉదా : ***'ఆహా ఎవులెలాగా బతకాలో బతమంతుడే నేర్పుతాడు గావాలా'*** ఈ విధంగా స్థానిక మాండలికంలో సంభాషణలు రచన చేయడం జరిగింది. ఇక్కడ ఒక విషయం చెప్పాలి మాండలిక రచనలు అంటే రచన మెత్తం స్థానిక మాండలికంలో చేయడంలేదని తెలుస్తుంది. రచయిత కథను గురించి చేప్పేటప్పుడు అందరికి అర్థమయ్యే రచనావిధానంలో రాస్తున్నట్టు తెలుస్తుంది. ఈ ప్రాంతం రచయితలు అట్టాడ అప్పలనాయుడు (షా...!), గొరుసు జగదీశ్వరరెడ్డి (వాల్తేరత్త), పి. కమలాకుమారి (ఉయ్యాల), కె.ఎన్. మల్లీశ్వరి (ఖాళీ), జాన్‌సన్ చోరగుడి (దీనికి పాత సాఫ్ట్‌వేర్ పనిచేస్తుంది) మొదలైన వారు చేసిన రచనలు ఈ విధంగా కనిపిస్తున్నాయి.

### 3.1.2 ఉత్తర మండలం(తెలంగాణ)

తెలంగాణ ప్రాంతానికి చెందిన వరంగల్ రచయిత రామా చంద్రమౌళి రాసిన ‘భూమి దుఃఖం’ కథలో రచనా విధానం పరిశీలిస్తే పైన పేర్కొన్న విషయాలాంటివి కనబడతాయి.

“**‘భూదేవీ ఏంజేస్తానవే... నిద్రస్తలేదు...’** అన్నాడు సుందరయ్య భార్యనుద్దేశించి. పక్కనున్న నులకమంచంలో భూదేవి ఇటువైపు తిరిగి ... **‘నాక్కూడ నిద్రపడ్తలేదు. ఇవ్వాల్టితోటి దిక్కు లేని పచ్చులమైపోయిన మనిసిస్తాంది.’ ‘డబ్బుందిగదనే... బస్తానిండా నోట్లే... నీ కొడుకు తెచ్చిండుగదా.’ ‘ఏం జేస్కుంటవ్... బంగారాన్ని తింటవా..., తింటాన్కి నాల్గు మెతుకులు కావాలె గాని.’** సుందరయ్య మాట్లాడలేదు. అతనికి రాత్రి జరిగిన సంగతులన్నీ జ్ఞాపకమొచ్చినై. ఆ రోజు రాత్రి... పదిగంటలు దాటిందేమో... అనూహ్యంగా తన ఇంటి ముందు వాకిట్లో కొత్త కారు సర్రున వచ్చి ఆగింది. ఎవరబ్బా అని ఆశ్చర్యంతో తనూ, భూదేవీ, కోడలు, ఇద్దరు పిల్లలు... అందరూ బిలబిలమని అరుగుపైకి ఉరుకొచ్చి చూస్తే...

కార్లో నుండి రాజకొంరు దిగుతున్నడు. దిగి డ్రైవర్‌కు రెండు వందల రూపాయల నోట్లివ్వగానే, కార్‌ను అటుయిటు సర్ది సరిగ్గా చెట్టు క్రింద నిలబెట్టి నమస్తేపెట్టి వెళ్లిపోయిండు. వాడు పోయిన తర్వాత చిన్నకొడ్కు శీను దిగిండు చేతిలో నల్లటి పెద్ద బ్యాగ్‌తో. టకటకా ఇంట్లోకి నడుచుకుంటూ అందరూ వచ్చి... శీను బ్యాగ్ గడంచెపైన పెట్టి... అరుగుల దిక్కున్న పెద్ద దర్వాజ మూసి...

*'నాయినా... రావే... ఒక్కసారి ఈ బ్యాగ్‌లకు చూడు' అన్నాడు వెలిగిపోతున్న ముఖంతో- అని.. బ్యాగ్‌ను తెచ్చి తనకూ, తల్లి భూదేవికి చూపించాడు. అన్నీ క్టటల కట్టలు డబ్బు. కుక్కి కుక్కి సంచి నిండా సర్దితెచ్చింద్రు. "*(చంద్రమౌళి - 2007 : 45)

పైన తెలిపిన వాక్యాలను పరిశీలస్తే ఉత్తరాంధ్ర ప్రాంతం రచనలో చెప్పిన విషయాలు కనబడుతున్నాయి. ఒక్క మాండలిక పదాలు తప్ప. రచయిత కథ చెప్పేటప్పుడు మాత్రం ఏమాత్రం తేడాలేకుండా ఒకే ప్రమాణభాషను రచయితలు వాడినట్టు కనబడుతుంది. ఈ విషయాలు పరిశీలిస్తే ... ఈ రచనలో అరసున్న పదాలు ఎక్కడా కనబడలేదు. ఇందులో 'క' - బదులుగా 'గ'- వాడిన సందర్భాలు ఎక్కువగా కనిపించాయి. ఉదా. డబ్బుందిగదనే..., తెచ్చిండుగదా,. ఇక్కడ వకరానికి బదులు అకారం రాయడం కనిపిస్తుంది. ఉదా. నిద్రస్తలేదు. ఇక మాండలిక పదాలు గూర్చి చెప్పనక్కరలేదు. రచయిత కథలో చొరబడి చెప్పినప్పుడు ఒక ప్రమాణ భాష వాడినట్టు కనిపిస్తుంది. ఉదా. *'సుందరయ్య మాట్లాడలేదు. అతనికి రాత్రి జరిగిన సంగతులన్నీ జ్ఞాపక మొచ్చి నై. ఆ రోజు రాత్రి ... పదిగంటలు దాటిందేమో... అనూహ్యంగా తన ఇంటి ముందు వాకిట్లో కొత్త కారు సర్రున వచ్చి ఆగింది. ఎవరబ్బా అని ఆశ్చర్యంతో తనూ, భూదేవీ, కోడలు, ఇద్దరు పిల్లలు... అందరూ బిలబిలమని అరుగుపైకి ఉరుకొచ్చి చూస్తే...'* ఇటువంటి చోట్ల మాండలిక రచనకు ప్రాధాన్యం ఇవ్వకుండా ప్రమాణభాషలో రచయిత రాసినట్టు కనబడుతుంది. అవి *'ఇక - ఇగ, చూసుకుని - చూస్కొని, తెచ్చాడు - తెచ్చింద్రు, చచ్చిపోయింది - సచ్చిపడున్నడు, పరుగెత్తుకొంటూ - ఉరుకొచ్చి* ఈ విధంగా రచయిత తన ప్రమాణ భాష వాడుతున్నాడు. ఇంకొక విషయం ఏమిటంటే కథ ప్రారంభం ప్రమాణ భాషలో ప్రారంభమైంది. ఈ ప్రాంతం రచయితలు పెద్దింటి

అశోక్‌కుమార్(ఆ ఇల్లు మూతవడ్డది, ఎండమావి), జూకంటి జగన్నాథం (ఇల్లు), ఐతా చంద్రయ్య (కలికి గాంధారి), పి. చంద్ (భూనిర్వాసితులు), స్కైబాబా (ఖిబ్లా) మొదలైన రచనలు ఈ విధంగానే కనిపిస్తున్నాయి.

### 3.1.3 దక్షిణ మండలం (రాయలసీమ)

రాయలసీమ ప్రాంతమైన తిరుపతికి చెందిన రచయిత రాసాని రాసిన 'పయనం' కథను పరిశీలిస్తే పైన తెలిపిన మాండలిక పదాలు తప్ప అన్నీ ఒకే విధంగా కనబడుతున్నాయి. ఇక్కడ కూడా రచయిత పైన చెప్పిన ఇద్దరు రచయితల వలే కథలో తాను కథను గూర్చి చెప్పవలసినప్పుడు ఒక ప్రమాణ భాషను అవలంబించాడు.

*" 'నా బామర్దితో బాటుగా తిరపతి బజార్లో దారాలేపారం బెడితి. ఏమీ జరగలా... శ్యానా కష్టంగా వుండె. అట్టగాదని యింకొంత సరుకు కొనొ కొండపైన పాపనాశనం కాడికి పొయ్యి యాపారం బెడితి... పోయినాక కొత్తలో మనకు తగినోళ్ళు ఎవ్వరో వొగరొచ్చి పూసల దండలు, నల్లదారాలు, గవ్వలు కొనక్కపోతా వుండ్రి. కానీ యిప్పుడు నాగరీకం ముదిరి పోయిండాది. మన సరుకులు ఎవురూ తీసుకోడంలే. పెద్ద పెద్ద యాపారాలు చేసేకి మన దెగ్గిర దుడ్డు లేకపాయే. ఏదో జరగతా వుండాది,'* తన పరిస్థితి వివరించాడు నర్సప్ప. *'యాడబోయినా మనబతుకులింతే'* అనుకుంటూ, *'అమ్మీ, అప్పోడొచ్చినాడు గదా. కుందేల్ని కోసిస్తా. బాగా మసాలా బెట్టి వండు. తిని పోతాడు,'* అని చెప్పి మళ్ళీ గుడారం వెనక్కి నడిచాడు.

ఆ మరనాడు... అన్ని సద్దినీళ్ళు దాగి గేరిలో మనుషులంతా చేరి మాట్లాడుకుంటున్నారు. ఆ సంభాషణంతా వాళ్ళ భాషలోనే సాగుతోంది. **'ఈ ఊట్లోనొంక ఆరిపాయ. రెండు దినాలుగా చెలమలు దీసి నీళ్ళు తీసకోస్తా వుండాము... యిట్లే వుంటే యెట్లా... '** అన్నాడు ముసలప్ప. **'అజ్జప్పా నేనూ ఎలుగ్గొడ్డోని బాయి, మల్లబ్బాయి, ఎర్రజాళ్ళు, బోడగుట్ట అన్నీ తిరిగేసొస్తిమి. యాడా శారెడు నీళ్ళు లేవు,'** చెప్పాడు నాగప్ప." (రాసాని - 2007 : 34).

పైన ఉదాహరించిన 'పయనం' కథలోని భాగం కథలోని పాత్రల చిత్రీకరణ, కథాగమనం పాత్రల మధ్య నడిచినప్పుడు ఒక విధంగా, రచయిత చెప్పినప్పుడు ఒక విధంగా రచన చేసినట్టు కనబడుతుంది. కథలో మహాప్రాణాలు, అత్వానికి ఎత్వం, క- గ, మాండలికాలు, సామెతలు, అన్యదేశాలు, వాక్యనిర్మాణాలు పరిశీలించినా రచయిత రచనా విధానం ప్రమాణ భాషను వాడినట్టు కనబడుతుంది. అదీను కథలో తాను చెప్పదలచుకున్నప్పుడు ప్రమాణభాష మాత్రమే వాడినట్టు ప్రస్ఫుటంగా తెలుస్తుంది. ఉదా. 'తన పరిస్థితి వివరించాడు నర్సప్ప', 'అని చెప్పి మళ్ళీ గుడారం వెనక్కి నడిచాడు', 'ఆ మరనాడు... అన్ని సద్దినీళ్ళు దాగి గేరిలో మనుషులంతా చేరి మాట్లాడుకుంటున్నారు. ఆ సంభాషణంతా వాళ్ళ భాషలోనే సాగుతోంది.' ఈ విధంగా రచయిత ఎంత మాండలిక రచనలో రచన చేసినా ప్రమాణభాషలో రచన సాగినట్టుగానే ఇక్కడ గమనించవచ్చు. అవి 'ఫారెస్ట్ వాళ్ళు - ఫారెస్టోళ్ళు, గొడవకు - రంపుకు, వాళ్ళకు - వోళ్ళుకు, ఆడవాళ్ళు - ఆడోవాళ్ళు, మగవాళ్ళు - మొగోళ్ళంతా, ఒక్క క్షణం - ఒగ్గెడి, వెళ్ళిపోయినారు - యెలబారె, రాత్రిలో - రేత్తిర్లో లాంటివి గమనించదగినవి. ఈ విధంగా ఇదే ప్రాంతానికి చెందిన రచయితలు వేంపల్లి గంగాధర్ (నేల దిగని ఊడ),

సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి (తమ్మడి ఉత్తరం), జి. భాషా (బైపాస్ రైడర్స్), సింగమనేని నారాయణ (అనంతం), ఎం. విష్ణుప్రియ (కువెయెట్ రైలు), ఆర్.ఎం. ఉమామహేశ్వరరావు (నోరుగల్ల ఆడది), మధురాంతకం నరేంద్ర (ముక్కుపుల్ల) మొదలైన రచనల్లో ఈ విధంగా కనిపిస్తున్నాయి.

## 3.1.4 మధ్య మండలం (కోస్తాంధ్ర)

కోస్తాంధ్ర ప్రాంతంలోని గుంటూరుకి చెందిన కొలకలూరి ఇనాక్ రాసిన 'కుల వృత్తి' కథలో రచనావిధానం పరిశీలిస్తే పైన చెప్పిన అన్ని విషయాలు కనిపిస్తాయి. కానీ ఇక్కడ పాత్ర దారుల సంభాషణ రచయిత కథలో చొరబడి చేప్పే విషయం రెండూ యించుమించుగా దగ్గరగా కనిపిస్తున్నాయి.

*" 'అయిదారు కారుల్లో చాలా మంది ఉన్నతాధికారులు దిగారు. వాళ్ళను చూచి వి.వి.ఐ.పి వచ్చాడని పెద్దపూజారి, వృద్ధ పూజారి గబగబా వాళ్ళ దగ్గరకు వెళ్ళారు. వి.వి.ఐ.పి మాకంటే మూడు గంటల ముందే - అనుకొన్న సమయం కంటే మూడుగంటల ముందే - గుడికి వచ్చారని చెప్పారు. అందువల్ల హడావుడిగా వచ్చాం. వారు ఒక్కరే వచ్చారు. దర్శనం అయిపోయిందా? వచ్చారా?'/ 'వారేనా?'* పూజారులు చూపించారు. / *'వారే'* అధికారులంతా మూర్తి దగ్గరకు వచ్చారు. / *'పూజారుల్ని దర్శించుకొన్నాను. నాలుగైదు గంటలు వారి దర్శనం సంభాషణం వారు నాకు అనుగ్రహించారు. ధన్యుణ్ణి! ఇంత సమయం వీరు ఇంతకాలంలో ఏ ఒక్కరికీ కేటాయించి ఉండరు. ఆ విధంగా నేను చాలా అదృష్టవంతుణ్ణి. మనం కలిసి వచ్చి ఉంటే వీళ్ళతో మనం మాట్లాడే వాళ్ళం కాదు. ఐదు నిమిషాలలో దైవదర్శనం పూర్తయి వెళ్ళిపోయి ఉండేవాళ్ళం. ఇప్పుడు అయిదు*

*గంటలు దైవ స్వరూపులు లాంటి పెద్ద పూజారులను దర్శించి, సంభాషించి తరించాను.'* ***'దయచేసి మీరంతా దైవదర్శనానికి రండి'*** *పూజారులు వినయంగా ఆహ్వానించారు. మూర్తి చెప్పాడు.* ***'మేమందరం మా చెప్పులు, బూట్లతో దేవుడి పూజకు గుడిలోకి వస్తే మీకభ్యంతరం లేకపోతే వస్తాం. కాదంటే వెళ్ళిపోతాం. మీ యిష్టం.''*** *(ఇనాక్ కొలకలూరి - 2008 : 56).*

పైన ఉదహరించిన పాత్ర సంభాషణలు ఎలా ఉన్నా, రచయిత చెప్పిన సందర్భాలు కూడా ప్రమాణ భాషలోనే ఉన్నాయి. ఉదా. **'అయిదారు కారుల్లో చాలా మంది ఉన్నతాధికారులు దిగారు. వాళ్ళను చూచి వి.వి.ఐ.పి వచ్చాడని పెద్దపూజారి, వృద్ధ పూజారి గబగబా వాళ్ళ దగ్గరకు వెళ్ళారు.' 'పూజారులు వినయంగా ఆహ్వానించారు.'** ఇక్కడ పాత్రదారులు ఉన్నత స్థాయి అనుకుంటే, వారి భాషను పరిగణించాల్సిన పనిలేదు కానీ, రచయిత అసలు రాత చూస్తే ప్రమాణ భాష ఉన్నట్టు కనబడుతుంది.

ఈ నాలుగు ప్రాంతల్లోని రచయితలు రాసిన రచనలు పరిగణనలోకి తీసుకుంటే వారు ఎంత మాండలికంలో రాసినా కథలో రచయిత చొరబడి రాసినప్పుడు మాత్రం తన రచనలో ఒక ప్రమాణ భాష కనబడుతుంది. అంటే సృజానాత్మక రచనల్లో కూడా ఒక క్రమబద్ధమైన ప్రమాణభాష అవలంబిస్తున్నారని దీనిని బట్టి చెప్పవచ్చు. రచన స్థానిక మాండలికంలో రాసినప్పటికీ రచన చేసిన రచయిత మాత్రం కథలో తాను ఎక్కడ కథను నడపాలో అక్కడ మాండలికంలో కాకుండా, ప్రమాణ భాషలో రాసినట్టు తెలుస్తుంది. ఈ విషయంలో ఇతర రచనలు చూసినా రచయితలందరకు ఒక నిర్ధిష్ట ప్రమాణ భాష స్థిరపడి ఉందని చెప్పడానికి పై ఉదాహరణలు చూపవచ్చు. ఈ ప్రాంత రయితలు ఎ. ప్రభాకర్

(అతడు మనిషి), పాపినేని శివశంకర్ (సముద్రం), వి. ప్రతిమ (జాగారం), సువర్ణ (న్యూ సిలబస్), నెమలూరి భాస్కరరావు (బాధాసప్తశతి) మొదలైన రచనలు ఈవిధంగానే కనిపిస్తున్నాయి.

## 3.2 ముగింపు

తెలుగు భాషను సృజనానత్మక రచనలలో ఎంత మాండలికంలో రాసినప్పటికీ, రచన మొత్తం మీద పరిశీలిస్తే కథా రచన రచియిత చెప్పిన తావుల్లో అందరికి అర్తమయ్యే విధంగా సాగినట్టు కనిపిస్తుంది. అంటే  సృజనాత్మక రచనల్లో రచయితలు ప్రమాణ భాష లేకుండారచనలు పూర్తి చేయడంలేదని తెలుస్తుంది. స్థానికత ఉన్నా అది పాత్రల సంభాషణలోనే ఎక్కువగా ఉంటుందని తెలుస్తుంది.

!!!!!

# 4. పత్రికా భాష

## 4.1 పరిచయం

ఒక ప్రాంతంలో జరిగిన సంఘటన గురించిన సమాచారాన్ని అన్ని ప్రాంతాలకు చేరవేసేందుకు ప్రసారమాధ్యమాలు ఉపయోగపడుతున్నాయి. అందులో పత్రికలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. అసలు పత్రికలు తెలుగులో ఎప్పుడు ప్రారంభమయ్యాయి, పత్రికా భాష అంటే ఏమిటి అని పరిశీలిస్తే పలు విషయాలు తెలుస్తున్నాయి. ఈ అధ్యాయంలో తెలుగు పత్రిక పుట్టుక, పత్రికా భాష అంటే ఏమిటి అనేది స్థూలంగా పరిచయం చేయడమైంది.

## 4.2 తొలి తెలుగు పత్రిక

ఆంగ్ల భాషతో పరిచయం ఏర్పడ్డాక తెలుగు వారికి కలిగిన లాభం పత్రిక ప్రచురణ. తొలుత క్రైస్తవ గ్రంథాలు తెలుగులో ముద్రించడం ప్రారంభించారు. వీటికోసం 1806 సంవత్సరంలో మద్రాసులో తెలుగు ముద్రణాలయం ఏర్పడింది. తర్వాత తెలుగులో పత్రికలు ప్రారంభం అయ్యాయి. *"మొదటి తెలుగు పత్రికలు 'సత్యదూత' (1835), వర్తమాన తరంగిణి (1845), సుజనరంజని (1845) లు వెలువడ్డాయి. పత్రికలతో పాటుగా ప్రజలకు అందుబాటులో కొంత సులువైన భాషలో ఉండేలా ఒకటి రెండు గ్రంథాలు రచింపబడ్డాయి. ఆ వరుసలో 1897 సంవత్సరంలో గురజాడ అప్పారావు గారి 'కన్యాశుల్కం' నాటకం వ్యవహారిక భాషలో రచనను ఆచరణలో పెట్టిన మొదటి గ్రంథం."* (రామచంద్ర తిరుమల, 1974 : 245). ఈవిధంగా తెలుగులో పత్రికా రచన ప్రారంభమైంది.

## 4.3. పత్రికా భాష

పత్రికా భాష విషయంలో ఎప్పటికప్పుడు కొత్తదనం కనపడుతుంది. దానికంటూ ఒక ప్రత్యేక శైలీ విధానం ఉంది. "సాహిత్య భాషకూ, విజ్ఞాన శాస్త్ర భాషకూ తేడా కనిపిస్తుంది. చమత్కారం కోసం చేసే ఆలంకారిక ప్రయోగాలూ సుదీర్ఘ వాక్యాలు సాహిత్య భాషలో చెల్లుబాటు అవుతాయి. శాస్త్రభాషకు డొంక తిరుగుళ్ళు పనికిరావు. సూటిగా , స్పష్టంగా, నిర్దిష్టంగా చెప్పాలి. అందువల్ల చిన్న చిన్ని వాక్యాల్లో చెబుతారు.

పత్రికా భాష ఈ రెండింటికీ భిన్నంగా ఏర్పడిందయినప్పటికీ ఇందులో శాస్త్ర భాషలోలాగా సులువుగా, స్పష్టంగా, నిర్దిష్టంగా చెప్పాల్సి ఉంటుంది. అయినా మానవ సమాజంలో జరుగుతున్న వాటినీ మానవ సంబంధాలు తెలిపేవాటనీ చెప్పాలి కనుక, ఆసక్తికరంగా ఉండటం కోసం అప్పుడప్పుడు కొన్ని చమత్కారాలు చేస్తుండటం కద్దు. కానీ, చాలా మందికి సులువుగా అర్థమ్యే భాషలో స్పష్టంగా చెప్పడమే పత్రికా భాషకు ప్రధానం. దాన్ని అందంగా చెబితే మంచిది." (దక్షిణామూర్తి పోరంకి, 2003 : 189).

అలాగే పత్రికా భాష లక్ష్యం గూర్చి కూడా చెప్పడం జరిగింది. "పత్రికల్లో కనిపించే భాషను పత్రికా భాష అంటారు. అప్పటికప్పుడు ఉరుకులు పరుగులు మీద హడావుడిగా జరిగే పని కాబట్టి పత్రికా భాషలో ఒకటీ అర భాషాపరమైన దోషాలు తప్పవు. ఎదుటవాడికి భావం ఏమిటో బోధపడేలా రాయటమే పత్రికా రచన లక్ష్యం. ఈ లక్ష్యసాధనలో ఒకటీ అర భాషాదోషాలు దొర్లినా, ప్రామాణిక భాషను రూపొందించే శిల్పులు పాత్రికేయులే. సాహిత్యానికి మాత్రమే పరిమితంగా వుండిన తెలుగు ప్రయోజనాత్మకంగా అభివృద్ధి చెందుతోంది. ఈ విషయంలో వార్తా పత్రికలు నిర్వహిస్తున్న ప్రాత ప్రశంసనీయమైంది.

*తెలుగు పత్రికలు ఆధునిక ప్రామాణిక భాషా రూపకల్పనలో ప్రముఖ పాత్ర నిర్వహిస్తున్నాయి. తెలుగు భాషకు సంబంధించి మాండలికాలకు అతీతమైన ఏకరూపత సాధించటంలో కూడా ఇవి నిర్వహిస్తున్న పాత్ర అపూర్వ మైంది."* (లక్ష్మణరెడ్డి. వి, 2002 : 165).

పత్రికా రచన ఒక చేతి మీదుగా సాగదు. సంపాదకులు, ఉప సంపాదకులు, ప్రత్యేక వ్యాస రచయితలు, వ్యాఖ్యాతలు ఇలా ఎందరో రకరకాల రచనలు చేస్తూ ఉంటారు. కొన్ని వ్యాసాలు సంపాదకీయాలు, గ్రామాలనుంచి విలేఖరులు పంపే వార్తలను మినహాయిస్తే, అధిక భాగం ఇంగ్లీషు నుంచి తెలుగులోకి తర్జుమా చేసిన వార్తలూ, వ్యాసాలు ఉంటాయి. ఉపసంపాదకులు హడావుడిగా స్వల్ప వ్యవధానంలో ఇంగ్లీషు వార్తలను తెలుగులోకి అనువాదం చేస్తారు. వాళ్ల అనువాదాల్లో కొన్ని పడికట్టురాళ్ళు లాంటి ప్రయోగాలు పద బంధాలూ స్థిర పడిపోయాయి. ఈ విధంగా పత్రికా భాష, దాని లక్ష్యం రెండు అంశాలే స్థూలంగా వివరించడమైంది.

## 4.4 పత్రికా భాషలో రచనా పద్ధతులు

తెలుగు పత్రికలు సాధాణ భాష స్థిరపడి ఉందని దానికి ఒక ప్రత్యేక శైలీ విధానం ఉంది. అది ఇప్పుడు స్థిరపడిపోయి, అదే ఇప్పుడు ప్రమాణ భాషగా మనుగడ సాగిస్తుంది. పత్రిక రచన అంటే ఒక సంఘటన గురించి రాసే పద్ధతి అని చెప్పవచ్చు. అది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా చిన్న వాక్యాల్లో, రచనలో క్లిష్టత లేకుండా తక్కువ స్థాయి విద్యా అభ్యసించిన వ్యక్తికి సైతం విషయం అర్థమయ్యే రీతిలో రాసేదే ప్రతికాభాష. ఇందులో సాధారణంగా, కవితాత్మకంగా రాసే పద్ధతులు ఉన్నాయి. ఇవి ఏ విధంగా ఉన్నయో ఈ కింది ఉదాహరణలు పరిశీలిస్తే అవవగతమవుతాయి.

### 4.4.1 పత్రికల్లో సాధారణ శైలిలో రాసే పద్ధతి

'చెప్పదలచుకున్న భావాన్ని సూటిగా, స్పష్టంగా చెప్పేది సాధరణ శైలి. ఇందులో వర్ణనలు, కవితా పదాలు ఉండవు. విషయ ప్రధానంతో వార్త రాస్తారు.' (రామారావు చేకూరి, 2002 : 51). ఉదాహరణకు నాలుగు పత్రికలు పరిశీలిస్తే ఈ విషయం స్పష్టంగా తెలుస్తుంది.

#### 4.4.1.1 ఈనాడు

"*వైఎస్ రాజారెడ్డి హత్య కేసులో హైకోర్టు తీర్పు (శీర్షిక) - ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తండ్రి వైఎస్ రాజారెడ్డి హత్య కేసులో 11 మందికి హైకోర్టు యావజ్జీవ శిక్ష విధించింది. 1998 మే 23 న వైఎస్ రాజారెడ్డి కడప జిల్లా వేములలో హత్యకు గురయ్యారు. ఈ కేసులో పోలీసులు 19 మందిపై అభియోగం మోపారు. వీరిలో ...*" (ఈనాడు - 30 - 9 - 2006, శనివారం) పైన తెలిపిన వార్త పరిశీలిస్తే సాధారణ రచన ఏ విధంగా ఉందో తెలుస్తుంది. ఎలాంటి వర్ణనలు ఇందులో కనబడవు. ఇక్కడ హత్య కేసులో నిందింతులకు శిక్ష పడింది అనిచెప్పడమే ప్రధాన ఉద్దేశం.

#### 4.4.1.2 ఆంధ్రప్రభ

"*టిఏ, డిఏ చెల్లించాలి (శీర్షిక) - సర్వశిక్షా అభియాన్(ఎస్ఎస్ఏ) శిక్షణ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులకు టిఏ, డిఏ చెల్లించాలని, ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ సుభాష్ చంద్రబోస్, ఎన్ నారాయణ, ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె. వేణుగోపాల్, ఎస్. జిలానీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్ఎస్ఏ సంచాలకులు కె.*

చంద్రమౌళికి విన్నవించినట్లు శనివారం విడుదల చేసిన ప్రకటనలో వారు తెలిపారు. ఉపాధ్యాయులను ...'' (ఆంధ్రప్రభ - 15 - 10 - 2006, ఆదివారం). ఈ వార్తలో సర్వశిక్ష అభియాన్ శిక్షణకు వెళ్ళిన ఉపాధ్యాయులకు టిఎ, డిఎ ప్రభుత్వం చెల్లించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు అధికారులను కోరారు అనే అంశమే ప్రధానం.

### 4.4.1.3 ఆంధ్రజ్యోతి

''*పూలజడలో చేరిన పాము కరిచి వధువు మృతి (శీర్షిక) - చిత్తూరు జిల్లా గుడుపల్లె మండలం, ఓఎన్ కొత్తూరులో పాము కాటుకు పెళ్ళి కుమార్తె మృతి చెందింది. తెల్లవారుజామున జరగాల్సిన పెళ్ళిలో మల్లెపూల జడను వధువు తలకు అమర్చారు. కాసేపటికే పెళ్ళికుమార్తె స్పృహ కోల్పోయి, మృతిచెందింది. ఇంతలో ఆమె జెడ కుచ్చుల్లో నుంచి ఓ నాగుపాముపిల్ల బయటకు వచ్చింది. రాత్రి జడకుచ్చుల్లో చేరిన పాము తలపై కాటు వేయడంతో మెదడకు విషం సోకి పెళ్ళికుమార్తె మృతిచెందింది.''* (ఆంధ్రజ్యోతి - 2 - 4 - 2007, సోమవారం). పైన తెలిపిన వార్తా కథనంలో పాముకాటుకు పెళ్ళి కుమార్తె చనిపోయిందనేది వార్తాంశం.

### 4.4.1.4 వార్త

''*నకిలీ నోట్లు జారీ చేయరాదు : ఆర్‌బిఐ (శీర్షిక) - నకిలీ నోట్లను ఎటిఎం కౌంటర్ల నుంచి జారీ చేయరాదని రిజర్వుబ్యాంకు ఆదేశాలను జారీ చేసింది. కౌంటర్ల ద్వారా నకిలీ నోట్లు వస్తున్నాయని రిజర్వు బ్యాంకు పిర్యాదులను అందుకున్నది. ఈ క్రమంలో సోమవారం ఒక ప్రకటనను రిజర్వు బ్యాంకు విడుదల చేసింది. నోట్లు సక్రమంగా ఉన్నాయా? లేవా? అనే విషయాన్ని ప్రజలు పరిశీలించుకోవాలని సూచించింది. నోట్ల*

లక్షణాలను బ్యాంకు వెబ్‌సైట్‌లో ఉన్నాయని తెలిపింది." (వార్త - 9 - 1 - 2007, మంగళవారం). ఇందులో ఎటిఎం కౌంటర్ల నుంచి దొంగ నోట్లు వస్తున్నాయన్న ఫిర్యాదు మేరకు బ్యాంకులకు రిజర్వు బ్యాంకు హెచ్చరిక చేసింది. ప్రజలు కూడా నకిలీ నోట్ల వ్యవహారంలో జాగ్రత్త వహించాలని సూచించింది.

### 4.4.2 ప్రతికల్లో కవితాత్మకంగా రాసే పద్ధతి

*'వార్తా కథనంలో మనసుకు ఉత్సాహాన్ని, సంతోషాన్ని, ఉల్లాసాన్ని కలిగించే విధంగా కవితాత్మకంగా రాయడం జరుగుతుంది. ఇది వింత విషయాలు, భక్తి విషయాలు, ప్రజలకు మేలు కలిగే విషయాలు జరిగినపుడు ఇలాంటి వార్తా కథనాలు ప్రచురిస్తూంటారు.'*(రామారావు చేకూరి , 2002 : 52). ఇవి ఎక్కువుగా ఎడిటోరియల్ పేజి వ్యాసాల్లో అధికంగా కనిపిస్తాయి. ఉదాహరణకు నాలుగు పత్రికలు పరిశీలిస్తే విషయం తెలుస్తుంది.

#### 4.4.2.1 ఈనాడు

*"కలిసి కదిలితే... కలలు నిజమవుతాయి (శీర్షిక) - మనలో ఒకడుగా పెరిగిన వ్యక్తికి సమాజంలో గుర్తింపు లభించిందని తెలిస్తే నాకు కలిగే ఆనందమే వేరు. అందులోనూ మన ప్రాంతానికి చెందినవాడికి పేరుప్రఖ్యాతలు వచ్చాయంటే, ఆ సంతోషం మాటల్లో చెప్పలేనిది. నిరాడంబరుడు, వినయశీలిగా పేరొందిన బంగ్లాదేశీ... మహ్మద్ యూనస్‌కు నోబెల్ శాంతి బహుమతి లభించడం యావత్తు దక్షిణాసియాకే గర్వకారణం. పేదజనోద్ధరణకు శ్రమిస్తున్నందుకు ఆయనను ఈ పురస్కారానికి ఎంపిక చేయడం మరింత శ్లాఘనీయం. నిరుపేదల శ్రమదోపిడీకి దక్షిణాసియా పెట్టింది పేరు. ఇక్కడి 50*

*శాతం ప్రజలు దోపిడీకి గురవుతున్నావారే. ...”* (ఈనాడు - 25 - 10 -2006, బుధవారం - ఎడిటోరియల్ పేజి, కులదీప్ నయ్యర్ రాసిన వ్యాసంలో). ఇక్కడి ఇచ్చిన ఉదాహరణలో కవితాత్మక రచన, పొగడ్తలతో కూడిన విధంగా వ్యాసం సాగింది. బంగ్లాదేశ్‌కు చెందిన మహ్మద్ యూనస్‌కు నోబెల్ శాంతి బహుమతి రావడంపై ప్రముఖ వ్యాసకర్త ఈ విధంగా రచన చేశారు.

### 4.4.2.2 ఆంధ్రప్రభ

*“మెసపొటేమియా మొనగాడు (శీర్షిక) - సద్దాం ఇస్లాం మత ఛాందసవాది... సద్దాం ఒక ఉగ్రవాది... సద్దాం ఒక నియంత... ఇరాక్ మాజీ అధ్యక్షుడు సద్దాం హుసేన్‌ను, దేశాన్నీ నాశనం చేసేందకు అమెరికా నానాకారణాలు చూపించి అనుకున్న పని అయిందనిపించింది. సద్దాంను మొదట మత ఛాందసవాది అంది. నిజమే ఇస్లామిక్ దేశాలలో చాలా దేశాలు అమెరికాను పరమ దారుణంగా ద్వేషిస్తాయి. అమెరికా ఇస్లాం మత ఛాందసవాదంపై ఏదో ముద్ర వేయాలని తహతహలాడడం అనవసరం. ఆదేశానికి ఈ మతవాదం అనుకూలంగా ఉపయోగపడుతుందా లేదా అన్నదే ప్రశ్న. ..”*(ఆంధ్రప్రభ - 11 - 1 - 2007, గురువారం, ఎడిటోరియల్ పేజి, ఎస్.గురుమూర్తి వ్యాసంలో). ఇక్కడ రాసిన వ్యాసంలో సద్దాంను ఒక ముస్లిం యుద్ధవీరుడుగా, ఇరాక్ దేశానికి మహా నాయకుడుగా, అమెరికా ముస్లిం దేశాలపై విధివిధానలపై పోరాడిన మెనగాడుగా పేర్కొంటూ రాసిన వ్యాసం ఇది. ఇందులో సద్దాం హుసేన్‌ను నాయకుడుగా, అమెరికాను ప్రతినాయకుడుగా చూపిస్తూ రాసినట్టు కనబడుతుంది. ఇందులో సద్దాంను వర్ణించిన తీరు, అమెరికాను తిట్టిన తీరు కవితాత్మకంగా కనబడుతుంది.

### 4.4.2.3 ఆంధ్రజ్యోతి

"నోబెల్" మథాయికి జవహర్‌లాల్ నెహ్రూ అవార్డు ప్రదానం (శీర్షిక) - ఒక మొక్కను నాటడమంటే ఒక ఆలోచనను నాటడమని మథాయి అంటారని, ఇప్పుడు నాటిన మొక్క భవిష్యత్తులో ఎంతో ఉపయోగపవుతుందని రాష్ట్రపతి అన్నారు. నోబెల్ గ్రహీత వంగారి మూటా మథాయి గురువారం రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలామ్ చేతుల మీదుగా జవహర్‌లాల్ నెహ్రూ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కలాం పర్యావరణ పరిరక్షణలో మానవ హక్కుల పరిరక్షణలో మథాయి పాత్రను పొగిడారు. మేము మిమ్మల్ని భారతదేశానికి నిజమైన స్నేహితురాలిగా, కెన్యాదేశపు గొప్ప నాయకురాలిగా, గొప్ప పర్యావరణ వేత్తగా, ప్రపంచ మహిళా శక్తికి ప్రతీకగా గౌరవిస్తున్నందుకు సంతోషిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ..."(ఆంధ్రజ్యోతి - 23 - 3-2007, శుక్రవారం). పర్యావరణవేత్త మథాయికి మన దేశ ప్రతిష్టాత్మక జవహర్‌లాల్ నెహ్రూ అవార్డు ఇచ్చిన సందర్భంలో రాష్ట్రపతి కలాం ఆమెను కవితాత్మకంగా పొగిడిన సందర్భంలో రాసిన వార్తాకథనం ఇది.

### 4.4.2.4 వార్త

"ఎంత డబ్బు తిన్నావ్, గెటౌట్ - అధికారిపై జెసి ఆగ్రహం (శీర్షిక) - ఎంత డబ్బు తిన్నావ్, ఎవరికెంత ఇచ్చావ్, ఏమీ పనిలేదా... ఇష్టానుసారంగా ఫైళ్లు తీసుకొస్తే సంతకం పెడతామా? అంటూ హుడా అధికారిపై మంత్రి జెసి దివాకర్ రెడ్డి ఆగ్రహించారు. 15 నిమిషాలపాటు అధికారి అవినీతిపై ఊగిపోయారు. ఏమనుకుంటున్నారు, ప్రభుత్వం అంటే? డబ్బు తీసుకుని పనిచేయడమేనా? అంటూ నిలదీశారు. గెటౌట్ అంటూ ఆగ్రహించారు. శుక్రవారం సచివాలయంలోని మంత్రి ఛాంబర్‌లో ఈ సంఘటన

*చోటుచేసుకున్నది. ... ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి. ఇలాంటి పనులు నేను చేయనంటూ తిరస్కరించారు. ఇలాంటి సంతకాలు చేస్తే మంత్రి ఎంతతీసుకున్నాడోనని అనుకోవడానికా? అంటూ ఎడాపెడా అధికారిపై ఆగ్రహించారు."* (వార్త - 10 - 2 -2007, శనివారం). ఒక వివాదస్పద ఫైల్‌పై సంతకం కోసం వచ్చిన అధికారిపై మంత్రి ఆగ్రహం అంటూ వార్త రాయవచ్చు. వార్త ఈ విధంగా కవితాత్మకంగా రాయనవసరంలేదు. కానీ వార్త కథనం పాఠకుడిని ఆకర్షించడానికి ఈవిధంగా కవితాత్మకంగా రాసినట్టు తెలుస్తుంది.

## 4.5 ముగింపు

పత్రికా భాష కొద్దిపాటి చదువుకున్న వ్యక్తికి సైతం అర్థమవుతుంది. ఇందులో వార్తాంశాన్ని సాధారణంగా, కవితాత్మకంగా మొదలైన విధంగా వార్తా రచనలు వస్తున్నాయి. అన్నీ పాఠకుడు చదివి సులువుగా అర్థం చేసుకుంటున్నారు. వ్యవహార భాష పూర్తిగా పత్రికాభాషలో వాడబడుతుందని నిక్కచ్చిగా చెప్పవచ్చు.

!!!!!

# 5. పత్రికాభాష - విశ్లేషణ

**5.0 పరిచయం :**

పత్రికాభాష గురించి చెప్పే ముందు మాండలిక భాష గురించి చెప్పాల్సివుంది. ఒక మండలంలో మాట్లాడే భాష మాండలికం. అన్ని మండలాల్లో మాట్లాడేది ప్రామాణికం. ఇది ఎంత ప్రామాణికం అంటే స్కూల్‌స్థాయి చదువుకున్నవారికి సైతం అర్థమయ్యే భాష ప్రామాణికం. అంటే అది పత్రికా భాష. పత్రికాభాష అన్ని ప్రాంతాలవారు చదువుతారు. తెలుగువారు అందరూ ఏమాత్రం ఇబ్బంది లేకుండా అర్థం చేసుకోగలుగుతారు. అన్ని ప్రాంతాల విలేకర్లు రాస్తారు. మరి మాండలికం ఏమైనట్టు. ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర, తెలంగాణ, దక్షిణాంధ్ర మాండలికాలు పత్రికాభాషలో ఎక్కడా పూర్తిగా కనబడవు. ఒక్క జిల్లా పత్రికల్లో తప్ప. మరి ఇది మాండలికమా? కాదా? ప్రమాణ భాష అవుతుందా? లేదా? అందుకే ఈ ప్రశ్నలకు జవాబుగా పత్రికాభాషను ప్రమాణభాషగా అయినా చూడాలి. లేదా ఇది నిర్ధిష్టరచనా భాషగా పరిగణించాలి. ప్రస్తుత పరిశోధన పత్రికాభాషను నిర్ధిష్ట రచనాభాషగా పరిగణించి ఈ కింది విషయాలు చర్చించడమైంది. అయితే దీనిలోఒక్క మాండలికం గురించి మాత్రమే కాకుండ పత్రికా రచనావిధానంలో ఉన్న భాషాపరమైన విషయాలు విషయాలు చర్చించడం జరిగింది.

## 5.1 వర్ణస్థాయిలో పర్యాయత :

ఒక వర్ణం బదులుగా మరో వర్ణం రాయడం పత్రికల్లో కనిపిస్తుంది. ఈ పర్యాయత పరిశోధనకు తీసుకుకున్న నాలుగు పత్రికలలో పరిశీలించడమైంది.

### 5.1.1 ఉ /ఓ (వర్తమానం/భవిష్యత్) :

పత్రికల్లో వర్తమానం, భవిష్యత్ కాలాల నిర్ధారణ ఒకేలాగా కనిపిస్తుంది. 'ఉ' కి బదులుగా 'ఓ' ఉపయోగించిన రూపాలు, 'ఓ' కి బదులు 'ఉ' ఉపయోగించిన రూపాలు రెండూ కనిపిస్తున్నాయి. ఉదాహరణకు 'సమీక్షిస్తోంది' వర్తమానం. 'సమీక్షిస్తుంది' వర్తమానం, భవిష్యత్‌కాలం. కానీ పత్రికల్లో రెండు పదాలూ రెండు కాలాలను సూచించేప్పుడూ వాడుతున్నారు. ఉదా :

| | |
|---|---|
| కనిపిస్తోంది | - కనిపిస్తుంది. |
| వస్తోంది | - వస్తుంది |
| కలిగిస్తోంది | - కలిగిస్తుంది |
| నిలిపివేస్తోంది | - నిలిపివేస్తుంది |
| దారితీస్తుంది | - దారితీస్తోంది |
| కనబడుతుంది | - కనబడుతోంది |
| సూచిస్తుంది | - సూచిస్తోంది |
| | మొదలైనవి. |

### 5.1.2 ఓ / వో, ఉ / వు, వ / వొ :

'ఉ ఊ ఒ ఓ' అనే ఓష్ఠ్యాచ్చులకు పత్రికల్లో కొన్ని చోట్ల 'వు వూ వొ వో' అనే వర్ణాలతో పర్యాయత కనిపిస్తుంది. కింద తెలిపిన ఓట్లు - వోట్లు వంటి చోట ఓట్లు అనే ప్రయోగం విరివిగా ప్రయోగించబడింది. వోట్లు అనే ప్రయోగం చాలా తక్కువ సంఖ్యలో కనిపించింది. 'వు' తో మొదలయ్యే 'వుండ' ప్రయోగాల కంటే 'ఉ' తో మొదలయ్యే 'ఉండ' వంటి ప్రయోగాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. కొన్ని పదాలలో ఆద్యక్షరంగా 'వ'కారం స్థానంలో 'వొ'కారం కూడా కనిపిస్తుంది. ఉదా: వంకర్లు/వొంకర్లు. వంకర్లు - వొంకర్లు వంటి చోట 'వ' తో మొదలయ్యే ప్రయోగాలే ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి.

ఉదాహరణ :

| | |
|---|---|
| ఉండదు | - వుండదు |
| ఉంచారు | - వుంచారు |
| వంకర్లు | - వొంకర్లు |
| ఓట్లు | - వోట్లు |
| | మొదలైనవి. |

ఇక్కడ ఓట్లు /వోట్లు విషయంలో 'వోట్లు' అని రాయడం తప్పుగా చూపలేము. అసలు రూపం ఇంగ్లీషు నుంచి వచ్చింది ' Vote ' కాబట్టి ఏ విధంగా రాసినా సరైనదే. కానీ తెలుగులో పదాదిలో వకారంలో కొమ్ము ఇచ్చి రాయడం ప్రాచుర్యంలో లేదు. అందుకే అచ్చుతో ఉన్న 'ఓట్లు' అని రాయడం జరుగుతుంది.

### 5.1.3 అయిన/ఐన :

అయిన /ఐన లమధ్య పర్యాయత పత్రికలలో చాలా ఎక్కువ గా కనిపిస్తుంది. ఇక్కడ ఉదాహరణలో కింద గీత గీసిన చోట ఒక దానికి బదులుగా మరొకటి ప్రయోగించిన రూపాలు ఉన్నాయి. అయిన/ఐన వంటి రెండు రకాల రూపాలు సమానంగా ఉన్నాయి. ఇది సంధి జరిగిన రూపాలలోనే ఉంది. 'ఐన' కు సంధి జరగని చోట 'ఐన' అని కాకుండా 'అయిన' అని ఉండటం గమనించదగింది. ఉదాహోరణ :

అవసరమయిన - అవసరమైన

కుమ్మక్కయి - కుమ్మక్కై

నమోదయింది - నమోదైంది

ఆసక్తికరమయిన - ఆసక్తికరమైన

ఘనుడయిన - ఘనుడైన

భవిష్యత్తులో అయినా- భవిష్యత్తులోనైనా

నిఖార్సయిన - నిఖరైన

మొదలైనవి.

### 5.1.4 ఔ / అవ్ :

ఔ / అవ్ లు ఒక దానికి బదులు మరొకటి ప్రయోంగిచిన రూపాలు కనిపిస్తున్నాయి. ఇక్కడ ఉదాహరణలో కింద గీత (అండర్ లైన్) గీసిన చోట వర్ణాలు ఒక దానికి బదులుగా మరొకటి ప్రయోగించిన రూపాలు ఉన్నాయి. ఇక్కడ 'ఔ' తో ఉన్న రూపాలకంటే 'అవ్' తో కూడిన ప్రయోగాలే పత్రికలలో ఎక్కువగా కనిపిస్తున్నాయి.

ఉదాహారణ :

| | |
|---|---|
| అవసరమౌతాయని | - అవసరమవుతాయని |
| గురౌతుంది | - గురవుతుందని |
| సిద్ధమౌతుంది | - సిద్ధమవుతుంది |
| స్పష్టమౌతుంది | - స్పష్టమవుతుంది |
| ప్రారంభమౌతుంది | - ప్రారంభవుతుంది |
| అవసరమౌతున్న | - అవసరమవుతున్న |
| | మొదలైనవి. |

పైన తెలిపిన అయిన /ఐన ; అవ్/ ఔ ల పర్యాయత గురించి పరిశీలిస్తే "భాషాశాస్త్రాన్ని అనుసరించి తెలుగులో ఐ, ఔ లు వర్ణాలు కావు. ఇవి సంస్కృతంలో వర్ణాలు. తెలుగులో అయిదు, అవుడు వంటివి త్వరితోచ్ఛారణచేత అయ్‌దు, అవ్‌డు వంటివిగా మారాయి. తెలుగులోని అయ్, అవ్ లకు సంస్కృతంలో సమానమైన ధ్వనులు, ప్రత్యేక లేఖన సంకేతాలు ఉన్నాయి. ఆ ప్రభావంతో తెలుగులో అయిదు, అవుడు వంటి వాటికి క్రమంగా అయ్‌దు, అవ్‌డు వంటి పర్యాయతను పొందాయి. లేఖనంలో ఐదు, ఔడు వంటివి పర్యాయ రూపాలయ్యాయి. లిపి మూలంగా ఐ, ఔ లను వ్యాకరణాలు వర్ణాలుగా పరిచయం చేశాయి. నిఘంటువులు స్వీకరించాయి. ఇలా తెలుగులో అయి /ఐ, అవు /ఔ లు పర్యాయతలోకి వచ్చాయి." (రాజు. ఎన్.ఎస్. 1996 : 63) ఈ విధంగా పర్యాయత ప్రాఙ్నన్నయ కాలం నుంచి ఉందని తెలుస్తుంది. ఇదే నేడు పత్రికా భాషలో కూడా కనిపిస్తుంది.

## 5.1.5 అ / ఇ :

కొన్ని పదాలలో  అ / ఇ ల  పర్యాయత పత్రికలలో కనిపిస్తుంది.

ఉదా :

గడబిడ - గడిబిడ

మొదలైనవి.

## 5.1.6 ట / డ  :

వర్ణస్థాయిలో హల్లుల విషయంలో 'ట' / 'డ' ల పర్యాయత కనిపిస్తుంది. ఇటువంటి చోట్ల  'డ' వర్ణమే ఎక్కువ సందర్భాలో ప్రయోగింపబడింది. పత్రికల నుంచి గ్రహించిన ఉదాహరణలు ఈ కింది విధంగా ఉన్నాయి. ఉదాహారణ : మూర్థన్యలయిన ట/డ లపర్యాయత ఈ విధంగా ఉంది. మొదట రెండు రూపాలు ఉన్న ప్రయోగాలు -

| | |
|---|---|
| చేయటం | - చేయడం |
| కనిపించటం | - కనిపించడం |
| చూడటం | - కనిపిండం |
| చేయటం | - చేయడం |
| | మొదలైనవి. |

'డ' వర్ణం మాత్రమే ఉన్న ప్రయోగాలు -

| | | |
|---|---|---|
| గుర్తించడానికి | ఆపడానికి | తలమునకలవ్వడం |
| ఆగడంతో | కానరావడంలేదు | గుర్తించడానికి |
| బదలాయించడం | అరికట్టడం | బెడిసికొట్టడం |

| | | |
|---|---|---|
| చదువుకోనివ్వడం | ఎండిపోతుండడంతో | కీలకం కావడంతో |
| మలచుకోవడంతో | మద్దతునివ్వడం | నమ్మబలకపోవడం |
| నరికేయడమేనని | నిప్పంటించడంతో | నిరూపించుకోవడానికి |
| పట్టం కట్టడం కోసం | పెళ్ళిచేసుకోడం | పొట్టగడవడానికి |
| రాబట్టడానికి | ఆధునీకరించడంలో | శంకించడానికి |
| జపం చేయడంలో | తిరస్కరించడం | దూషించడాన్ని |
| అంతమొందించడానికే | ధిక్కరించడమే | చేయూతనివ్వడంలో |
| | | మొదలైనవి. |

**5.1.7 మహాప్రాణం / అల్పప్రాణం :**

మహాప్రాణం ఉండాల్సిన చోట అల్పప్రాణం రాయడం కనిపిస్తుంది. ఇలాంటివి ప్రస్తుతం పరిశోధనకు తీసుకున్న నాలుగు పత్రికల్లో ఎక్కువగా కనిపించాయి. ఇక్కడ కింద గీత (అండర్ లైన్) గీసినచోట మహాప్రాణాలు ఉండే పదాలు అల్ప ప్రాణాలతో కనిపిస్తున్నాయి. అంటే ఒకచోట మహాప్రాణంతో ఉన్న పదాలు ప్రయోగించారు, మరోక చోట అదే స్థానంలో అల్పప్రాణంతో ఉన్న పదాలు ప్రయోగించారు. రెండూ సమ సంఖ్యలో ఉన్నాయి.

ఉదాహారణ :

ఆగమేఘాలమీద - ఆగమేగాలమీద

ఇతిమిద్థంగా - ఇతిమిద్దంగా

పటిష్ఠం - పటిష్టం

పారిశుద్ధ్యం - పారిశుద్ద్యం

ప్రతిష్ఠాత్మకమైన - ప్రతిష్టాత్మకమైన

యాదృచ్ఛిమే - యాదృచ్చికమే

మొదలైనవి.

ఇక్కడ పేర్కొన్న రూపాల్లో మహాప్రాణంతో రాసిన ప్రయోగాలు నిఘంటువు ఆధారంగా సరైనవి, కానీ పత్రికలలో పైన తెలిపిన రెండు విధాలుగా కనిపిస్తున్నాయి.

**5.1.8 ఇతర వర్ణాలు - అరుదైన ప్రయోగాలు :**

ఇక్కడ కొన్ని ఇతర వర్ణాల పర్యాయత కనిపిస్తుంది. ఈ పర్యాయత కింద ఇచ్చిన వర్ణాలు ఒకదాని స్థానంలో మరొకటి ప్రయోగించబడింది.

ఉదాహరణ :

ఇ - యి : ఇల్లు - యిల్లు

ఇచ్చి - యిచ్చి

క - గ : పకడ్బందీగా - పగడ్బందగా

త - ద : అపరతిష్టపాలు - అప్రదిష్టపాలు

సంప్రతింపులు - సంప్రదింపులు

చ - ప : నచ్చదు - నప్పదు

ట - త : గుంటలు - గుంతలు, మొదలైనవి.

## 5.2 పదస్థాయిలో పర్యాయత :

### 5.2.0 పరిచయం :

పత్రికల్లో ఒక పదానికి బదులు అదే అర్థం ఇచ్చే మరో పదం ప్రయోగిచడం కనిపిస్తుంది. కొన్ని ఒకే ధాతువు నుంచి నిష్పన్నమైన రూపాలుకాగా, మరికొన్ని వేరైన ధాతువు నుంచి పుట్టిన రూపాలు.

ఉదాహారణ :

| | |
|---|---|
| కనిపించక | - అగుపించక - కానరావడంలేదు |
| తప్పనిసరిగా | - తప్పకుండా |
| త్వరగా | - త్వరితగతిన |
| కాస్తా | - కాస్తంత |
| అందాక | - అంతదాక |
| ఒక్కటొక్కటిగా | - ఒక్కొక్కటిగా |
| తప్పుడు సమాచారం | - తప్పు సమాచారం |
| దేశమంతా | - దేశమంతటా |
| లంచాలు | - ముడుపులు |
| పగుళ్లు | - బీటలు |
| యోచిస్తున్నారు | - ఆలోచిస్తున్నారు |
| పలుసార్లు | - చాలాసార్లు |

మొదలైనవి.

### 5.2.1. ఏం / ఏమి :

ఏం/ఏమి పర్యాయంగా ప్రయోగించడం పత్రికల్లో కనిపిస్తుంది. కిందగీత గీసినచోట ఈ పర్యాయత గమనించవచ్చు.

ఉదాహరణ :

ఇంకేం - ఇంకేమి

ఇకనేం - ఇకనేమి

మొదలైనవి.

### 5.2.2 లేకుంటే / లేకపోతే :

ఒకే అర్థం వచ్చే సందర్భంలో పత్రికలలో లేకుంటే / లేకపోతే అనే రూపాలు రెండు కనిపిస్తున్నాయి. పత్రికలలో రెండు ప్రయోగాలు ఇంచుమించుగా సమానంగా కనిపిస్తున్నాయి.

లేకుంటే - ఉదా :

ఢిల్లీ యాత్రలో చంద్రబాబు లేకుంటే ఎలా?

స్వర్ణం లేకుంటే కనీసం వెండి అయినా

ఆయన లేకుంటే అథోగతే

డబ్బులు మనదగ్గర లేకుంటే ఎలా కొంటాం

షూటింగ్ లేకుంటే గొడవే

అనుమతి ఇస్తే సరే, లేకుంటే ఉద్యమమే

బెయిలు పెట్టుకోండి లేకుంటే జైలే

హైదరబాద్ లేకుంటే తెలంగాణ వద్దు

ఆమె లేకుంటే వైఎస్ ఎక్కడ

అనుభవం లేకుంటే సిఎం కాకుడదా

జగన్ లేకుంటే కాంగ్రెస్‌కు నష్టమా

సంపాదన లేకుంటే బ్రతికేది ఎట్టా

తెలంగాణ ఉద్యమం లేకుంటే కాంగ్రెస్ ఎలా అధికారంలోకి వచ్చేది

ప్రజాతీర్పు స్పష్టంగా లేకుంటే పరిపాలన కష్టం

ఆసక్తి లేకుంటే నటన కష్టం

చిరంజీవి లేకుంటే నా జీవితం లేదు

తెలంగాణకు అనుకూలంగా లేకుంటే ఆమరణదీక్ష చేస్తా

జగన్ లేకుంటే కాంగ్రెస్‌కు ఉనికే ఉండదు.

అందితే జుట్టు లేకుంటే కాళ్లు, మొదలైనవి.

లేకపోతే - ఉదా :

ఇకనైనా మారండి లేకపోతే ఓటమి ఖయం

సినిమా లేకపోతే నేను ఎక్కడ ఉండేవాడినో

హైకమాండ్ అండ లేకపోతే వైఎస్ ఎక్కడ

సొంత తెలివి లేకపోతే కష్టం

తెలంగాణాకు జై అంటే వదులుతా లేకపోతే లాగుతా

మీరు లేకపోతే మేం లేము

ఆమె లేకపోతే కాంగ్రెస్ లేదు

పార్టీ లేకపోతే మనం లేము

పరువుకి భయపడిగానీ లేకపోతే ఎంతమంది బరితెంగించెవారో

పార్టీ లేకపోతే మీ గుర్తింపేమిటి

టిడిపీ లేకపోతే కెసిఆర్ గెలిచేవాడా

సోనియా బొమ్మ లేకపోతే పార్టీ అభ్యర్థులంతా జీరోలవుతారు

అసెంబ్లీ ఆవరణలోకి విజిటింగ్ పాస్‌లు లేకపోతే నో ఎంట్రీ

కమిటీ నివేదిక అనుకూలంగా లేకపోతే యుద్ధమే

ఆడితే నోటు లేకపోతే వేటు

ప్రక్షాళన లేకపోతే ప్రత్యక్ష ఆందోళనే

బాబ్లీ ప్రాజెక్టు పనులు ఆపాలి లేకపోతే లక్షలాదిమందితో ఆందోళన చేస్తాం

పాన్‌కార్డు లేకపోతే 20 శాతం పన్ను

రికార్డులు సరిగా లేకపోతే కఠిన చర్యలు తప్పవు

భద్రత లేకపోతే ఎలా

తెలంగాణకు అనుకూలంగా లేకపోతే రాజీనామా

అనుకూలంగా లేకపోతే అంగీకరించం

గ్రామం పై కనీసం పరిజ్ఞానం లేకపోతే ఎలా

హైకమాండ్ లేకపోతే అంత ధైర్యంగా చెప్పగలరా

షూటింగ్ లేకపోతే పిచ్చెక్కిపోతుంది

మౌలికసదుపాయాలు లేకపోతే అభివృద్ధి కష్టం

కేసులు లేకపోతే ముందస్తు బెయిలు కోసం ప్రయత్నం ఎందుకు

కనీసం వినే ఓపిక లేకపోతే సమస్యలు ఎలా పరిష్కరిస్తారు, మొదలైనవి.

## 5.2.3 వద్దు / కూడదు :

పత్రికల్లో కొన్ని ధాతువులకు నిషేధర్థకం, విధ్యర్థకం రెండూ పర్యాయంగా కనిపిస్తున్నాయి. ఒకే భావార్థం వచ్చే చోట వద్దు / కూడదు పర్యాయత కనిపిస్తుంది.ఉదా : 'అబద్ధం చెపొ్పద్దని హెచ్చరించారు' ఇక్కడ వద్దు వంటి రూపాలు ప్రత్యక్షంగా సంభాషించే వ్యక్తులను ఉద్దేశించి మాత్రమే రాయడం కనిపిస్తుంది. కానీ 'అబద్ధాలు చెప్పకూడదని విద్యార్థులకు చెప్పారు' ఇలాంటి చోట అందరికి వర్తిస్తుంది. పత్రికలలో కొన్నిచోట్ల 'వద్దు' రాయాల్సిన చోట 'కూడదు' రాయడం కనిపిస్తుంది. ఇలాంటివి తెలంగాణ ప్రాంతం నుంచి ప్రచురించిన వార్తల్లో 'కూడదు' రాయాల్సిన చోట 'వద్దు' రాస్తున్నట్టు కనిపిస్తుంది.

వద్దు - ఉదా :

ఆ విషయం నాకు చెపొ్పద్దన్నారు

పత్రికల వాళ్ళకి చెప్పవద్దు ప్రమాదం

నీతులు చెపొ్పద్దు

అబద్ధం చెపొ్పద్దని హెచ్చరించారు

సాకులు చెపొ్పద్దు రాజీనామాలు చేయండి

ఆశింప వద్దు

ఉచిత సలహాలు ఇవ్వద్దు

విద్వేషం వద్దు

జాప్యం వద్దు

కాలక్షేపం వద్దు

ఉద్యమాలు వద్దు

తెలంగాణ వద్దు సమైఖ్య ఆంధ్ర ముద్దు

అనుకరణ వద్దు

అశ్రద్ధ వద్దు

ఆంక్షలు వద్దు

రాజకీయం వద్దు

పాద యాత్రలు వద్దు , మొదలైనవి.

కూడదు - ఉదా :

రాజ రహస్యాలు ఇతరులకు చెప్పకూడదు

దొంగలెక్కలు చెప్పకూడదు

ఎలాంటి అభ్యంతరాలు చెప్పకూడదు

ఏం జరిగిందనేది చెప్పకూడదు

వెనుకంజ వేయకూడదు

క్షణికావేశం కూడదు

నిర్లక్ష్యం కూడదు

అంత అహంభావం కూడదు

ఆత్మహత్యలు కూడదు

దేవాలయాల్లో రాజకీయ పెత్తనం కూడదు

ప్రసంగించకూడదు

గుర్తించకూడదు

చెప్పకూడదు

అడ్డు నిలువకూడదు

తన మాటకి ఎదురు చెప్పకూడదు

నా క్యారెక్టర్ గురించి చెప్పకూడదు

నువ్వు నాకు నీతులు చెప్పకూడదు

చూస్తూ ఏరుకోకూడదు

అమెరికా జోక్యం కూడదు

తరతమ భేదాలు కూడదు

రాజకీయాల్లో అస్పృశ్యత కూడదు

రాష్ట్రాల విభజన కూడదు

నాయకులు నిద్రించకూడదు

భోధించకూడదు

అన్వయించకూడదు

ఆ హక్కు ఉండకూడదు

ఆశ కూడదు

సత్యాన్ని మరువకూడదు,

మొదలైనవి.

పత్రికలలో 'కూడదు' రాయాల్సిన చోట 'వద్దు' రాసిన ప్రయోగాలు పత్రికలలో తక్కువగా కనిపిస్తున్నాయి. 'వద్దు' ప్రయోగాలు సుమారుగా 25 శాతం ఉండగా, 'కూడదు' విద్యర్థకంతో రాసిన ప్రయోగాలు సుమారు 75 శాతం ఉన్నాయి.

### 5.2.4 అయ్యారు - అయినారు/ఐనారు :

అయ్యారు - అయినారు/ఐనారు అనే రెండు ప్రయోగాలు పత్రికల్లో కనిపిస్తున్నాయి. ఈ పర్యాయత లేఖనానికి సంబంధించింది. అలాగే ఇక్కడ మాండలిక పర్యాయత కూడా కనిపిస్తుంది. ఇది పరిశోధనకు తీసుకున్న అన్ని పత్రికలలో కనిపిస్తుంది.

<u>అయ్యారు - ఉదా :</u>

| | |
|---|---|
| హాజరయ్యారు. | సమావేశమయ్యారు |
| ముఖ్యమంత్రయ్యారు | రాజీనామాకు సిద్ధమయ్యారు |
| 154 మంది హతులయ్యారు | సఫలీకృతులయ్యారు |
| కార్యదర్శిగా ఎంపికయ్యారుయ్యారు | వారంత దూరమయ్యారు |
| జాలర్లు గల్లంతయ్యారు | విరోధులు దగ్గరయ్యారు |
| వ్యాపారాలకే పరిమితమయ్యారు | ఇబ్బందులకు గురయ్యారు |
| పోరాటానికి సమాయత్తమయ్యారు | 36 శాతం పాసయ్యారు |
| మళ్ళీ దోచుకోవాటానికి తయారయ్యారు | ఆయనతో భేటి అయ్యారు |
| అంతలోనే అదృశ్యమయ్యారు | మనస్తాపానికి లోనయ్యారు |
| మంత్రముగ్ధులయ్యారు | హత్యకు గురయ్యారు |
| ఆదుకునే వారే కరువయ్యారు | మొదలైనవి. |

ఐనారు / అయినారు ఉదా :

ఉత్తీర్ణులయినారు	ఉత్తీర్ణులైనారు

హాజరయినారు	హాజరైనారు.

మంత్రయినారు	హత్యకు గురైనారు, మొదలైనవి.

ఇక్కడ పేర్కొన్న ఉదాహరణలు 'అయ్యారు' ప్రయోగాలు సుమారు 80 శాతం కనిపిస్తున్నాయి. ఐనారు /అయినారు వంటి ప్రయోగాలు సుమారు 20 శాతం మాత్రమే కనిపిస్తున్నాయి.

**5.2.5 అయ్యాయి - అయినాయి / ఐనాయి :**

జరిగింది అనే అర్థంలో అయ్యాయి - అయినాయి/ఐనాయి అనే రెండు ప్రయోగాలు పత్రికల్లో కనిపిస్తున్నాయి.

అయ్యాయి - ఉదా :

ముడయ్యాయి	నమోదయ్యాయి

గురయ్యాయి	ఆలస్యమయ్యాయి

విలీనమయ్యాయి	తలక్రిందులయ్యాయి

మొదలయ్యాయి	పూర్తయ్యాయి

తయారయ్యాయి	నాశనమయ్యాయి

తీవ్ర గాయాలయ్యాయి	ధ్వంసమయ్యాయి

ప్రారంభయ్యాయి	ఖాళీలయ్యాయి

చిత్రాలు విడుదలయ్యాయి
రహస్యాలు వెల్లడయ్యాయి
విత్తనాలు బుగ్గిపాలయ్యాయి
పనులు ముమ్మరమయ్యాయి
లభ్యమయ్యాయి
సిద్ధమయ్యాయి
నిర్మితమయ్యాయి
ఆందోళనలు తీవ్రమయ్యాయి
చర్చనీయాంశమయ్యాయి
పరిస్థితులు అర్థమయ్యాయి
60 శాతం ఓట్లు పోలయ్యాయి
మంజూరయ్యాయి
దగ్గరయ్యాయి
మార్గదర్శకాలయ్యాయి
నిమగ్నమయ్యాయి
బహిర్గతమయ్యాయి
డిపాజిట్లు గల్లంతయ్యాయి
కేంద్రబిందులయ్యాయి,
మొదలైనవి.

అయినాయి / ఐనాయి - ఉదా :

నీతి బోధనలు ఎక్కువయినాయి
రెట్టింపు అయినాయి
జారీ అయినాయి
ఖర్చు అయినాయి
ఉత్పత్తి అయినాయి
ప్రసారం అయినాయి
డ్రా అయినాయి
బియ్యం మాయం అయినాయి
వాసనలు మొదలయినాయి
డెవలప్ అయినాయి
ఫ్లాప్ అయినాయి
జాడలేనివి అయినాయి
తయారు అయినాయి
రివర్స్ అయినాయి
ఆధారం అయినాయి
జలమయం అయినాయి
బెదిరింపుల ఎక్కువ అయినాయి
వివాదాస్పదం అయినాయి

| | |
|---|---|
| అమలయినాయి | బదిలీ అయినాయి |
| ఆరాధనా స్థలాలు అయినాయి | చర్చలు ఫెయిల్ అయినాయి |
| రుజువు అయినాయి | దాసోహం అయినాయి |
| విజయవంతమయినాయి | కాగితాలకే పరిమితమయినాయి |
| రెడీ అయినాయి | విలీనం అయినాయి |
| విచ్ఛిన్నమైనాయి | పూర్తిగా బంద్ అయినాయి |
| పాపులర్ అయినాయి | సక్సెస్ అయినాయి |
| పునరావృతమైనాయి | గాయాలయినాయి, మొదలైనవి. |

### 5.2.6 అయ్యింది - అయినది / ఐనది :

పత్రికలలో ఈ పని జరిగింది అనే అర్థంలో అయ్యింది - అయినది/ఐనది అనే రెండు రూపాలు కనిపిస్తున్నాయి. అయ్యింది రూపాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.

<u>అయ్యింది - ఉదా :</u>

| | |
|---|---|
| విలీనమయ్యింది | మొదలయ్యింది |
| విడుదలయ్యింది | చాల రోజులయ్యింది |
| ఎక్కువయ్యింది | చుక్కెదురయ్యింది |
| పూర్తయ్యింది | మంజూరయ్యింది |
| విఫలమయ్యింది | ఆలౌటయ్యింది |
| బూడిదలో పోసినట్టయ్యింది | జాయినయ్యింది |
| నమోదయ్యింది | డేమేజయ్యింది |

| | |
|---|---|
| మందెక్కువయ్యింది | సిద్ధమయ్యింది |
| ఎంపికయ్యింది | విడుదలయ్యింది |
| గడ్డు పరిస్థితి ఎదురయ్యింది | 0-5 తేడాతో చిత్తయ్యింది |
| మ్యాచ్ రద్దయ్యింది | స్వాధీనమయ్యింది, మొదలైనవి. |

<u>అయినది/ఐనది - ఉదా :</u>

| | |
|---|---|
| డ్రాప్ అయినది | తోడయినది |
| పారిపోయినది | పూర్తయినది |
| ఎంపికయినది | స్వాధీనమయినది |
| విఫలమయినది | చుక్కెదురయినది |
| ఎంపికైనది | ఎక్కువైనది |
| రుజువైనది | విఫలమైనది |
| ఖరారైనది | విడుదలైనది. |

### 5.2.7 చేశారు / చేసినారు :

ఒక పని నిర్వహించారు అనే అర్థంలో చేశాడు, చేశారు / చేసినాడు, చేసినారు అనే రెండు రూపాలు పత్రికలలో కనిపిస్తున్నాయి. ఈ పర్యాయత సుమారుగా సమానంగా కనిపిస్తుంది.

<u>చేశాడు, చేశారు - ఉదా :</u>

| | |
|---|---|
| కుట్ర చేశాడు | కుట్ర చేశారు |
| ముద్దాయిని చేశాడు | మోసం చేశారు |

| | |
|---|---|
| పిర్యాదు చేశాడు | పిర్యాదు చేశారు |
| కిడ్నాప్ చేశాడు | కిడ్నాప్ చేశారు |
| చాలా బాగా చేశాడు | చాలా బాగా చేశారు |
| అభివృద్ధి చేశాడు ద్రోహం చేశాడు | అభివృద్ధి చేశారు ద్రోహం చేశారు |
| ప్రకటన చేయించాడు | ప్రకటన చేయించారు |
| ప్రచారం చేశాడు | ప్రచారం చేశారు, మొదలైనవి. |

చేసినాడు, చేసినారు - ఉదా :

| | |
|---|---|
| హాహాకారాలు చేసినాడు | హాహాకారాలు చేసినారు |
| దేవుడిని సైతం మోసం చేసినాడు | దేవుడిని సైతం మోసం చేసినారు |
| ప్రచారం చేసినాడు | ప్రచారం చేసినారు |
| అభివృద్ధి చేసినాడు | అభివృద్ధి చేసినారు |
| జీతం తక్కువ చేసినాడు | జీతం తక్కువ చేసినారు |
| ఇంటికి ఫోన్ చేసినాడు | ఇంటికి ఫోన్ చేసినారు |
| పరిపాలన చేసినాడు | పరిపాలన చేసినారు |
| పిర్యాదు చేసినాడు | పిర్యాదు చేసినారు, మొదలైనవి. |

**5.2.8 బోతుంది / నుంది :**

ఇక్కడ భవిష్యత్‌కాలాన్ని సూచించడానికి చెప్పబోతోంది - చెప్పనుంది, చెప్పనున్నది లాంటి పర్యాయత పత్రికల్లో కనిపిస్తోంది.

ఉదా : చేపట్టబోతుంది - చేపట్టనుంది

జరగబోతుంది - జరగనుంది

కాబోతోంది - కానుంది

ప్రారంభించబోతున్నారు - ప్రారంభించనున్నారు

చెప్పబోతున్నారు - చెప్పనున్నారు, మొదలైనవి.

(తోంది / తుంది పర్యాయత గురించి చూడు . పు. 59)

### 5.2.9 యే / నే :

పత్రికలలో నిర్ధారణ అర్థంలో యే / నే రెండూ కనిపిస్తున్నాయి.

ఉదా:

| **యే** | **నే** |
|---|---|
| శారదయే చెప్పారు | భూమికనే మోసం చేశారు |
| ఆమెయే చెప్పారు | ఎక్కడైనా రౌడినే |
| పేరుకు బడా యే | తెలుగు సినిమా 'సింహా'నే కారణం |
| స్టార్‌నైట్‌కి చిరంజీయే టార్గెట్?! | స్పీకర్‌నే గుర్తించాలి |
| ఖాతాయే | సానియా మీర్జానే టెన్నిస్ స్టార్ |
| మూర్తియే చెప్పారు | అన్నీ జెడీ నే చూసుకుంటారు |
| బాబాయే | టాట్టుల రేసులో త్రిషనే టాప్ |
| సోనియాయే తెలిపారు | కాంగ్రెస్ పార్టీనే మోసం చేస్తోంది |
| | జగన్‌నే సిఎం అవుతారు |
| | నీ కంటి చెమ్మనే చెబుతుంది |

| | |
|---|---|
| రాధికే చెప్పారు | చిరునే కాబోయే సిఎం |
| ఆమే లేఖ రాశారు | ఆరోగ్య రహస్యం యోగానే, మొదలైనవి. |

పైన తెలిపిన 'యే' ప్రయోగాలు సుమారు 30 శాతం ఉంటే 'నే' సంబంధ ప్రయోగాలు సుమారు 70 శాతం పత్రికలలో కనిపిస్తున్నాయి.

### 5.2.10 న్న/ ం , న / ం :

నకార ద్విత్వం స్థానంలో బిందువు వచ్చిన పదాలు (ఉన్నది/ఉంది) పత్రికల్లో కనిపిస్తున్నాయి. అలాగే నకారం స్థానంలో బిందువు వచ్చిన పదాలు (అయినది/అయింది) పత్రికల్లో ఉన్నాయి. కిందగీత గీసినచోట ఈ పర్యాయతను గమనించవచ్చు. ఇందులో బిందువు ఉన్న రూపాలే ఎక్కువ సంఖ్యలో కనిపిస్తున్నాయి.

ఉదాహరణ :

| | |
|---|---|
| వస్తున్నది | - వస్తుంది |
| ఉన్నది | - ఉంది |
| చేస్తున్నది | - చేస్తుంది |
| కలిగిస్తున్నది | - కలిగిస్తుంది |
| తెలుస్తున్నది | - తెలుస్తుంది |
| వస్తున్నది | - వస్తుంది |
| దారితీస్తున్నది | - దారితీస్తుంది |
| సమీక్షిస్తున్నది | - సమీక్షిస్తుంది |

ఆస్కారమిస్తున్నది - ఆస్కారమిస్తుంది

నిలిపివేస్తున్నది - నిలిపివేస్తుంది

కొట్టిపారేస్తున్నది - కొట్టిపారేస్తుంది

సరైనది - సరైంది

అయినది - అయింది

ఇక్కడ 'న్న' స్థానంలో బిందువు, దానికి పూర్వం ఉన్న 'ఉ' కి 'ఒ' పర్యాయంగా వస్తున్నాయి.

వస్తున్నది - వస్తోంది

తోస్తున్నది - తోస్తోంది

కనబడుతున్నది - కనబడుతోంది, మొదలైనవి.

పైన తెలిపిన ఉదాహరణలు మాండలిక పర్యాయతగా చూపవచ్చు. ఇక్కడ తెలిపిన 'ఉన్నది' లాంటి రూపాల కంటే 'ఉంది' లాంటి రూపాలే పత్రికలలో కాస్త ఎక్కువగా కనిపిస్తున్నాయి. మొదటి వరసలో తెలిపిన రూపాలు సుమారు 40 శాతం ఉంటే, రెండవ వరసలో ఉన్న రూపాలు సుమారు 60 శాతం ఉన్నట్టుగా తెలుస్తుంది.

## 5.3 లిపిలో పర్యాయత :

పత్రికల్లో లేఖనంలో పర్యాయత కనిపిస్తుంది. ఉదాహరణ :

| | |
|---|---|
| శత్రువు | - శతృవు |
| కృష్ణుడు | - క్రిష్ణుడు |
| ఋణం | - రుణం |
| ధృవపత్రం | - ధ్రువపత్రం, మొదలైనవి. |

ఇక్కడ తెలిపిన శతృవు మొదలైన మొదటి వరసలోని ప్రయోగాలు నిఘంటువు ఆధారంగా సరైనవి. కానీ పత్రికలలో పైన తెలిపిన రెండు విధాలుగా కనిపిస్తుంది. ఇవి ఇంచుమించుగా సమానంగా ఉన్నాయి.

### 5.3.1 ణ్ణ / ణ్న పర్యాయత :

పత్రికల్లో ద్విత్వ ణకారం రెండు రకాలుగా కనిపిస్తుంది. ఉదా -

| | |
|---|---|
| ఒంటరివాణ్ణి కాదు | నన్ను ఇంతటి వాణ్ని చేశారు |
| మంచివాణ్ణి కాదు | నిండా మునిగిన వాణ్ని |
| గొర్రె కసాయివాణ్ణి నమ్మినట్టే | దొరికిన వాణ్ని దొరికినట్టు కొట్టారు |
| నవలలు బాగా చదివే వాణ్ణి | నచ్చిన వాణ్ని చేసుకోవాలని |
| అందిరిలా ఉండే వాణ్ణి | నిలబడ్డవాణ్ని తోసేశారు |
| పెద్దవాణ్ణి కూడా | వాళ్లమ్మ వాణ్ని చూసింది, మొదలైనవి. |

పైన తెలిపిన 'ణ్ణ' ప్రయోగా రూపాలు వ్యాకరణపరంగా సరైనవి. కానీ పత్రికలలో ణ్ణ/ణ్న ప్రయోగాలు రెండూ రాయడం కనిపిస్తుంది. ఈ పర్యాయత సుమారు సమానంగా కనిపిస్తుంది.

### 5.3.2 ళ్ళ / ళ్ల పర్యాయత :

ళకారం ద్విత్వం పత్రికలలో రెండు విధాలుగా కనిపిస్తుంది. ఇవి రెండు సుమారుగా సమాన సంఖ్యలో కనిపిస్తున్నాయి.

ఉదా :

| | |
|---|---|
| ఆరేళ్ళపాటు | 400 ఏళ్లు వెనక్కి |
| ఆర్థిక మండళ్ళు | ఏళ్ల తరబడి |
| ఇళ్ళ నిర్మాణం కోసం | ఇళ్ల దగ్గరకు |
| పెళ్ళి కావాలని | హాస్టళ్ల కు |
| కప్పలపెళ్ళి చేశారు | మగాళ్ల కన్నా |
| బలవంతపు వసూళ్ళు | వెయ్యి బ్యారళ్ల పెట్రోలియం |
| క్వింటాళ్ళ ధర | కన్నీళ్లతో |
| పగుళ్ళు | గొప్పవాళ్ల కోసం |
| ఛానళ్ళు | చెక్కిళ్ల పైన |
| మూణ్ణెళ్ళు | కీళ్ల నొప్పులు, |
| | మొదలైనవి. |

## 5.4 వ్యాకరణ కార్యాలు :

పత్రికలలో కనిపిస్తున్న వ్యాకరణ కార్యాలు పరిశీలిస్తే తెలుగు సంధులు, సంస్కృత సంధులు, సమాస రూపాలు మొదలైన వాటిని గురించి చర్చించడమైంది.

### 5.4.1 తెలుగు సంధులు :

#### 5.4.1.1 ఉకారసంధి :

#### 5.4.1.1.1 ఉకారసంధి ఉ + అ = అ :

పత్రికలలోని ప్రయోగాల్లో పరిశీలిస్తే పూర్వ పదాంతంలో హ్రస్వమైన ఉకారం ఉండి, ఉత్తరపదాది యందు అకారం ఉంటే పూర్వ పదాంతంలో ఉన్న హ్రస్వ ఉకారానికి ఉత్తర పదంలో ఉన్న అచ్చు ఆదేశంగా వస్తుంది. ఉత్తరపదాది యందు అకారం కూడి ఉన్న పదాలు : 'అయితే, అంటూ, అనేది, అంతా/అంతటా, అప్పుడు, అందుకు, అవ్వాలి, అన్నట్లు, అన్నది, అని మొదలైనవి'. ఈ పదాలు ఉత్తరపదంగా ఉన్నపుడు సంధి జరిగింది. కింద పేర్కొన్న ఉదాహరణలు పరిశీలించవచ్చు.

| | | |
|---|---|---|
| చేపట్టినట్లయితే | బాగుచేస్తామంటూ | ప్రపంచమంతటా |
| అందరివాడవ్వాలనేది | బీదవాళ్లంతా | చాంతాడంత |
| చేసేటట్లయితే | చేసినప్పుడల్లా | ఎండగట్టేందుకు |
| అధిగమించినట్లైయితే | చేయరాదంటూ | చేయరాదన్నది |
| ఏకమయ్యారు | గాయాలయ్యాయని | నిమగ్నమయ్యారు |

| | | |
|---|---|---|
| జోరందుకుంది | మోకాలడ్డుతున్నారు | ఉధృతమయ్యాయి |
| సమాయత్తమవుతున్నాయి | అంచెలంచెలుగా | అంతకంతకు |
| అవగతమవుతుంది | చాలదన్నట్లు | చెల్లాచెదురయ్యేట్టు |
| చెప్పారన్నమాట | చెప్పదలచుకోలేదన్న | చేజిక్కించుకున్నారనే |
| చేస్తామన్నారు | చుక్కలనంటే | ఎవరున్నానేది |
| ఏలదామనే | గల్లంతయింది | గుడ్లప్పగించి |
| ఇచ్చామంటున్నారు | ఇస్తున్నామని | జోరందుకున్నాయి |
| కారకుడయ్యాడన్న | కోపోద్రిక్తులైన | కోరుతున్నామన్నారు |
| కుట్రపన్నుతున్నారని | చేస్తామన్నారు | చుక్కలనంటే |
| ఎవరున్నానేది | ఏలదామనే | రైతులంతా |
| సైనికులందరికీ | సేకరించామన్న | సేవలందించడానికి |
| వీలవుతుందని | వీరిద్దరిని | వసూలవుతుంది |
| వెళతానన్న | వెళ్తామన్నారని | విచారిస్తామని |
| విచారిస్తామని | వెదజల్లుతున్నారంటే | తారసపడ్డారట |
| తీసుకోనట్లయితే | తెరదించినట్లవుతుంది | తిరిగిపోయారన్నమాట |
| దాడిచేశారన్న | దారితీసినట్లవుతుందనే | మొదలైనవి. |

### 5.4.1.1.2 ఉకారసంధి ఉ + ఇ = ఇ :

పత్రికలలోని ప్రయోగాల్లో పరిశీలిస్తే పూర్వ పదాంతంలో హ్రస్వమైన ఉకారం ఉండి, ఉత్తరపదాది యందు ఇకారం ఉంటే పూర్వ పదాంతంలో ఉన్న హ్రస్వ ఉకారానికి ఉత్తర పదంలో ఉన్న అచ్చు ఆదేశంగా వస్తుంది. ఉత్తరపదాది యందు ఇకారం ఉన్నపదాలు : 'ఇక్కడ, ఇదే, ఇచ్చారు, ఇస్తుంది, ఇచ్చిన, ఇస్తానని, ఇవ్వవచ్చు మొదలైనవి' ఈ పదాలు ఉత్తరపదంగా ఉన్నపుడు సంధి జరిగింది. కింద పేర్కొన్న ఉదాహరణలు పరిశీలించవచ్చు.

| | | |
|---|---|---|
| ఆదివారమిక్కడ | ఘనకార్యమిదే | బదులిచ్చారు |
| పిలుపునిచ్చారు | తావిస్తుంది | చేయూతనిచ్చిన |
| విరాళమివ్వవచ్చు | తానిస్తానని | ఆదేశాలిచ్చారు |
| ఖైదీలిద్దర్ని | చేయూతనిచ్చిన | నిధులివ్వాల్సిందిగా |
| నినాదలిచ్చారు | ప్రాధాన్యతనిస్తుంది | ఆదేశాలిచ్చారనే |
| పూర్వాపరాలిలా ఉన్నాయి | సమాధానమిచ్చారు | సమరసన్నహామిది |
| వాంగ్మూలమిచ్చినా | తీర్పునిచ్చింది | ఆదేశాలిచ్చారు |
| న్యామూర్తులిద్దరు | ప్రాధాన్యతనిస్తున్నదనీ | ప్రస్తుతమిస్తున్న |
| ప్రోత్సాహకాలివ్వాలని | ఉత్తర్వులిస్తామని | ఆదేశాలిచ్చారు |
| జన్మనిచ్చింది | మత్స్యకారులకిచ్చే | నగ్నసత్యమిది |
| సంకేతాలిచ్చింది | రుణాలిచ్చేది | సోదరులిద్దరూ |
| తావివ్వకుండా | తాంబూలమిచ్చారు | పట్టాలిచ్చామని |
| ఊరటనిచ్చింది | లాభాలివి | విడాకులిమ్మంటూ |
| తాంబూలమిచ్చి | మొదలైనవి. | |

### 5.4.1.1.3 ఉకారసంధి ఉ + ఉ = ఉ :

పత్రికలలోని ప్రయోగాల్లో పరిశీలిస్తే పూర్వ పదాంతంలో హ్రస్వమైన ఉకారం ఉండి, ఉత్తరపదాది యందు ఉకారం ఉంటే పూర్వ పదాంతంలో ఉన్న హ్రస్వ ఉకారానికి ఉత్తర పదంలో ఉన్న అచ్చు ఆదేశంగా వస్తుంది. ఉత్తరపదాది యందు ఉకారం ఉన్న పదాలు : 'ఉన్నట్లు, ఉన్నది, ఉంటే, ఉంటారు, ఉండే, ఉన్నట్టు, ఉంటాయి, ఉన్నాయి, ఉడిగి, ఉంటుంది మొదలైనవి'. ఈ పదాలు ఉత్తరపదంగా ఉన్నపుడు సంధి జరిగింది. కింద పేర్కొన్న ఉదాహరణలు పరిశీలించవచ్చు.

| | | |
|---|---|---|
| అవకాశమున్నట్లు | జవసత్వాలుడిగి | మిగిలిపోతున్నది |
| ముంచెత్తుతుంటే | పుట్టిస్తున్నటుంది | వాడుతుంటారు |
| తాగుతుంటే | భారముండే | విద్యుదుత్పాదన |
| మార్గాలున్నాయి | స్వీకరించనున్నారు | హస్తమున్నట్టు |
| మహానేతలున్నదేశం | పాల్పడుతుంటే | రహస్యాలుంటాయి |
| విమర్శలున్నాయి | ఆశీస్సులుంటే | అరిషడ్వర్గాలుంటాయి |
| జలద్వారాలున్నాయి | నిరాకరిస్తున్నవారున్నారు | నిర్మాణాలుంటే |
| పూజ్యభావాలుండేవి | సౌకర్యాలున్నాయో | అంటుండగా |
| ముట్టజెబుతున్నట్లు | పట్టుబడుతుంటారు | పేదలుంటే |
| రైతులుంటున్న | వెచ్చిస్తుండగా | అంటుంటారు |
| చట్టాలున్నాయి | పోటేత్తుతుంటే | వాటాలున్నాయి |
| తలెత్తుతున్నాయి | మొదలైనవి. | |

### 5.4.1.1.4 ఉకారసంధి ఉ + ఎ = ఎ :

పత్రికలలోని ప్రయోగాల్లో పరిశీలిస్తే పూర్వ పదాంతంలో హ్రస్వమైన ఉకారం ఉండి, ఉత్తరపదాది యందు ఎత్వం ఉంటే పూర్వ పదాంతంలో ఉన్న హ్రస్వ ఉకారానికి ఉత్తర పదంలో ఉన్న అచ్చు ఆదేశంగా వస్తుంది. ఉత్తరపదాది యందు ఎత్వం ఉన్న పదాలు : 'ఎత్తుకుని, ఎట్లా, ఎత్తిన, ఎరిగిన, ఎక్కుతోంది, ఎన్నిక, ఎత్తేశారు, ఏండ్లు, ఏమి మొదలైనవి'. ఈ పదాలు ఉత్తరపదంగా ఉన్నపుడు సంధి జరిగింది. కింద పేర్కొన్న ఉదాహరణలు పరిశీలించవచ్చు.

| | | |
|---|---|---|
| భుజాలకెత్తుకుని | అనేవాడెట్లా | బేజారెత్తిన |
| గుర్తెరిగి | పదునెక్కుతోందని | పేరెన్నికగన్నది |
| చేతులెత్తేశారు | గద్దెనెక్కిన | లేవనెత్తారు |
| తలెత్తడానికి | దుమ్మెత్తిపోసుకోవడం | ఆరేండ్లపాటు |
| ఆయనకేమి | పద్నాలుగేళ్ళలోపు | దొంగలెవరో |
| మనసెప్పుడూ | పోటెత్తిన | రాణిస్తామనే |
| రోడ్డెక్కిన | తీసుకెళ్తానని | నిజం దేవుడెరుగు |
| భౌతిక విప్లపవాలెన్నింటినో | హోరెత్తిపోతోంది | గద్దెనెక్కిన |
| ప్రమేయమున్నట్లు | ప్రతిభావంతులెవరంటే | ఆస్కారమెక్కడిది |
| పర్యవసానాలెరగని | సౌఖ్యమెక్కడ | ఆకాశానికెత్తడం |
| రచ్చకెక్కుతాయని | పుర్రెలెన్ని | మొదలైనవి. |

### 5.4.1.1.5 ఉకారసంధి ఉ + ఐ /అయి :

పత్రికలలోని ప్రయోగాల్లో పరిశీలిస్తే పూర్వ పదాంతంలో హ్రస్వమైన ఉకారం ఉండి, ఉత్తరపదాది యందు ఐ/అయి ఉంటే పూర్వ పదాంతంలో ఉన్న హ్రస్వ ఉకారానికి ఉత్తర పదంలో ఉన్న అచ్చు ఆదేశంగా వస్తుంది. ఉత్తరపదాది యందు ఐ/అయి కారం ఉన్న పదాలు : 'ఐతే, అయితే, ఐనా, అయినా, అయింది, ఐంది మొదలైనవి'. ఈ పదాలు ఉత్తరపదంగా ఉన్నపుడు సంధి జరిగింది. కింద పేర్కొన్న ఉదాహరణలు పరిశీలించవచ్చు.

| | | |
|---|---|---|
| ఆడవాళ్ళకైతే | పరారైన | గాయాలపాలయినారు |
| దాఖలైంది | ఇంకెవ్వరయినా | అనాగరియమయిన |
| కుమ్మక్కై | నాలుగైదు తేదిల్లోగా | నిందితుడైన |
| నియమితులైన | న్యాయమైంది | పాడైపోతుంది |
| పన్నీరైంది | సానుభూతిపరులైన | సవాళ్ళనైనా |
| నిర్మితమైనట్లుగా | నియమితులైన | ప్రారంభమైనట్లు |
| ప్రారంబమైనదనీ | ప్రజాప్రతినిధులైతే | స్పష్టమైపోయింది |
| ఆధునికమైన | ఆధ్యాత్మికమైన | ఆసన్నమైందని |
| ఆదర్శప్రాయమైనదే | ఖరారైంది | అధిగమించినట్లైతే |
| అనుబంధమైన | బాధ్యులైన | కారకులైన |
| గణనీయమైన | కఠినమైన | కక్షిదారులైన |
| కళాశాలలోనైనా | నిరాడంబరమైన | నిరాశ్రయులైన |
| నిష్ణాతులైనందున | న్యాయవాదులెవరైనా | మొదలైనవి. |

**5.4.1.1.6 ఉకారసంధి ఉ + ఒ = ఒ :**

పత్రికలలోని ప్రయోగాల్లో పరిశీలిస్తే పూర్వ పదాంతంలో హ్రస్వమైన ఉకారం ఉండి, ఉత్తరపదాది యందు ఒత్వం ఉంటే పూర్వ పదాంతంలో ఉన్న హ్రస్వ ఉకారానికి ఉత్తర పదంలో ఉన్న అచ్చు ఆదేశంగా వస్తుంది. ఈ కింద పేర్కొన్న రూపాలు పరిశీలించవచ్చు.

| | |
|---|---|
| రెండేళ్ళకొకసారి | రెక్కలొచ్చాయి |
| రెండురోజులకొకసారి | వరదలొచ్చినప్పుడు |
| నీళ్ళొదులుతున్నాయి | మొదలైనవి. |

**5.4.1.1.7 ఉకారసంధి ఉ + ఔ = ఔ :**

పత్రికలలోని ప్రయోగాల్లో పరిశీలిస్తే పూర్వ పదాంతంలో హ్రస్వమైన ఉకారం ఉండి, ఉత్తరపదాది యందు ఔకారం ఉంటే పూర్వ పదాంతంలో ఉన్న హ్రస్వ ఉకారానికి ఉత్తర పదంలో ఉన్న అచ్చు ఆదేశంగా వస్తుంది. ఈ కింద పేర్కొన్న ఉదాహరణ పరిశీలించవచ్చు.

ఉదా :

సిద్ధమౌతుంది

**5.4.1.1.8 ఉత్వలోపం :**

పూర్వపదంలో ఉకారానికి లోపం జరగటం వల్ల ఏర్పడిన ప్రయోగాలు పత్రికల్లో కనిపిస్తున్నాయి.

ఉదా:

ఉద్యోగాల్లేక = ఉ + లే = ఉత్వలోపం, మొదలైనవి.

5.4.1.2 **ఇకారసంధి**

**5.4.1.2.1 ఇకారసంధి ఇ + అ = అ :**

పత్రికలలోని ప్రయోగాల్లో పూర్వ పదాంతంలో హ్రస్వమైన ఇకారం ఉండి, ఉత్తరపదాది యందు అకారం ఉంటే సంధి జరిగిన రూపాలే ఉన్నాయి. ఉత్తరపదాది అకారం ఉన్నవి : 'అంటూ, అంతా, అంటే, అనా, అంతా, అని, అనే, అప్పుడు, అట్లా, అలా మొదలైనవి'. ఈ పదాలు ఉత్తరపదంగా ఉన్నపుడు సంధి జరిగింది. కింద పేర్కొన్న ఉదాహరణలు పరిశీలించవచ్చు.

| | | |
|---|---|---|
| అన్నిటికంటే | ఖర్చుచేయాలని | భూమంతా |
| మారిపోతోందంటూ | పదునెక్కుతోందనే | సవరించాలని |
| ఆరిపోయిందని | అమలుజరగాలంటే | చేసితీరాలనే |
| ఎప్పటికప్పుడు | ఎదగాలనుకునేవారికి | దీనికనుగుణంగా |
| గండికొట్టాలని | గురయ్యారు | ఇంతటిదాన్నయ్యాను |
| ఇవ్వాలంటున్నారు | లెక్కగట్టాలని | మారిపోతున్నదంటూ |

| | | |
|---|---|---|
| మంజూరుచెయాలన్నది | మంత్రయ్యారు | వెనక్కి మళ్ళాలంటే |
| నిలిపివేయాలన్నారు | నిలువరించిందని | పైకిరావాలంటే |
| పంచాలన్నపుడు | పేలిపోయిందని | రానుందన్నారు |
| రాసినదంతా | రద్దుచేయాలని | సడలించాలని |
| సహాయపడుతున్నదని | సర్దుకోండని | ఉంటుందన్నారు |
| తిప్పాలనుకుంటోంది | దెబ్బతింటాయని | దోచిపెడుతోందని |
| భంగపరచాలనే | అభ్యసించాలంటే | అమలుపర్చాలని |
| అదృశ్య మైపోయాయని | అవలంబిస్తుందన్నది | క్షీణించిపోయాయని |
| కల్పించాలన్న | వెనక్కిమళ్ళాలంటే | ముగ్ధుడినయి |
| నిర్వహించాలని | సంధించాలని | సమకూరయన్నారు |
| అప్రమత్తంగా ఉండాలంటూ | క్షీణించిందనీ | కనుమరుగయ్యాయని |
| మోహరింపజేయాలని | ముద్రించాలని | పూర్తయ్యాయన్నారు |
| సృష్టించిందనేది | వెల్లడించాలని | విఫలమైందని |
| హాజరుపర్చాలని | పూర్తవుతుంది | ప్రతిఫలిస్తోందంటూ |
| వీటికనుగుణంగా | విద్యావ్యవస్థనంతా | తాండవిస్తున్నాయని |
| దీనికనుగుణంగా | దాపురిస్తుందన్నది | మొదలైనవి. |

#### 5.4.1.2.2 ఇకారసంధి ఇ + ఇ = ఇ :

పత్రికలలోని ప్రయోగాల్లో పూర్వ పదాంతంలో హ్రస్వమైన ఇకారం ఉండి, ఉత్తరపదాది యందు ఇకారం ఉంటే సంధి జరిగిన రూపాలు ఉన్నాయి. కింద పేర్కొన్న ఉదాహరణలు పరిశీలించవచ్చు.

అధికారాన్నిచ్చి

అనుమతినిస్తే

అద్దెకిచ్చే

మొదలైనవి.

#### 5.4.1.2.3 ఇకారసంధి ఇ + ఎ = ఎ :

పత్రికలలోని ప్రయోగాల్లో పూర్వ పదాంతంలో హ్రస్వమైన ఇకారం ఉండి, ఉత్తరపదాది యందు ఎత్వం ఉంటే సంధి జరిగిన రూపాలే ఉన్నాయి. ఉత్తరపదాది ఎత్వం ఉన్నవి : 'ఎంత, ఎక్కి, ఎల్ల, ఎత్తిన, ఎడ్లు, ఎక్కిన, ఎగ మొదలైనవి'. ఈ పదాలు ఉత్తరపదంగా ఉన్నపుడు సంధి జరిగింది. కింద పేర్కొన్న ఉదాహరణలు పరిశీలించవచ్చు.

| | | |
|---|---|---|
| అదెంతమాత్రం | చెవికెక్కించుకొని | వింతల్లోకెల్ల |
| ముంచెత్తిన | కాడెడ్లతో | వాసికెక్కిన |
| ఎడ్లబండెక్కి | నెత్తికెక్కిన | చెవికెక్కించుకోని |
| అదెంతమాత్రం | పైకెగబాకటం | మొదలైనవి. |

**5.4.1.3 అకారసంధి                    అ + అ = అ  :**

పత్రికలలోని ప్రయోగాల్లో పూర్వ పదాంతంలో హ్రస్వమైన అకారం ఉండి, ఉత్తరపదాది యందు అకారం ఉంటే సంధి జరిగిన రూపాలే ఉన్నాయి. ఉత్తరపదాది అకారం ఉన్నవి : అంత, అట్లు, అందుకు, అందున, అంటే అక్కడ, మొదలైనవి. ఈ పదాలు ఉత్తరపదంగా ఉన్నపుడు సంధి జరిగింది. కింద పేర్కొన్న ఉదాహరణలు పరిశీలించవచ్చు.

| | | |
|---|---|---|
| అక్కడక్కడ | పొందుపర్చినట్లు | డొంకంతా |
| ఊహించినంతకు | చేస్తున్నప్పటికి | సాగించినందుకు |
| ప్రవహిస్తున్నందున | నిర్వహిస్తున్నందున | స్పందిచినంత |

మొదలైనవి.

**5.4.1.4యడాగమ ప్రయోగాలు :**

పాడియావును  పాడి +(య్ )+ ఆవు = య్ ఆగమం

సోనియమ్మ, మొదలైనవి.

ఇక్కడ పరిశీలించదగిన అంశం ఏమిటంటే పత్రికాభాషలో కావ్యభాషా లక్షణాలు  కనిపిస్తున్నాయి.

#### 5.4.1.5 టుగాగమ ప్రయోగాలు :

ఘనపుటడుగుల - (ఘనము) ఘనపు + అ -ఉ + అ = ట - టుగాగమసంధి

పండుటాకులు - పండు + ఆకులు

తప్పటడుగులు - తప్పు + అడుగులు

మొదలైనవి.

#### 5.4.1.6 గసడదవాదేశ ప్రయోగాలు :

ఎగదోసే

కూలదోయించింది

మొక్కవోని

మొదలైనవి.

#### 5.4.1.7 ని + అ = న్న :

పూర్వపదలంలో "ని' ఉండి పరపదంలో అకారం ఉంటే నకారం ఆదేశంగా వస్తుంది.

ఉదా :

ఏడాదిన్నర ఏడాదిని + అర = న్నర, మొదలైనవి.

#### 5.4.1.8 సరళాదేశ ప్రయోగాలు :

అందజేయాలన్నారు తెలియజెప్పారు

తెలియబరిచారు మొదలైనవి.

**5.4.1.9 ఆమ్రేడిత ప్రయోగాలు :**

ఒక్కొక్కటిగ - ఒక్కటి + ఒక్కటి

చిట్టచివర - చివర + చివర

నట్టనడుమ - నడుమ + నడుమ

బట్టబయలు - బయలు + బయలు

మొదలైనవి.

**5.4.1.10 లు-ల-న ల ప్రయోగాలు :**

ముల్లోకములు - మూడు + లోకములు

మూణ్ణాళ్ళు - మూడు + నాళ్ళు

మూడేళ్ళు - మూడు + ఏడులు. మొదలైనవి.

**5.4.1.11 వకారలోపం ప్రయోగాలు :**

**5.4.1.11.1 వకారలోపం వచ్చి దాని పూర్వవర్ణానికి దీర్ఘం వచ్చిన ప్రయోగాలు :**

పత్రికలలో చెప్పవలసిన - చెప్పాల్సిన వంటి రెండురకాల రూపాలు కనిపిస్తున్నాయి. ఇటువంటి సందర్భంలో వకారానకి లోపం, పూర్వ అచ్చుకు దీర్ఘం వచ్చిన రూపాలు, ఈ కార్యాలు జరగని రూపాలు రెండూ ఉంటాయి. పత్రికలలో వకారలోపం, పూర్వ అచ్చుకి దీర్ఘం వచ్చిన రూపాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇలాంటివి మరికొన్ని ఉదా :

| | |
|---|---|
| చేయవల్సిన - చేయాల్సిన | చెల్లించవలసిన - చెల్లించాల్సిన |
| తేల్చవలసిన - తేల్చాసిన | చూడవలసిందిగా - చూడాల్సిందిగా |
| భావించవలసిన - బావించాల్సిన | చెందవలసిన - చెందాల్సిన |
| భయపడవలసిన - భయపడాల్సిన | జరగవలసివుండగా - జరగాల్సివుండగా |
| ఆపవలసిందేనని - ఆపాల్సిందేనని | ఊపవలసి ఉంది - ఊపాల్సిఉంది |
| భావించవలసిన - భావించాల్సిన | |
| అంజేయవలసిందిగా - అందచేయాల్సిందిగా | |
| చేయించుకోవలసిన - చేయించుకోవాల్సిన | |

| | | |
|---|---|---|
| ఇవ్వాల్సిన | సరిదిద్దాల్సిన | ఆశ్రయించాల్సిన |
| ఖండించాల్సిందన్నారు | శంకించాల్సిందన్నారు | అభిశంసించాల్సింది |
| నిర్వ ర్తించాల్సిన | ప్రయాణించాల్సిన | సమర్పించాల్సిందిగా |
| సాగాల్సిన | సమర్పించాల్సిందిగా | వేటుపడాల్సిన |
| దృష్టి పెట్టాల్సిన | వ్యవహరించాల్సిన | పరిక్షించాల్సిందిగా |
| పర్యవేక్షించాల్సిన | పరిగణించాల్సింది | నియంత్రించాల్సిన |
| నిర్వహించాల్సిన | నిరీక్షించాల్సిన | ఆధునికరించాల్సిన |
| నిర్మూలించాల్సిందే | పరిశీలించాల్సిన | సిగ్గుపడాల్సిన |
| దక్కాల్సిన | పొడిగించాల్సిన | మొదలైనవి. |

**5.4.1.11.2 వకారం లోపించడం తో ఏర్పడిన ప్రయోగాలు కనిపిస్తున్నాయి. ఉదా :**

పూర్వ పదాంత అచ్చు, ఉత్తర పదాది హల్లు లోపించిన రూపాలు కనిపిస్తున్నాయి.

| | |
|---|---|
| ఈర్పేయాలని - ఈర్పివేయాలని | తొలిచేస్తోంది - తొలిచివేస్తుంది |
| గెంటేశారని - గెంటివేశారని | కన్నేసినట్టు - కన్నువేసినట్టు |
| వేలేసుకుంటున్నారు - వేలువేసుకుంటున్నారు | ఎగేసే - ఎగవేసే |

| | | |
|---|---|---|
| మార్చేసింది | వేలేసుకుంటున్నారు | తొలిచేస్తోందని |
| కొట్టొచ్చినట్లు | నవ్వొచ్చినా | ఎన్నికలొచ్చాయి |
| వార్తలొచ్చాయన్నారు | తొలిచేస్తోందని | అంచనాకొచ్చారు |
| చెపొ్పద్దంటూ | చదవొచ్చు | పాతరెయ్యాలని |
| ఏ రోగాలొస్తాయోనని | తీసుకెళ్ళి | దున్నేయడం |
| తీసుకొచ్చినట్టు | పర్లేదనుకుంటున్నారా | తెల్లారేసరికి |
| వలసొచ్చిన | మొదలైనవి. | |

**5.4.1.11.3 హ్రస్వ వకారానికి లోపం వచ్చి, దాని పూర్వ వర్ణానికి ఒత్వం వచ్చిన ప్రయోగాలు** పత్రికల్లో విరివిగా కనిపిస్తున్నాయి. అలాగే దీర్ఘ వకారం లోపించి దాని పూర్వ వర్ణానికి ఓత్వం వచ్చిన ప్రయోగాలు కనిపిస్తున్నాయి. ఉదా :

| | |
|---|---|
| తీసుకొచ్చినట్టు - తీసుకువచ్చినట్టు | వలసొచ్చిన - వలసవచ్చిన |
| జరగొచ్చు - జరగవచ్చు | కొట్టొచ్చినట్టు - కొట్టవచ్చినట్టు |
| కొట్టిపారేస్తున్నారు - కొట్టిపారవేస్తున్నారు | లాభాలొస్తున్నాయి - లాభాలువస్తున్నాయి |
| నవ్వొచ్చినా - నవ్వువచ్చినా | ఎన్నికలొచ్చాయి - ఎన్నికలువచ్చాయి |
| విమర్శలొచ్చాయి - విమర్శలువచ్చాయి | గెంటేశారు - గెంటివేశారు |
| అప్పులోళ్ళు - అప్పులవాళ్ళు | మొదలైనవి. |

**5.4.1.12 లకారంలో అచ్చులోపం కలిగి దాని పూర్వవర్ణానికి దీర్ఘం వచ్చిన ప్రయోగాలు :** లకారంలో అచ్చు లోపించి, దానికి పూర్వ వర్ణానికి దీర్ఘం వచ్చిన ప్రయోగాలు కనిపిస్తున్నాయి. అయితే ఇలాంటి సంధి జరిగిన రూపాలు ప్రయోగించిన సందర్భాల్లో సంధి జరగని రూపాలు పత్రికల్లో కనిపిస్తున్నాయి. పైన చెప్పిన సందర్భాల్లో సంధి జరిగిన రూపాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.

చెప్పుకోవలసిన - చెప్పుకోవాల్సిన

కాపాడుకోవలసిన - కాపాడుకోవాల్సిన

మాట్లాడుకోవలసిన - మాట్లాడుకోవాల్సిన

మొదలైనవి.

### 5.4.1.13 భవిష్యతర్థంలో అకార లోపం :

భవిష్యతర్థాన్ని స్ఫురించేపుడు రాసే క్రియాప్రత్యాయం 'ఏ' అంతమైతే దానికి పరంగా ఉన్న అకారం లోపించి పూర్వ రూపంలో ఉన్న 'ఏ' తోనే రూపం రాయడం జరగుతుంది. ఉదాహరణకు - ఆక్రమించుకునేందుకు - ఆక్రమించుకునే + అందుకు. ఇక్కడ 'అక్రమించుకునే' అనేదానిలోని ప్రత్యయానికి అకారం పరమైంది. ఇక్కడ పూర్వ రూపంలో ఉన్న 'ఏ' ప్రత్యయం తోనే 'ఆక్రమించుకునేందుకు' అని రూపం రాయడం జగింది. ఈ రూపాలు పత్రికలలో భవిషతర్థాన్ని సూచించేవిధంగా రాస్తున్నప్పుడు కనిపిస్తున్నాయి. ఇలాంటి రూపాలు మరికొన్ని -

ఆదుకునేందుకు - ఆదుకునే + అందుకు

చేపట్టేందుకు - చేపట్టే + అందుకు

కలుసుకునేందుకు - కలుసుకునే + అందుకు

మాట్లాడేందుకు - మాట్లాడే + అందుకు

రంగుపులిమేందుకు - రంగుపులిమే + అందుకు

తొలగించేందుకు - తొలగించే + అందుకు

అధిగమించేందుకు - అధిగమించే + అందుకు

ప్రోత్సహించేందుకు - ప్రోత్సహించే + అందుకు

ప్రస్తావించేందుకు - ప్రస్తావించే + అందుకు

విడిచిపెట్టేందుకు - విడిచిపెట్టే + అందుకు

సాధించేందుకు - సాధించే + అందుకు

పరిష్కరించేందుకు - పరిష్కరించే + అందుకు

తెరిచేప్పటికి - తెరిచే + అప్పటికి

మొదలైనవి.

### 5.4.1.14 సందేహార్థంలో నకారాగమమం :

సందేహార్థం స్ఫురించేప్పుడు 'ఓ' అంతమందుగల క్రియాప్రత్యయానికి అకారం పరమైతే నకారం ఆగమమంగా వస్తుంది. ఉదాహరణ - ఎక్కడ మునిగిందోనని - నిగిందో + అని = మునిగిందో + న్ + అని = మునిగిందోనని. ఇక్కడ 'మునిగిందో' క్రియాప్రత్యయం సందేహార్థాన్ని స్ఫురిస్తుంది. దానికి అకారం ఆదేశం కాగా 'న్' కారం ఆగమమంగావచ్చింది. ఇలాంటి రూపాలు పత్రికలలో సందేహార్థాన్ని స్ఫురించే సందర్భాల్లోనే ప్రయోగించడం కనిపిస్తుంది. ఇలాంటి రూపాలు మరికొన్ని -

ఎక్కడ ప్రయోగిస్తుందోనని - ప్రయోగిస్తుందో + అని

ఎప్పుడు వస్తాడోనని - వస్తాడో + అని

అది ఎక్కడుందోనని - ఎక్కడుందో + అని

వాడు చంపేస్తాడేమోనని - చంపేస్తాడేమో + అని

ఇక ఇవ్వనక్కరలేదేమోనని - ఇవ్వనక్కరలేదేమో + అని

మొదలైనవి.

### 5.4.2 సంస్కృత సంధులు :

పత్రికల్లో సంస్కృత సంధి జరిగిన రూపాలు కనిపిస్తున్నాయి. ఇక్కడ సవర్ణదీర్ఘసంధి, గుణసంధి జరిగిన ప్రయోగాలు విరివిగానూ, విసర్గసంధి, యణాదేశసంధి జరిగిన రూపాలు అక్కడక్కడా కనిపిస్తున్నాయి.

#### 5.4.2.1 సవర్ణదీర్ఘసంధి జరిగిన ప్రయోగాలు :

ఆదాయార్జనకు - ఆదాయ + ఆర్జన

ఆనందాతిశయంతో - ఆనంద + అతిశయంతో

| | | |
|---|---|---|
| వ్యూహాత్మకంగానే | ఇష్టానుసారంగా | ఆగ్రహావేశాలకు |
| భేదాభిప్రాయాల వల్ల | శుభారంభంగా | జనాగ్రహం |
| అవేశకావేశాలు | అత్యంతావశ్యకమైన | గౌరవాభిమానాలు |
| హాస్యాస్పదంగా | ఇష్టానుసారంగా | వర్ణనాతీతంగా |
| అమితాసక్తితో | నిత్యావసరాలన్ని | వ్యవసాయానుబంధ |
| అల్పాభివృద్ధి | నిర్వివాదాంశం | విజయావకాశాలు |
| ఆగ్రహావేశాలకు | నిషేధాజ్ఞలు | విద్యావకాశాలు |
| ఆదరాభిమానాలకు | పూజాది కార్యక్రమాలకు | విమర్శనాస్త్రాలు |
| ఆదాయార్జనకు | ప్రజాభిష్టం | విమానాశ్రయాలు |
| ఆర్థికాభివృద్ధిని | ప్రత్యేకాంధ్రకు | వేటాడేందుకు |
| ఆవేశకావేశాలకు | ప్రాణాంతకమైన | శాఖాధిపతితో |
| ఉత్తరాభిముఖంగా | బధిరాంధక | మొదలైనవి. |

**5.4.2.2 గుణసంధి జరిగిన ప్రయోగాలు :**

| | |
|---|---|
| ఆవేశోద్రకాలతో | ఆవేశ + ఉద్రేకాలతో |
| ఆయుధోత్పత్తి | ఆయుధ + ఉత్పత్తి |

| | | |
|---|---|---|
| మతోన్మాదం | మతోద్వేగం | కోపోద్రిక్తులైన |
| ప్రారంభోత్సవాలు | సాహసోపేతమైన | భావోద్వేగపరంగా |
| భాషోపాధ్యాయులకు | ఆయుధోత్పత్తిదారులకు | క్షణికోద్వేగంతో |
| గిరిజనేతరులే | జన్మదినోత్సవానికి | మతోన్మాదం |
| సాహసోపేతమైన | సాహిత్యోద్యమంలో | రాజకీయేతర శాస్త్రవేత్తలు |
| అధ్యక్షోపన్యాసం | చిత్రకళోపాధ్యాయుడుగా | క్షణికోద్రేకంలో |
| చతురోక్తులతో | చతుర్విధోపాయాలను | జాగృతోద్యమంలో |
| నూతనోత్తేజాన్ని | మహోత్కృష్ట | కార్యోన్ముఖులు |
| సర్వోన్నత న్యాయస్థానం | స్వాతంత్రోద్యమంలో | మొదలైనవి. |

**5.4.2.3 విసర్గ సంధి జరిగిన ప్రయోగాలు :**

| | |
|---|---|
| నిస్సందేహంగా | - నిస్ + సందేహంగా |
| పునరాలోచించుకోవడానికి | - పునః + ఆలోచించుకోవడానికి |

| | | |
|---|---|---|
| పునర్నియామకం | పునరుద్ధరిస్తామని | పునర్వ్యవస్థీకరణ |

| | | |
|---|---|---|
| పునర్విభజన | పునరుజ్జీవానికి | పునర్నిర్విచించుకుని |
| పునరావృతం | మనోభిష్టం | పునరేకీకరణకు |
| నిర్వివాదం | నిర్ద్వంద్వంగా | మొదలైనవి. |

**5.4.2.4 యణాదేశ సంధి జరిగిన రూపాలు :**

అత్యుత్సాహాన్ని - అతి + ఉత్సాహం

అత్యద్భుతమని - అతి + అద్భుతం

మొదలైనవి.

**5.4.3 సమాస రూపాలు :**

పత్రికల్లో సమాస రూపాలు విరివిగా కనిపిస్తున్నాయి. ఇందులో ద్వంద్వ, తత్పురుష, కర్మధారయ సమాస ప్రయోగాలు విరివిగా కనిపిస్తున్నాయి. మిగిలిన సమాస ప్రయోగాలు అక్కడక్కడ తక్కువ సంఖ్యలో కనబడుతున్నాయి.

**5.4.3.1 ద్వంద్వసమాస ప్రయోగాలు :**

| | | |
|---|---|---|
| ఆగ్రహావేశాలకు | ఆవేశకావేశాలు | గౌరవాభిమానాలు |
| ఆవేశోద్రేకాలు | ఆదరాభిమానాలకు | బధిరాంధక |
| సాధ్యాసాధ్యాలు | శ్రద్ధాసక్తులతో | సంస్కృతాంధ్రకవులను |
| ప్రశ్నోత్తరాలు | మొదలైనవి. | |

### 5.4.3.2 తత్పురుష సమాస ప్రయోగాలు :

| | | |
|---|---|---|
| ఆనందాతిశయంతో | ప్రాణాంతకమైన | యవ్వనారంభం |
| మతోద్వేగం | మతోన్మాదం | పరోపకారప్రియులు |
| సంస్కారోత్తముడు | కార్యోన్ముఖులు | మనోభిష్టం |
| ఉద్యోగావకాశాలు | సంస్థానాభివృద్ధి | ఆదాయార్జనకు |
| సమాజాభివృద్ధి | విద్యావకాశాలు | విమానాశ్రయాలు |
| విమర్శనాస్త్రాలు | దైవదర్శనార్థం | విజయావకాశాలు |
| సాహిత్యోద్యమంలో | చిత్రకళోపాధ్యాయుడు | నిరసనోద్యమానికి |
| జాగృతోద్యమంలో | స్వాతంత్రోద్యమంలో | ప్రారంభోత్సవాలు |
| దైవదర్శనార్థం | ఆదాయార్జనకు | సార్వభౌమాధికారం |
| నిషేధాజ్ఞలు | అధ్యోక్షోపన్యాసం | మంత్రోచ్చరణ |
| ప్రతీకారేచ్ఛతో | మనోభిష్టం | మొదలైనవి. |

### 5.4.3.3 కర్మధారయ సమాస ప్రయోగాలు :

| | | |
|---|---|---|
| పరమానందం | హరితాంధ్రప్రదేశ్ | అవినీతి దాహం |
| శిష్టభాష | యువరాణి | మహా యజ్ఞం |
| లేఖాస్త్రం | ప్రత్యేకాంధ్ర | ఆంధ్రకేసరి |
| ఈడుజోడయిన | రోశయ్యామాత్యులు | భాగ్యనగరం |
| శీతోష్ణం | అన్నపానాలైన | శ్రద్ధాసక్తులతో |

మొదలైనవి.

## 5.5 మండలికాలు :

పత్రికలలో అక్కడక్కడ మాండలిక పదాలు ప్రధాన పేజిలలో కూడా కనిపిస్తున్నాయి. కిందవి ఉదాహరణలు.

| | | |
|---|---|---|
| లొల్లి | అన్నితోవ్వలల్ల | అయ్యింద్రు |
| మీదికెల్లి | నడ్మిట్ల | గొంచబోయి |
| ఇయ్యబట్కెనె | దుంకబట్టింద్రు | మా తాన్కి |
| గునపాలు | ఉండబట్టినాయి | మల్లగుల్లాలు |
| పల్లీలు | అసుంటోల్లు | అమ్మయులుండారు |
| గూసుండు | ఇమానం | కంగాళి |
| కర్సయినయి | సక్కగా | దొర్కింది |
| బాసను | ఊర్లల్లో | డరస్సులను |
| ఎల్లడైంది | ఏసుకుని | గెంతులేస్తు |
| ఇషయం | ఇను (విను) | సూడాలా .. |
| సెప్పే | సెప్పింది | సూస్తే |
| సూసినట్టు లేదు | వెల్లితే | గెల్సిండు |
| ఇసయం | మొదలైనవి. | |

## 5.6 నానుడి / జాతీయం / సామెత :

పత్రికల్లో నానుడి/జాతీయం/ సామెత ప్రయోగాలు విరివిగా కనిపిస్తున్నాయి. కింద ఇచ్చిన ఉదాహరణలు గమనించవచ్చు.

| | |
|---|---|
| చెంపపెట్టు | చెప్పుచేతల్లో |
| చెయ్యిచారు | నిప్పులు చెరిగారు |
| అష్టకష్టాలు పడి | అరణ్యరోదనగానే |
| ఇష్టాగోష్టిగా | ముంజేతి కంకణంలా |
| నీలాపనిందలు | చరమగీతం |
| రెండునాల్కల ధోరణి | తిలోదకాలిచ్చారని |
| తోసిరాజంటూ | దుంపనాశనం |
| చుక్కెదురైంది | దుమ్మెత్తిపోసుకోవడం |
| చిల్లిగవ్వకూడా లేదు | చాపకింద నీరులా |
| కారుచౌకన | ధరలు చుక్కలంటుతున్నాయి |
| గంపెడంత ఆశతో | గోరుచుట్టుపై రోకటిపోటు |
| కూటికొరకే కోటి విద్యలు | కంటిగింపుగా |
| కంటితుడుపు చర్యలు | మేకతోలు కప్పిన |
| నీళ్ళు నమిలారు | పొట్టపోసుకుంటోంది |
| పిల్లిమొగ్గలు | అడకత్తెరలో పోక చెక్కలా |
| తల ప్రాణం తోకకొచ్చినట్టు | చేతిచమురు వదిలింది |
| చేతివాటాలు | ఎచ్చుకోళ్ళకు |

ఏకరవు పెట్టడం

ధర నింగినంటింది

సన్నాయి నొక్కులు

నిమ్మకు నీరెత్తినట్టు

పెద్దపీట వేశారు

వేలం వెర్రిగా

తనకు మాలిన బేరం

దోబూచులాడుతోంది

అతివృష్టి అనావృష్టి

జనకంటక పనులు

నత్తనడక

నివురుగప్పిన నిప్పు

పావులు కదుపుతోంది

పీట ముడులు

రెండికి చెడ్డ రేవడిగా

వితండవాదం

తప్పుల తడకగా

శఠగోపం పెట్టాడు

కైంకర్యం చేశారు

తాంబూలమిచ్చారు తన్నుకు చావండి

మసిపూసి మారేడుకాయ చేస్తున్నారు

కొండనాలికకు మందేస్తే ఉన్న నాలికఊడినట్టు

అడుగులకు మడుగులొత్తుతున్నారు

మంట నషాళానికెక్కుతున్నది

మొదలైనవి.

### 5.7 జంట పదాలు :

పత్రికల్లో జంటపదాలు విరివిగా కనిపిస్తున్నాయి. ఈ కింది ఉదాహరణలు గమనించవచ్చు.

| | | |
|---|---|---|
| తాడోపేడో | వేళాపాళా | వెన్నూదన్నూ |
| తిండీతిప్పలు | అతీలేదు గతీలేదు | అపోసపో్ప |
| కాస్తోకూస్తో | బేరసారాలు | కరువుకాటకాలను |
| ఉలకూ పలుకూ | ఉప్పు నిప్పుగా | మొదలైనవి. |

### 5.8 జనవ్యవహారంలో చాలా తక్కువగా, పత్రికల్లో విరివిగా కనిపించే ప్రయోగాలు:

ఈ విభాగంలో సంధి ప్రయోగాలు, సమాస ప్రయోగాలతోపాటుగా, ఇక్కడ పేర్కొన్న ప్రయోగాలు సామాన్యుల వ్యవహారంలో చాల తక్కువగా కనిపిస్తాయి. కానీ విద్యావంతుల వాడుకలోను, సమావేశాలలోను, వేదికల మీద మాట్లాడేప్పుడు, ప్రత్యేక సందర్భాల్లోను తెలుస్తుంది. ఇక్కడ ఇస్తున్న ఉదాహరణలు సంఖ్య కోసం కాకుండ ఎక్కువగా కనిపిస్తున్నాయి అని చెప్పాడానికి మాత్రమే పేర్కొనడమైంది.

| | | |
|---|---|---|
| దుయ్యబట్టారు | దురాగతాలకు | అప్రమత్తంగా |
| బాహాటంగా | బాహాబాహీకి | బహుముఖ |
| బాలసింగం | మా హాయంలో | హృద్రోగంతో |
| హుటాహుటినా | ఇతిమిద్ధంగా | కాలనాళికలో |
| కబంధహస్తల్లో | పారదర్శకంగా | ప్రాతిపదికపై |

| | | |
|---|---|---|
| ప్రబలాయి | ప్రపంచీకరణ | ప్రవీణులు |
| స్వయం ప్రతిపత్తి | ప్రోదిచేసి | సైద్ధాంతిక |
| సూత్రప్రాయంగా | సంధానకర్తలంమంటూ | సహేతుకంగా |
| సలిపినను | స్వావలంబనకు | ఉత్తీర్ణులై |
| ఉదంతం | వెల్లివిరియడానికి | వెలువరించేంత |
| వెనుకంజలో | ప్రణమిల్లడానికి | విపణిలో |
| సమాయత్తమవుతున్నాయి | విక్రయించడానికి | విరమింపజేస్తున్నారు |
| ఈ తరుణంలో | తదనుగుణంగా | ఇతోధికంగా |
| దేదిప్యమానంగా | యువతలో | ఆర్థికమండళ్లు |
| అచ్చెరువొందె | ఇనుమడించింది | ఏతావాతా |
| దూరాభారం | పటాపంచలు | ఉటంకించడం |
| జాగురుకతతో | జాగృతం చేశాయి | పైరవీలు |
| మన్ననలున్నవారిని | నిలువరించిందని | ఇరు కూటములు |
| ఒనగూరుతుంది | మౌలికసదుపాయాలు | పెల్లుబికింది |
| పొటమరించడం | ప్రబలాయి | ప్రచురణకు |
| ప్రజాకంటకులైన | దృక్పథం | వాపోతుంటారు |
| ఉక్కు బావుటా | వెచ్చించడమంటే | ఆందోళనాగ్రస్థం |
| ఆశ్రీతవర్గాలు | ఆచరణాత్మకంగా | ఆగమశాస్త్రవేత్తలు |
| ఆనందాతిశయంతో | ఆపద్ధర్మ | ఆర్థికవ్యవస్థలలో |
| ఆవిర్భావంతో | ఆత్మార్పణంతో | భేషజాలకు |
| భోగట్ట (సమాచారం) | భోక్తలను | ఔత్సాహికులు |

| | | |
|---|---|---|
| అణువిద్యుత్కర్మాగారాలు | ఊర్థ్వగతిని | అభిశంసించాల్సింది |
| అభిలషణీయం | అభివృద్ధి పథంలో | ఫలితాలు |
| అణ్వస్త్ర సామార్థ్యాన్ని | అధిష్టానానికి | అక్రమార్కులు |
| అమాత్యులందరూ | అనివార్యమైతే | అనుచితంగా |
| అన్వేషిస్తోంది | అన్యాక్రాంతం | అప్రజాస్వామికంగా |
| అసందిగ్ధంగా | అస్వస్థతకు | అస్తిత్వంలోనూ |
| అవాంఛనీయ సంఘటనలు | అవలోకించుకోడం | బృహత్తర పథకం |
| డోలాయమానంలో | గ్రైర్హాజరైతే | హర్షం వ్యక్తంచేశారు |
| హర్షణీయం | ఇనుమడించింది | ఇతోధికంగా |
| క్రీయాశీలకంగా | క్రయ విక్రయాలు | క్రోడికరించి |
| లబ్ధి అందక | లోపభూయిష్టంగా | మంత్రముగ్దణ్ణి |
| మహా లఘు దర్శనం | మృత్యువాత | మృదుభాషిగా |
| నైతికతాస్థైర్యం | నిశ్చయాత్మకంగా | ఈ నేపథ్యంలో |
| నిష్క్రియాపరత్వానికే | నిష్ప్రయోజనమే | నిర్హేతుకంగా |
| నిర్వాసితుల్ని | నిర్వీర్యం | నియంతృత్వం |
| న్యూనపరుస్తూ | పారదర్శికంగా | పరమ జుగుప్సాకరమైనది |
| పరిఢవిల్లుతుందన్నారు | పరివాహక ప్రాంత్రం | పెను సంక్షోభం |
| ప్రాతిపదికపై | ప్రగతిశీల చింతన | ప్రలోభాలకు |
| ప్రతీతి | ప్రేరేపిత | పునరుద్ఘాటించింది |
| పునర్విభజన | సంప్రాప్తిస్తాయనే | సహేతుకంగా |
| సమాయత్తమవుతున్నారు | సమీకృతమవుతున్నాయి | సమగ్ర కార్యాచరణే |

| | | |
|---|---|---|
| సమస్యాత్మకంగా | సమ్మిళిత | సమున్నతుడు |
| సన్నిహిత సంబంధాలు | సత్సంకల్పానికి | స్మృతి పథంల్ |
| సుహృద్భావంగా | ఉల్లంఘించారు | ఉద్వాసనకు |
| వాక్చతురుడు | వజ్ర సంకల్పుడైన | వక్రభాష్యం |
| వన్య ప్రాణికే | వర్షాభావ పరిస్థితులు | వర్తింప చేయాలని |
| విఫలమైనందుకు | వికేంద్రీకరణకు | విరాజిల్లుతున్న |
| వివరణాత్మకంగా | వాఖ్యానించింది | దిగ్బంధనానికి |
| దిగ్భ్రాంతి | దృఢసంకల్పంతో | దృష్టాంతాలున్నాయి |
| దృక్కోణం నుంచి | ద్రవ్యోల్బణం | దుష్ప్రచారాన్ని |
| దుర్భరమైంది | ద్వైవార్షిక | హంస తూలికలు |
| ఆమోదయోగ్యం | ఆపాదిస్తూ | అప మార్గాలను |
| ఆర్తిగా | ఆవశ్యకతను | భావసారూప్యత |
| భంగపాటు | భవితవ్యాన్ని | ఝుళిపించడంతో |
| శాసనసభాపక్షం | శరాఘతం | శరవేగంగా |
| శ్రేయస్కరం | ధ్వజమెత్తారు | అభేదంగా |
| అభ్యర్థిస్తున్నారు | అణువిద్యుత్ | అశాస్త్రీయంగా |
| అధైర్యపడలేదు | శోచనీయం | అన్వయిస్తున్నారు |
| అన్యాపదేశంగా | అపజయాలు | అప్రతిష్టపాలు |
| అసమ్మతిని | అవలంభించేట్లు | అవిభాజ్య కవలలు |
| బహిష్కృత | బృహత్తర | చతుర్భుజి |
| చిత్తస్థైర్యం | చిద్విలాసంగానే | ఎదుర్కొంటున్నది |

| | | |
|---|---|---|
| గమనార్హం | హింసాకాండను | "జగ'న్మోహనంగా |
| "జగ'న్నామ స్మరణ | జగద్విత్మే | జనసర్మర్ధం |
| కార్యదక్షతకు | క్షేత్రస్థాయిలో | కంటకులయ్యారని |
| కేంద్రీకరించి | కిం కర్తవ్యం! | కృశింపచేస్తుండడంతో |
| క్రోడీకరిస్తూ | కుయుక్తులతో | లాభదాయకమని |
| లౌకికవాదులు | ముదావహామని | నేతృత్వంలో |
| నిష్ణాతులైనందున | నిష్పాక్షికంగా | నిష్పక్షపాతంగా |
| నిగ్రహించగలిగారు | నిక్షేపరాయుళ్లకు | నిక్షిప్తం |
| నిరాడంబరం | నిర్ధేశమైనప్పుడు | నిరసిస్తూ |
| నిరవధికంగా | నిరోధకుల్లారా ! | నిర్వివివాదాంశం |
| నిస్ప్రృహాతో | నిస్సహాయతను | నియమావళి |
| అన్ని పార్శ్వాలను | పారిశ్రామికీకరణ | ప్రాతినిధ్యం |
| పాత్రికేయులకు | పరవశులవుతారు | పరిఢవిల్లుతుంది |
| పరిణమించగలదు | పర్వాన్ని | పర్యావరణం |
| పదవీ విరమణ | ప్రాపకం | ప్రభలింది |
| ప్రణాళికలో | ప్రహసనములు | క్రమబద్ధీకరించాలంటూ |
| ప్రస్ఫుటమవుతోందని | ప్రవర్తనానియమావళి | ప్రతిఘటిస్తుందని |
| ప్రతిబింబించారు | ప్రతిస్పందించారు | ప్రత్యామ్నాయంగా |
| పురస్కరించుకుని | పురోగమిస్తున్నమన్నారు | సభాస్థలి |
| సంభాషణల్లో | సంఘటితంగా | సంచలనాత్మక |
| సంకీర్ణ | సంక్షోభాన్ని | సంకల్పంతో |

| | | |
|---|---|---|
| సహజీవనం | సమీక్షా సమావేశంలో | సమన్వయంతో |
| సమతౌల్యానికి | సముచితం | సమృద్ధిగా |
| సన్నద్ధమవుతోంది | సత్ఫలితాన్ని | సత్సంకల్పాలకు |
| సయోధ్యకుదిర్చిన | సుముఖత | స్వీయాత్మ |
| స్వచ్ఛందంగా | స్వల్పకాలిక | స్వపరిపాలన |
| ఉల్లంఘిస్తోంది | ఉత్కంఠతతో | ఉపద్రవం |
| ఉత్పాదకతతో | ఉత్పన్నమైతే | ఉత్తుంగపరుస్తుంది |
| ఉద్వాసన | ఉద్రిక్తత | వాంగ్మూలాలను |
| నొక్కి వక్కాణించారు | వెచ్చిస్తున్నాయి | విశ్లేషిస్తున్నారు |
| విశ్వసించబోరని | విస్మయపరుస్తోంది | విస్పష్టంగా |
| వివాదగ్రస్థం | వ్యూహాత్మకం | వ్యూహరచనలో |
| ఆవిష్కృతం | ఖేదాన్ని | ఆచ్ఛాదనాలను |
| భాగస్వామ్యం | ఠలాయించాయి | అధికారపీఠం |
| అధికరణ | అధినాయకురాలు | అనూహ్యంగా |
| అనిశ్చితి | అన్యాక్రాంతమయ్యాయనటం | అర్థశతాబ్దం |
| అత్యయిక | బధిరాంధక | గుహోపకరణాలు |
| జగద్వితం | జలదిగ్భంధంలో | జన బాహుళ్యం పైన |
| మోదాన్ని | మృత్యుక్రీడలాంటిది | మృగ్యమయ్యాయి |
| నామమాత్రావశిష్టంగా | నిష్ప్రయోజకత్వం | నిష్క్రియాపర్వతానికి |
| నిరర్థకమే | నిర్వీణ్ణుల్ని | ప్రశ్నార్థకం |
| ప్రచ్ఛన్నయుద్ధానికి | ప్రకరణను | ప్రతిష్టంభనను |

| | | |
|---|---|---|
| పునఃప్రారంభిస్తే | పునరావృతం | పునరుజ్జీవింపజేసే |
| పునరుద్ఘాటించాయి | పునర్వ్యవస్థీకరించడం | పురిగొల్పేలా |
| పురుషార్థాల్లో | సహేతుకమైన | సమతౌల్యాన్ని |
| సర్వామోదం | సత్ఫలితాలిస్తాయి | సుందరీకరణ |
| సుస్పష్టం | స్వపక్షీయుడేనని | ఉపకార వేతనాలు |
| ఉపసంహరించుకోవాలి | ఉత్పన్నమవుతాయో | ఉద్యుక్తుడయ్యాడు |
| వీరభోజ్యమైన | వంధ్యురాలైన | వన్నెలీనుతుందన్న |
| వర్షిస్తేనో | విఫలయత్నం | విద్యుద్ఘాతం |
| దుర్భరమైనదే | దుర్మరణం | యంత్రాంగాలను |
| నగర శివారు | నమూనాలో | ఈ నెపంతో |
| పెల్లుబికిన | పెక్కు సార్లు | ప్రాపకం |
| సముద్రతలం | వాటిల్లినట్లు | ఉత్తుంగ పరుస్తుంది |
| వెలిబుచ్చారు | వెసులుబాటు | విలసిల్లుతుంది |
| విపులీకరించినట్లు | విదితమే | తాబేదారులు |
| తలపోస్తున్నారు | తటపటాయిస్తున్నారు | దోహదపడేదిగా |
| ఈ దరిమిలా | అనువర్తిత రసాయనశాస్త్రం | అయాచిత |
| ఏ మూలకం | గల్లంతయింది | జనబాహుళ్యం |
| ఒడంబడికలో | ఒక్క వుదుటున | ఒనగూడాలంటూ |
| పీచమణచడానికి | పంథాలో | రక్తసిక్తమైంది |
| ప్రహసనములు | మొదలైనవి. | |

5.9 వాక్యం :

"వాక్యము నా యోగ్యతాకాంక్షా సహితం బగునర్థముగల యాసక్తి యుక్తపదసముదాయంబు" (సీతారామాచార్యులు బహుజనపల్లి, 1977 :9.1) అని ప్రౌఢ వ్యాకర్త సూత్రం ద్వారా పేర్కొన్నారు. "అంటే యోగ్యత, ఆకాంక్ష కలిగిన అర్థముగల ఆసత్తి కూడిన శబ్దముల సమూహం వాక్యమని అర్థం." (వేంకటేశ్వరులు వారణాసి, 1977 :9.1)

'ఇక్కడ యోగ్యత అంటే పదములకు అర్థం విషయంలో ఒకదానితో ఒకటి సంబంధం ఉండటం. ఉదా - నిప్పులతో తడుపుచున్నాడు. ఇక్కడ వాక్యం బాగానే ఉంది కానీ అర్థం విషయంలో ఒకదానితో ఒకదానికి పరస్పర సంబంధం లేదు. నిప్పు కాల్చడానికి ఉపయోగిస్తారు, తడపడానికి నీరు ఉపయోగిస్తారు అందుకనే ఈ వాక్యంలో యోగ్యత లేదు. ఇక ఆకాంక్ష అంటే ఒక పదము చదవగానే తర్వాత పదం యొక్క అర్థంపై ఆధారపడి ఉండుట. ఉదా - 'గోవు గుఱ్ఱము' దీనిలో ఆకాంక్ష లేదు. 'అది గుఱ్ఱము' అంటే ఏది అనే ప్రశ్నకు ఆకాంక్ష తీరుతుంది. ఆసత్తి అంటే పదముల చేరిక. ఉదహరణకు ఈరోజు 'దేవదత్తుడు - ' అని చెప్పి, తర్వాత రోజు 'పోవుచున్నాడు' అని అంటే అర్థం బోధపడదు. పరస్పర సంబంధం గల పదములు రెండు ఒకచోట రాస్తేనే ఆసత్తి ఉంటుంది. దేవదత్తుడు పోవుచున్నాడు అని రాయాలి.' (వేంకటేశ్వరులు వారణాసి, 1977 : 9. 2) ఈ విధంగా వాక్యానికి యోగ్యత, ఆకాంక్ష, ఆసత్తి ఉండాలి అని ప్రౌఢవ్యాకర్త పేర్కన్నారు.

తెలుగు వాక్యం గురించి చేకూరి రామారావుగారు సామాన్య, సంశ్లిష్ట, సంయుక్త వాక్యాలుగా విభజించి వివరించారు. "1. సామాన్య వాక్యం - ఇవి రెండు విధాలు. ఒకటి క్రియాసహిత, రెండవది క్రియారహిత వాక్యాలు. 2. సంయుక్త వాక్యం - ఒక వాక్యంతో మరొక వాక్యాన్ని చేరిస్తే సంయుక్త వాక్యం ఏర్పడుతుంది. 3. సంశ్లిష్ట వాక్యం - ఒక వాక్యంలో నిర్దిష్టస్థానంలో మరొక వాక్యాన్ని చేరిస్తే సంశ్లిష్ట వాక్యం ఏర్పడుతుంది." (రామారావు చేకూరి, 2002:1)

పరిశోధనలో భాగంగా పత్రికల నుంచి సేకరించిన వాక్యాలు పరిశీలిస్తే, పైన తెలిపిన విభాగాలు కాకుండా 1. దీర్ఘ వాక్యాలు, 2. సంశ్లిష్ట వాక్యాలు కనిపిస్తున్నాయి.

### 5.9.1 దీర్ఘ వాక్యాలు :

దీర్ఘవాక్యాలు అంటే మూడు అంతకంటే ఎక్కువ సంయుక్త వాక్యాలు రాసిన వాటిని దీర్ఘవాక్యలుగా పరిగణించడమైంది. పత్రికల్లో ఇలాంటి దీర్ఘవాక్యాలు అక్కడక్కడ కనిపిస్తున్నాయి. ఉదాహరణలు -

1. *ఇవేం పట్టకుండా ప్రశ్నించిన ధిక్కారాన్ని తుడిచిపెట్టే వైఖరితో అమెరికా సారథి జార్జిబుష్ కక్షగట్టి ఇరాక్ దురాక్రమణకు దిగి, సద్దాంను పట్టి బంధించి ఏకపక్ష విచారణతో ఉరికొయ్యకు వేలాడదీసి ఉసురు తీయడం అగ్రరాజ్య ప్రజాస్వామిక చట్టాల లెక్క ప్రకారం సబబేమోకానీ అసలైన ప్రజాస్వామ్య స్ఫూర్తి రీత్యా మాత్రం మహా ఘోరమని శనివారం ప్రపంచమంతటా వెల్లువెత్తిన నిరసనలు తేల్చిచెప్పాయి.* (వార్త, 31/12/2006, ఆదివారం) (చూ. అ. పు. సం. 116)

పైన ఇచ్చిన ఉదాహరణ ఎనిమిది వాక్యాలుగా రాయవచ్చు. లేదా కామాలు ( , ) పెట్టి రాస్తే పాఠకుడు ఇబ్బంది లేకుండా చదవగలుగుతాడు. 'ఇవేం పట్టకుండా, ప్రశ్నించిన ధిక్కారాన్ని తుడిచిపెట్టే వైఖరితో అమెరికా సారథి జార్జిబుష్ కక్షగట్టి, ఇరాక్ దురాక్రమణకు దిగి, సద్దాంను పట్టి బంధించి, ఏకపక్ష విచారణతో ఉరికొయ్యకు వేలాడదీసి ఉసురు తీయడం, అగ్రరాజ్య ప్రజాస్వామిక చట్టాల లెక్క ప్రకారం సబబేమోకానీ, అసలైన ప్రజాస్వామ్య స్ఫూర్తి రీత్యా మాత్రం మహా ఘోరమని, శనివారం ప్రపంచమంతటా వెల్లువెత్తిన నిరసనలు తేల్చిచెప్పాయి'.

2. *తెలంగాణ సెంటిమెంట్ బలపడుతున్న నేపథ్యంలో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు విషయంలో పార్టీ అధిష్ఠానం సత్వరమే ఏదోఒక తుదినిర్ణయం తీసుకోవాలని కోరుతూ శనివారం గాంధీభవన్‌లో మూడున్నర గంటలపాటువాడిగా వేడిగా సాగిన తెలంగాణ ప్రాంతీయ కాంగ్రెస్ సమన్వయ కమిటీ (టిఆర్‌సిసి) సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.* (వార్త, 31/12/2006, ఆదివారం)

ఇక్కడ ఇచ్చిన ఉదాహరణల అయిదు వాక్యాల్లో రాయవచ్చు. లేదా కామాలు ( , ) పెట్టి రాయాలి. ఈ వాక్యాన్ని క్రింది విధంగా రాస్తే కొంత మేలు జరుగుతుంది. 'తెలంగాణ సెంటిమెంట్ బలపడుతున్న నేపథ్యంలో, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు విషయంలో, పార్టీ అధిష్ఠానం సత్వరమే ఏదోఒక తుదినిర్ణయం తీసుకోవాలని కోరుతూ, శనివారం గాంధీభవన్‌లో మూడున్నర గంటలపాటువాడిగా, వేడిగా సాగిన తెలంగాణ ప్రాంతీయ కాంగ్రెస్ సమన్వయ కమిటీ (టిఆర్‌సిసి) సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.'

3. *భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) శాస్త్రజ్ఞులు రెట్టించిన ఉత్సాహంతో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రూపొందించి మొట్టమొదటి సారిగా ఒకేసారి నాలుగు ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు ఉపయోగించిన పిఎస్ఎల్వి సి7 విజయవంతమై మరోసారి భారత ఘనకీర్తిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పింది.* (ఆంధ్రప్రభ, 11/1/2007, గురువారం) (చూ. అ. పు. సం. 169)

ఇక్కడ ఇచ్చిన దీర్ఘవాక్యాన్ని ఈ కింది విధంగా కామాలు (,) పెట్టి రాయవచ్చు.' భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) శాస్త్రజ్ఞులు రెట్టించిన ఉత్సాహంతో, ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రూపొందించి, మొట్టమొదటి సారిగా ఒకేసారి నాలుగు ఉపగ్రహాలను, కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు ఉపయోగించిన పిఎస్ఎల్వి సి7 విజయవంతమై, మరోసారి భారత ఘనకీర్తిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పింది.'

4. *ఎంతో ఉత్కంఠతో బుధవారం ఉదయం 9 గంటల 23* నిముషాలకు *ప్రయోగింపబడిన, పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ పియస్ఎల్వి(ధృవీ కక్ష్య ఉపగ్రహ వాహక రకెట్) జయప్రదంగా నాలుగు ఉపగ్రహాలను (మన దేశానికి చెందిన కార్టోశాట్2 అంతరిక్షం నుండి తిరిగి భూమిని చేరే క్యాప్స్యూల్1 ఇండోనేషియాకు చెంచిన లపాన్టబ్ శాట్ మరియూ అర్జెంటీనాకు చెంచిన పేహ్యూంశాట్1) సూర్యానువర్తన ధృవ కక్ష్యలోకి ప్రవేశపెట్టింది.* (ఆంధ్రప్రభ, 11/1/2007, గురువారం)

ఇక్కడ ఇచ్చిన దీర్ఘవాక్యాన్ని ఈ కింది విధంగా కామాలు (,) పెట్టి రాయవచ్చు. 'ఎంతో ఉత్కంఠతో బుధవారం ఉదయం 9 గంటల 23 నిముషాలకు ప్రయోగింపబడిన, పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ పియస్ఎల్వి(ధృవీ కక్ష్య ఉపగ్రహ వాహక రకెట్), జయప్రదంగా నాలుగు ఉపగ్రహాలను (మన దేశానికి చెందిన కార్టోశాట్2, అంతరిక్షం నుండి తిరిగి భూమిని చేరే క్యాప్స్యూల్1, ఇండోనేషియాకు చెంచిన లపాన్టబ్ శాట్ మరియూ అర్జెంటీనాకు చెంచిన పేహ్యూంశాట్1), సూర్యానువర్తన ధృవ కక్ష్యలోకి ప్రవేశపెట్టింది.'

5. *అదే సమయంలో ప్రజల మాతృభాష అయిన తెలుగు ప్రాశస్త్యాన్ని ప్రాధాన్యాన్నీ గుర్తించి గౌరవించి పదవ తరగతి వరకూ ఏ భాషలో అయితే విద్యార్థి చదువు కొనసాగిస్తున్నాడో అదే తెలుగును ఇంటర్మీడియట్లో ఒక అంశంగా (గ్రూపు అంశాలు మినహాయించితే) మాతృభాషగా కొనాగాలని ఆయన స్పష్టంచేశారు.* (ఆంధ్రప్రభ, 11/1/2007, గురువారం)

ఇక్కడ ఇచ్చిన దీర్ఘవాక్యాన్ని ఈ కింది విధంగా కామాలు (,) పెట్టి రాయవచ్చు. 'అదే సమయంలో ప్రజల మాతృభాష అయిన తెలుగు ప్రాశస్త్యాన్ని, ప్రాధాన్యాన్నీ గుర్తించి గౌరవించి, పదవ తరగతి వరకూ ఏ భాషలో అయితే విద్యార్థి చదువు కొనసాగిస్తున్నాడో, అదే తెలుగును ఇంటర్మీడియట్లో ఒక అంశంగా (గ్రూపు అంశాలు మినహాయించితే), మాతృభాషగా కొనాగాలని ఆయన స్పష్టంచేశారు.'

6. అధికార భాషా సంఘం తన పరిధిని అతిక్రమిస్తున్నదని కొందరు పెద్దలు బాధపడటం పొరపాటనీ తాము చేస్తున్నది తెలుగు భాష ప్రయోజనం దృష్ట్యా పరిధిని విస్తరించడమని అధికార భాషా సంఘం అధ్యక్షుడు ఎబికె ప్రసాద్ స్పష్టం చేశారు. (ఆంధ్రప్రభ, 11/1/2007, గురువారం)

ఇక్కడ ఇచ్చిన దీర్ఘవాక్యాన్ని ఈ కింది విధంగా కామాలు (,) పెట్టి రాయవచ్చు. 'అధికార భాషా సంఘం తన పరిధిని అతిక్రమిస్తున్నదని కొందరు పెద్దలు బాధపడటం పొరపాటనీ, తాము చేస్తున్నది తెలుగు భాష ప్రయోజనం దృష్ట్యా, పరిధిని విస్తరించడమని అధికార భాషా సంఘం అధ్యక్షుడు ఎబికె ప్రసాద్ స్పష్టం చేశారు.'

7. అంతే కాకుండా ఇప్పటి వరకూ మార్గదర్శి ఫైనాన్షియర్స్ ద్వారా సేకరించిన పెట్టుబడులు ప్రతి నెలా కాలపరిమితి ముగిసే డిపాజిట్ల వివరాలు జిపాజిట్‌దారుల వివరాలు, ఇంకా ముగియని డిపాజిట్ల కాలపరిమితి తదితర వివరాలను కూడా పంపాలని ఆర్‌బిఐ ఆ లేఖలో పేర్కొన్నట్లు తెలిసింది. (ఆంధ్రజ్యోతి, 9/12/2006, శనివారం)

ఇక్కడ ఇచ్చిన దీర్ఘవాక్యాన్ని ఈ కింది విధంగా కామాలు (,) పెట్టి రాయవచ్చు. 'అంతే కాకుండా ఇప్పటి వరకూ మార్గదర్శి ఫైనాన్షియర్స్ ద్వారా సేకరించిన పెట్టుబడులు, ప్రతి నెలా కాలపరిమితి ముగిసే డిపాజిట్ల వివరాలు, జిపాజిట్‌దారుల వివరాలు, ఇంకా ముగియని డిపాజిట్ల కాలపరిమితి తదితర వివరాలను కూడా పంపాలని, ఆర్‌బిఐ ఆ లేఖలో పేర్కొన్నట్లు తెలిసింది.'

8. *ఇలా జరగడం వల్లనే వ్యత్యాసం చోటు చేసుకున్నదన్న అభిప్రాయం అధికారుల్లో కలుగుతున్నా అతి స్వల్ప మెజారిటీతోనే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గట్టెక్కడం ఆదరాబాదరగా కలెక్టర్ గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని మంజూరు చేయడంతో అనుమానాలు మరింత బలపడుతున్నాయి.* (ఆంధ్రజ్యోతి, 9/12/2006, శనివారం)

ఇక్కడ ఇచ్చిన దీర్ఘవాక్యాన్ని ఈ కింది విధంగా కామాలు (,) పెట్టి రాయవచ్చు. 'ఇలా జరగడం వల్లనే వ్యత్యాసం చోటు చేసుకున్నదన్న అభిప్రాయం అధికారుల్లో కలుగుతున్నా, అతి స్వల్ప మెజారిటీతోనే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గట్టెక్కడం, ఆదరాబాదరగా కలెక్టర్ గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని మంజూరు చేయడంతో, అనుమానాలు మరింత బలపడుతున్నాయి.'

9. *మరో పక్క నిషేధాజ్ఞలను ధిక్కరించి, టాటా మోటార్స్ కారు ప్రాజెక్టు తలపెట్టిన సింగూర్‌కు వెడుతున్న సిపిఐ-ఎంఎల్(లిబరేషన్) వర్గం ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య నేతృత్వంలోని బృదంపై సేవ్‌రాపూలీ వద్ద పోలీసులు లాఠీ చార్జి జరిపారు.* (ఆంధ్రజ్యోతి, 9/12/2006, శనివారం)

ఇక్కడ ఇచ్చిన దీర్ఘవాక్యాన్ని ఈ కింది విధంగా కామాలు (,) పెట్టి రాయవచ్చు. మరో పక్క నిషేధాజ్ఞలను ధిక్కరించి, టాటా మోటార్స్ కారు ప్రాజెక్టు తలపెట్టిన సింగూర్‌కు వెడుతున్న, సిపిఐ-ఎంఎల్(లిబరేషన్) వర్గం ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య నేతృత్వంలోని బృదంపై, సేవ్‌రాపూలీ వద్ద పోలీసులు లాఠీ చార్జి జరిపారు.' మొదలైనవి.

పైన తెలిపిన ఉదాహరణల విషయంలో పరిశోధనకు తీసుకున్న నాలుగు పత్రికలలో వార్త, ఆంధ్రజ్యోతి, ఆంధ్రప్రభ మాత్రమే ఈ రకమైన దీర్ఘవాక్యాలు కనిపించాయి. ఒక్క ఈనాడు పత్రికలో ఇలాంటి దీర్ఘవాక్యాలు కనింపిచలేదు. అయితే ఈ పత్రికలు దామాషా పద్ధతిలో తీసుకోడం జరిగింది కాబట్టి ఈ రకమైన వాక్యాలు ఈనాడు పత్రికలో అతితక్కువగానూ, మిగిలిన మూడు పత్రికలలో అక్కడక్కడ కనిపిస్తున్నాయని నిర్ధారించడమైంది.

### 5.9.2 సంశ్లిష్ట వాక్యాలు :

పత్రికల్లో సంయుక్త వాక్యాలు, సంశ్లిష్ట వాక్యాలు రెండూ కలిపి రాసిన వాక్యాలు కనిపిస్తున్నాయి. ఇలాంటి వాక్యాలు పత్రికల్లో కనిపస్తున్నాయి. ఉదా -

1. *రాష్ట్రంలో కరెంటు వినియోగం భారీగా పెరిగిందని ఇలాంటి తరుణంలో కొన్ని సమస్యలు వచ్చిన మాట వాస్తవమేనని కానీ ప్రస్తుతం పరిస్థితి చక్కబడిందనేది సమీక్షలో స్పష్టం అవుతోందని అన్నారు.* (వార్త, 31/12/2006, ఆదివారం)

పైన ఇచ్చిన ఉదాహరణలో 'రాష్ట్రంలో కరెంటు వినియోగం భారీగా పెరిగిందని, ఇలాంటి తరుణంలో కొన్ని సమస్యలు వచ్చిన మాట వాస్తవమేనని' ఇది సంయుక్త వాక్యం. 'కానీ ప్రస్తుతం పరిస్థితి చక్కబడిందనేది సమీక్షలో స్పష్టం అవుతోందని అన్నారు.' సంశ్లిష్ట వాక్యం. ఇలాంటి రెండు వాక్యాలు ఒకే వాక్యంగా రాయడం జరిగింది.

మరికొన్ని ఉదాహరణలు పరిశీలిసే ఇదేవిధంగా కనిపిస్తాయి. కింద గీత (అండర్‌లైన్) గీసిన భాగం సంశ్లిష్ట వాక్యం. మిగిలిన భాగం సామాన్య/సంయుక్త వాక్యంగా పరిగణించాలి.

2. *అలాగే రెండు విడతలుగా ఇవ్వడం రాత్రి వేళల్లో కరెంటు ఇవ్వడం అనేది కూడా ఈ రోజు వచ్చింది కాదని, అయితే ముందు నుంచీ ఉందనే విషయం రైతులకు అధికారులు ఒపెన్‌గా చెప్పాలని, ఇలాంటివి చెప్పేటపుడు దాపరికం పనికే రాదని ఆయన వరంగల్ జిల్లాకలెక్టర్‌ను ఉద్దేశించి అన్నారు.* (వార్త, 31/12/2006, ఆదివారం)

3. *బీటీ కాటన్ విత్తనాల అమ్మకంలో రాష్ట్ర ప్రభుత్వం అదేశాలనే పాటిస్తున్నందు వల్ల ఎంఆర్‌టీపీ ముందు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలని మోన్‌శాంటో కోరింది, అయితే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను సవాలు చేస్తూ గతంలో మోన్‌శాంటో సుప్రీంకోర్టులో కోరింది.* (ఆంధ్రజ్యోతి, 23/3/2006, శుక్రవారం)

4. *అనధికార సబ్‌కాంట్రాక్టర్లను ఆ ప్రదేశానికి అనుమతించరాదని, ప్రభుత్వం ఒకవైపు ఉత్తర్వులు జారీచేయగా, మరోవైపు రాష్ట్రంలోనే వివాదాస్పదమైన పోతిరెడ్డిపాడు పనులను అనధికార సబ్‌కాంట్రాక్టు సంస్థ ప్రతినిధి భూమి పూజ చేయడం గమనార్హం.* (ఆంధ్రజ్యోతి, 9/12/2006, శనివారం)

5. *పెదదోర్నాల మండలం మర్రిపాలెం సమీపంలోని అడవుల్లో జరిగిన ఈ ఎన్‌కౌంటర్ భారీగానే ఉండవచ్చునని భావిస్తున్నప్పటికీ బుధవారం అర్ధరాత్రి వరకూ పోలీసులు*

దీనిని ధృవీకరించలేదు, ఇదిలావుండగా గత మూడు రోజులుగా ప్రకాశం జిల్లా ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం నల్లమల ప్రాంతంలోనే మకాం వేసి ఉండడం, కూంబింగ్ పార్టీలకు దిశానిర్దేశం చేస్తుండటంతో ఒక భారీ ఎన్‌కౌంటర్ జరగవచ్చనే వార్తలు వస్తూనే ఉన్నాయి. (ఆంధ్రప్రభ, 11/1/2006, గురువారం)

6. ఇలాంటి భూముల్ని స్వాధీన పరుచుకునేందుకు ప్రభుత్వమే కోర్టుకు వెళ్ళి తిరిగి ఆభూములను పేదలకు పంచాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు కూడా వెల్లడవుతోంది, అయితే ల్యాండ్ సీలింగ్ భూముల్ని అమ్ముకోవడంతోపాటు కొన్ని ఎకరాల భూములను కూడా ఎస్సీ కార్పొరేషన్‌కు అమ్మడం జరిగింది, ఎస్సీ కార్పొరేషన్‌కు అమ్మిన భూములపై కూడా ఆ శాఖ విచారణ చేపట్టింది. (ఆంధ్రప్రభ, 18/12/2006, సోమవారం), మొదలైనవి.

ఇలాంటి సంశ్లిష్ట వాక్యాలు పత్రికలలో ఉన్నాయి అని చూపడం కోసమే ఈ ప్రయత్నం. ఈ విధమైన వాక్యాలు అన్ని పత్రికలలో కనిపిస్తున్నాయి.

### 5.9.3 కొను ధాతువు లేని ప్రయోగాలు

ఆత్మార్థంలో కొను ధాతు ప్రత్యయం వస్తుంది. కొను ధాతువు లేని వాక్యాలు పత్రికలలో అక్కడక్కడ కనిపిస్తున్నాయి. ఉదా :

1. తనకి అట్లాంటి అఫైర్ లేదని నిరూపించడానికి హెడ్మాస్టర్‌కి అవకాశమిచ్చినట్లయింది. (వార్త, 2/5/2007, బుధవారం)

పై వాక్యాన్ని ఈ విధంగా 'కొను' ధాతువుతో రాస్తే అర్థవంతంగా ఉంటుంది. 'తనకి అట్లాంటి అఫైర్ లేదని నిరూపించు**కొన**డానికి / నిరుపించుకోడానికి హెడ్మాస్టర్‌కి అవకాశమిచ్చినట్లయింది.'

2. మేధావి తన ప్రతిభ నిరూపించడానికి చోటు లేదు. (ఆంధ్రజ్యోతి, 11/5/2007, శుక్రవారం)

పై వాక్యాన్ని ఈ విధంగా 'కొను' ధాతువుతో రాస్తే అర్థవంతంగా ఉంటుంది. 'మేధావి తన ప్రతిభ నిరూపించు**కొన**డానికి / నిరుపించుకోడానికి చోటు లేదు.'

3. శాస్త్రవేత్త తన సామార్థ్యం నిరూపించడానికి ఒక పేద రైతును ఎంచుకుంది. (ఆంధ్రప్రభ, 20/5/2007, ఆదివారం)

పై వాక్యాన్ని ఈ విధంగా 'కొను' ధాతువుతో రాస్తే అర్థవంతంగా ఉంటుంది. ' శాస్త్రవేత్త తన సామార్థ్యం నిరూపించు**కొన**డానికి / నిరుపించుకోడానికి ఒక పేద రైతును ఎంచుకుంది.' మొదలైనవి.

ఈ విధంగా 'కొను' ధాతువు లేని ప్రయోగాలు పత్రికలలో అక్కడక్కడ కనిపిస్తున్నాయి.

### 5.9.4 కర్మణీ వాక్యాలు :

పత్రికల్లో కర్మణీ ప్రయోగాలు ఎక్కువగా అనువాద వార్తలు రాసినప్పుడు కనబడతాయి. కర్మ పదాన్ని ఉద్దేశ్యంగా చేసి కర్తృపదాన్ని విధేయంలో భాగంగా చేప్పే వాక్యాలు కర్మణీ వాక్యాలు. ఇలాంటి ప్రమోగాలు పత్రికల్లో అరుదుగా కనిపిస్తాయి. ఉదా: 'ఈ హెచ్చరిక కాంగ్రెస్ అధిష్టానం చేత చేయబడింది'. (ఆంధ్రప్రభ, 7/11/2006, మంగళవారం) ఈ వాక్యాన్ని 'కాంగ్రెస్ అధిష్టానం ఈ హెచ్చరిక చేసింది. లేదా హెచ్చరిక చేయడం జరిగింది' అని రాస్తే సముచితంగా ఉంటుంది. 'బడు' వాక్యాలకు బదులుగా 'జరుగు' క్రియతో వాక్యాలు రాయడం కనిపిస్తుంది. కానీ అక్కడక్కడ 'బడు' క్రియతో రాసిన వాక్యాలు పత్రికలలో కనిపిస్తూనే ఉన్నాయి.

1. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆయన చేతిలో ప్రత్యర్థి ఓడబడ్డాడు, (వార్త, 2/5/2007, బుధవారం)

2. అక్రమంగా కట్టడాలు కట్టబడ్డాయి (వార్త, 11/8/2006, శుక్రవారం).

3. అమితాబచ్చన్ భారత్ అంబాసిడర్‌గా నియమింపబడ్డారని అధికారులు తెలిపారు. (ఆంధ్రప్రభ, 16/3/2006, శుక్రవారం)

4. ఎమ్మార్వో కార్యాలయంలో కీలక పత్రాలు అపహరింపబడ్డాయని ఆయన ఆరోపించారు. (ఆంధ్రజ్యోతి, 22/11/2006, బుధవారం), మొదలైనవి.

ఇక్కడ చెప్పిన చివరి వాక్యం లాంటిచోట్ల "బడు' ప్రయోగాలు రాయవచ్చు. పైన వాక్యంలో దొంగతనం చేసింది ఎవరో తెలియనప్పడు అపహరింపబడ్డాయని రాశారు. అంటే క్రియ చేసిన కర్త ఎవరో తెలియనప్పుడు "బడు' ప్రయోగం రాయవచ్చు.

### 5.9.4.1 'బడు'కు బదులుగా 'జరుగు' క్రియతో రాసే వాక్యాలు :

'జరుగు' క్రియతో కొన్ని వాక్యాలు పత్రికలలో కనిపిస్తున్నాయి. ఉదాహరణకు "ఈ ఉప ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించడం జరుగుతుందని ఎన్నికల అధికారి పేర్కొన్నారు." (ఈనాడు, 28/11/2006, మంగళవారం). ఈ వాక్యం 'బడు' తో కూడా రాయవచ్చు. 'ఈ ఉప ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహింపబడతాయని ఎన్నికల అధికారి పేర్కొన్నారు.' ఈ విధమైన ఉదాహరణలు మరికొన్ని -

1. కాంట్రక్టర్లకు బకాయలను రెండు నెలల్లో చెల్లించడం జరుగుతుందన్నారు. (ఈనాడు, 29/3/2007, గురువారం)

2. అవినీతికి పాల్పడిన వారు ఎంతటి వారినైనా అరెస్టు చేయడం జరుగుతుందన్నారు. (ఈనాడు, 30/4/2007, సోమవారం)

3. రెవిన్యూ డివిజనల్ అధికారి ఇళ్లపై ఏసిబి ఏకకాలంలో దాడులు జరిపింది. (వార్త, 26/5/2007, శనివారం)

4. ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రతిపక్ష నాయకులు హాజరుకావడం జరిగిందన్నారు. (ఆంధ్రప్రభ, 28/2/2007, బుధవారం)

5. తెలంగాణ ఇవ్వకుంటే ఎంపి పదవులకు రాజీనామాలు చేయడం జరుగుతుందన్నారు. (ఆంధ్రజ్యోతి, 9/1/2007, మంగళవారం), మొదలైనవి.

**5.9.5 కుండలీకరణాల్లోని వాక్యాలు :**

పత్రికల్లో వార్తాకథనాలు రాసేప్పుడు మధ్య మధ్యలో కుండలీకరణాల (బ్రాకెట్స్)లో కొన్ని వాక్యాలు రాస్తున్నారు. ఈ బ్రాకెట్స్‌లో రాసే వాక్యాలు కూడా మరో వాక్యంగా వార్తాకథనంలో రాయవచ్చు. మరికొన్ని చోట్ల ఇంగ్లీషు పదాలు బ్రాకెట్స్‌లో వార్తాకథనం స్పష్టత కోసం రాస్తున్నారు. ఇలాంటి వాక్యాలు అన్ని పత్రికలలో కనిపిస్తున్నాయి. ఇలాంటి మూడు విభాగాలు చూపడం జరిగింది. 1. వార్తకథనం మధ్యలో బ్రాకెట్స్‌లో వ్యాకం రాయడం, 2. వార్తకథనంలో రాసిన తెలుగు పదానికి బ్రాకెట్స్‌లో ఇంగ్లీషు పదాలు రాయడం, 3. వార్తకథనంలో రాసిన ఇంగ్లీషు పదాలకు బ్రాకెట్స్‌లో తెలుగు పదాలు రాయడం. ఈ విభాగాలను ఉదాహరణలతో పరిశీలించడమైంది.

**5.9.5.1వార్తకథనం మధ్యలో కుండలీకరణాల్లోని వ్యాకం రాయడం :**

వార్తాకథనం మధ్యలో బ్రాకెట్స్ లో మరో వాక్యం రాయడం జరుగుతుంది. బ్రాకెట్స్‌లో రాసిన వాక్యం సంబంధిత వార్తాకథనాకి సంబంధించినదైనా దానిని మరో వాక్యంగా రాసే అవకాశం ఉన్నా రాయడం లేదు. ఇలాంటి బ్రాకెట్స్‌లో వాక్యాలు

స్పష్టత కోసం అయితే వాటిని మరో వాక్యంగా రాయడం ఉత్తమంగా కనిపిస్తుంది. ఉదా -

1. సరిపోలిన వేలిముద్రలకు సంబంధించిన వివరాలను ల్యాప్‌టాప్‌కు పంపుతారు. అంటే నేరస్థుడి వివరాలు (పాత నేరస్థుడైతే) నిముషాల్లో తెలిసిపోతాయి. (ఈనాడు, 28/6/2006, బుధవారం )

2. దీనికి బాధ్యత కేకేదేనా అని ప్రశ్నించగా, "కేకే కాక నేను బాధ్యత వహించాలా?' అని ప్రశ్నించారు. "మేమూ ఇలాంటివి (ఎన్నికల నిర్వహణ) సంజీవరెడ్డి హయాం నుంచీ చేశాం. (ఈనాడు, 9/9/2006, శనివారం)

3. దీంతో ఆ సినిమాకు ఏడాదిపాటు మద్రాసులో ఉన్న సెన్సార్ బోర్డువారు క్లియరెన్స్ ఇవ్వలేదు. (చివరికి ఆ సినిమా విడుదలయ్యేనాటికి ... ఎన్టీఆర్ నిజంగానే సీఎంగా ఉన్నారు) కాంగ్రెస్ నేత భవనం వెంకట్రావ్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తున్నప్పుడు రాజ్‌బవన్‌లో జరిగిన ఉత్సవానికి ఎన్టీఆర్ హాజరయ్యారు. (ఈనాడు, 20/11/2006, సోమవారం)

4. కోయగ్రామాలు ఇక్కడ కేంద్రీకృతంగా ఉండటం అందుకు కారణం. మధ్యమధ్య కొండరెడ్లు, నాయకపోళ్ళు వంటి ఇతర గిరిజన తెగలతోపాటుగా (వీరి సంఖ్య చిన్నది) తెలుగువారు ఉన్నప్పటికీ ప్రధానంగా ఇదంతా కోయసీమ వంటిది. (వార్త, 12/10/2006, గురువారం)

5. ఇప్పుడు రాష్ట్రంలో మున్సిపల్ పట్టణాల్లో రెండు విడతలుగా (ఉదయం, సాయంత్రం) 4 గంటలు, పల్లెలు, చిన్నపట్టణాల్లో 6 గంటల కోత విధిస్తున్నారు. (వార్త, 23/4/2007, సోమవారం)

6. పెట్టుబడులకోసం గతంలో స్థానిక ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ (గతంలో రాయలసీమ గ్రామీణబ్యాంకు) లో పంట రుణం తీసుకున్నాడు. (ఆంధ్రజ్యోతి, 3/5/2007, గురువారం)

7. జనవరి 1వతేదీ వివిధలో ప్రచురితమైన నా వ్యాసానికి (ప్రాంతీయతలు అంటగట్టడం సంకుచితమే) స్పందనగా, జనవరి 15నాటి వివిధలో చేకూరి రామారావు (జయప్రభ అభ్యంతరకర వ్యాఖ్యలు) కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేశారు. (ఆంధ్రజ్యోతి, 7/3/2007, బుధవారం)

8. వెనకటికి ఒక పెద్ద మనిషికి (దత్తాత్రేయ కాదు) పెద్ద రేవు దాటాల్సి వచ్చింది. ఆయనకు నీళ్ళంటే చచ్చే భయం. పైగా రేవులో బాగా సుడిగుండాలు ఉన్నాయి. (ఆంధ్రజ్యోతి, 3/9/2006, ఆదివారం)

9. వృత్తి, ఉన్నత విద్యా కోర్సులలో ప్రవేశానికి రాష్ట్రంలో 1956లో ఉన్న ఉస్మానియా (10 జిల్లాలు), ఆంధ్ర (నెల్లూరు మినహా తక్కిన 8 జిల్లాలు), శ్రీ వేంకటేశ్వర (నెల్లూరు జిల్లా, 4 రాయలసీమ జిల్లాలు) విశ్వవిద్యాలయ పరిధులే స్థానిక పరిధులుగా పరిగణింపబడుచున్నాయి. (ఆంధ్రజ్యోతి, 14/11/2006, మంగళవారం)

10. ఈ అడ్వాన్సు రూపంలో ఇచ్చే మొత్తాన్ని ఆగస్టు నెల జీతంతో (సెప్టెంబరులో ఇచ్చే జీతంతో) కలిపి ఇవ్వనున్నట్లు ఆర్టీసీ ఎన్ఎంయు అధ్యక్షుడు నాగేశ్వరరావు తెలిపారు. (ఆంధ్రప్రభ, 10/8/2006, గురువారం)

11. జాతీయ ప్రయోజనాలకు ఏ మాత్రం ముప్పువాటిల్లే పరిస్థితి ఉన్నా టేబుల్ ముందునించి లేచిపోవడానికి (ఒప్పందం రద్దుచేసుకోడానికి) భారత్ సిద్ధంగా ఉందని ప్రకటించారు. (ఆంధ్రప్రభ, 14/10/2006, శనివారం)

12. స్వాధీనం చేసుకున్న డంప్‌లో ఒక లక్షా 3 వేల రూపాయల నగదు (అన్నీ 500 రూపాయల నోట్లకట్టలు) తో పాటు, 9 ఎం ఎం తూటాలు ఉన్నాయని చెప్పారు. (ఆంధ్రప్రభ, 12/2/2007, సోమవారం)

13. ఇప్పుడు ఆ అవకాశం (బిజెపి అధికారంలోకి వచ్చే అవకాశాలు) ఎంతమాత్రం లేవు. ఇప్పట్లో మధ్యంతరం రాదు. (ఆంధ్రప్రభ, 8/3/2007, గురువారం)

14. గడిచిన ఇరవై ఏళ్ళ నుంచి కలలు గంటున్న బ్రహ్మసాగర్ (బ్రహ్మంగారి మఠం) ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. (ఆంధ్రప్రభ, 25/4/2007, బుధవారం), మొదలైనవి.

**5.9.5.2 వార్తకథనంలో రాసిన తెలుగు పదానికి కుండలీకరణాల్లో ఇంగ్లీషు పదాలు :**

వార్తకథనంలో స్పష్టత కోసం తెలుగు పదానికి బ్రాకెట్స్‌లో ఇంగ్లీషు పదాలు రాయడం కనిపిస్తుంది. వార్తకథనంలో కొన్ని పదాలకు వాడుకలోఉన్న ఇంగ్లీషు పదాలు బ్రాకెట్స్‌లో రాయడం వల్ల పాఠకుడు అస్పష్టతకు లోనుకాడు. ఉదా -

1. దీన్ని అధిగమించడానికి దేశంలోనే ఎక్కడా లేని విధంగా దీర్ఘకాలికంగా మన్నే రోడ్ల విధానాన్ని (లాంగ్‌టెర్మ్ పెర్‌ఫార్మెన్స్ బేస్‌డ్) మహారాష్ట్రలో ముందుగా అమలు చేయాలని నిర్ణయించారు. (ఈనాడు, 20/6/2006, మంగళవారం)

2. ఈ నష్టం (లిక్విడేట్ డ్యామేజెస్) ఒక్కో ఇంజినీరింగ్ శాఖలో ఒక్కో రకంగా ఉంది. (ఈనాడు, 14/7/2006, శుక్రవారం)

3. ఏ పని ఎప్పటిలోగా పూర్తి చేయాలన్న లక్ష్యం (మైల్ స్టోన్) నిర్దేశించుకుంటారు. (ఈనాడు, 25/2/2007, ఆదివారం)

4. ఈ ఎన్నికల తరువాత కేంద్రంలోని యూపీఏ కాస్త డీపీఏ (డివైడ్ ప్రోగ్రెసివ్ అలయెన్స్) గా మారుతుందన్నారు. (ఈనాడు, 29/3/2007, గురువారం)

5. గతంలో ఉన్న ప్రజ్ఞ విద్యార్థుల పథకం (బ్రైట్ బాయిస్ స్కీమ్) ఒకటో తరగతి నుంచి పదో తరగతివరకు కొనసాగేది. (వార్త, 7/12/2006, గురువారం)

6. 500 మార్కులు సాధించిన వారికి "ప్రజ్ఞ పెంపొందింపు'(మెరిట్ అప్‌గ్రెడేషన్) పథకం కింద కేంద్రం నుంచి కొంత సొమ్ము రాగా, రాష్ట్రం మరికొంత సొమ్ము జోడించి వివిధ జిల్లాల్లో ఎంపిక చేసిన పాఠశాలల, జూనియర్ కళాశాల విద్యార్థులకు అందచేసింది. (వార్త, 8/1/2007, సోమవారం)

7. బ్యాంకు నుంచి రుణాలుతీసుకుని చెల్లించని వారు ఒకేసారి రుణం చెల్లింపు (వన్‌టైం సెటిల్‌మెంట్ - ఒటిఎస్) పద్ధతిలో ఎంతవడ్డీ వసూలుచేయాలో తాము నిర్ణయిస్తామని హైకోర్టు ప్రకటించింది. (వార్త, 10/2/2007, శనివారం)

8. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటివో) నిబంధనల మేరకు వ్యవసాయ సరుకులపైనున్న పరిమాణపు ఆంక్షల (క్వాంటిటేటివ్ రిస్ట్రిక్షన్స్)ను ఎత్తివేయడం జరగింది. (ఆంధ్రజ్యోతి, 4/12/2006, సోమవారం)

9. దేశమంతటా అత్యయిక పరిస్థితిని (ఎమర్జెన్సీని) అమలు చేయనున్నట్టు థాయిలాండ్ ప్రధానమంత్రి తక్సిన్ షినవంత్రా ప్రకటించారు. (ఆంధ్రప్రభ, 26/1/2007, శుక్రవారం), మొదలైనవి.

### 5.9.5.3 వార్తకథనంలో రాసిన ఇంగ్లీషు పదాలకు కుండలీకరణాల్లో తెలుగు పదాలు :

వార్తకథనంలో వాడుకలో ఉన్న ఇంగ్లీషు పదాలు రాయడం కనిపిస్తుంది. కానీ వాటికి తెలుగు పదాలు బ్రాకెట్స్ రాయడం కనిపిస్తుంది. ఇలాంటివి స్పష్టత కోసం ఈ విధంగా రాస్తున్నట్లు తెలుస్తుంది. ఉదా -

1. లక్ష్య సాధనలో జాప్యం జరిగితే కారణాలను బట్టి కాంట్రాక్టరుకు లిక్విడేటెడ్ డ్యామేజస్ (జాప్యానికి జరిమానా) విధించాల్సి ఉంటుంది. (ఈనాడు, 22/4/2007, ఆదివారం)

2. నాన్‌పీక్ వేళల్లో (వినియోగం అధికంగా లేని పగటిపూట) 250 మెగావాట్లు, పీక్ వేళల్లో (వినయోగం అధికంగా ఉన్న వేళల్లో) 100 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఆంధ్రప్రదేశ్‌కు సరఫరా చేసేలా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సుచేసింది. (వార్త, 14/3/2007, బుధవారం)

3. ఒక గ్రూపు 'డామినేటర్స్' (ఆధిపత్యం చలాయించేవారు)గా, మరొక గ్రూపు 'డిస్ట్రాయర్స్' (విధ్వంసకులు)గా తమను పిలుచుకోవడమే కాదు, ఆ పేర్లతో వెబ్‌సైట్లు కూడా ఏర్పాటు చేసుకున్నాయి. (వార్త, 26/5/2007, శనివారం)

4. ఎ.టి.ఎ రూల్ (ఆంధ్ర, తెలంగాణ, ఆంధ్ర నియమం) సక్రమంగా అమలవుతున్నదా? అని ప్రశ్నించారు. (ఆంధ్రజ్యోతి, 4/4/2007, బుధవారం), మొదలైనవి.

### 5.9.6 నామ్మీకరణాలు :

నామ్మీకరణం అంటే "ఒక వాక్యాన్ని మరో వాక్యంలో నామపదం స్థానంలో ప్రయోగించినపుడు కొన్ని మార్పులు జరుగుతై. ఆ మార్పుల్ని నామ్మీకరణ విధానం అంటారు. ఉదా : సుజాత కలంతో పరీక్ష రాసింది. సుజాత పరీక్ష రాసిన కలం" (రామారావు, 2002 : 44). ఇక్కడ రెండవ వాక్యం నామ్మీకరణం. మొదటి వాక్యంలో 'సుజాత' ప్రాధాన్యంగా వాక్యం రాస్తే, రెండవ వాక్యం 'కలం' ప్రాధాన్యంగా రాసినట్టు తెలుస్తుంది. ఈ నామ్మీకరణాలు శీర్షికల్లో విరివిగా రాస్తున్నట్టు తెలుస్తుంది. ఉదాహరణకు 'గేటు దాటిన ఓటు '(ఆంధ్రజ్యోతి). ఓటు గేటు దాటిపోయిందని రాయాలి. కానీ ఇక్కడ గేటు దాటిన ఓటు అని శీర్షికలో రాశారు. శాసన మండలి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగిందని చెప్పడానికి ఈ శీర్షిక రాశారు.

ఇలాంటి మరిన్ని ఉదాహణలు -

1. వీడిన 'దక్కన్' చిక్కుముడి (దక్కన్ కళాశాల సీట్ల వివాదం - ఈనాడు)

2. పౌరలకు అందని 'సరఫరా' (వార్త)

3. ఆరిపోయిన 'నేతి' దీపం (పుల్లారెడ్డి మృతి - ఆంధ్రజ్యోతి)

4. దర్జాగా కబ్జాలెన్నెన్నో! - (ప్రభుత్వ అంచనాలకు మించిన అక్రమాలు - ఆంధ్రప్రభ), మొదలైనవి.

(చూ. అ. పు. సం. 168)

### 5.9.6.1 ఉల్లేఖన చిహ్నాల్లో (ఇన్వర్‌టెడ్ కామాల్లో) శీర్షికలు రాయడం : " "

ఒక పదంలో రెండు అర్థాలు వచ్చేట్టు రాయడం ఎక్కువగా పత్రిక శీర్షికల్లో కనిపిస్తుంది. వీటిని ఉల్లేఖన చిహ్నాలు " " (ఇన్వర్‌టెడ్ కామాల్లో) చూపిస్తారు. ఇలాంటి వాక్యాలను పరిశీలిస్తే 1. ఒక పదానికి మాత్రమే పూర్తి అర్థం ఉండే వాక్యాలు, 2. రెండు పదాలకు అర్థం ఉండే వాక్యాలు, 3. కొత్తపదాలు కల్పించి రాయడం కనిపిస్తుంది. వీటిని పరిశీలిస్తే శీర్షికలలో ఉల్లేఖన చిహ్నాలు ఏవిధంగా అర్థం స్ఫురింపజేస్తున్నాయో తెలుస్తుంది.

#### 5.9.6.1.1 ఒక పదానికి మాత్రమే పూర్తి అర్థం ఉండే వాక్యాలు :

ఒక వాక్యంలో రెండు అర్థాలు వచ్చేవిధంగా రాయాలని ఉల్లేఖన చిహ్నాల్లో ఉంచి శీర్షికలు రాస్తున్నారు. అయితే కొన్ని శీర్షికలు పరిశీలిస్తే దానిలో ఒక పదానికి మాత్రమే పూర్తి అర్థం ఉంటుంది. రెండవ దానికి ఎలాంటి అర్థం ఉండదు. కానీ విషయం చదివితే శీర్షిక ఉద్దేశం తెలుస్తుంది. ఉదాహరణకు "బాచారంలో 'భూ'చాళ్లు!' (వార్త) బాచారం వద్ద భూకబ్జా చేస్తున్నవాళ్ల గురించి బూచోళ్లు (పిల్లలను ఎత్తుకు పోయేవాళ్లు అని అర్థంలో వాడతారు) అనే అర్థంలో రాయదలచిన శీర్షిక. అయితే దీనిలో 'భూ' ఉల్లేఖన చిహ్నాల్లో ఉంచిన పదానికే అర్థం ఉంది కానీ, వార్తాసంబంధం బట్టి మొత్తం పదం 'భూచాళ్లు' కలిపితే ఏ అర్థమూ స్ఫురించడంలేదు. వార్తాకథం చదివితే శీర్షిక ఉద్దేశం అర్థమవుతుంది. ఇలాంటి శీర్షికలు పత్రికల్లో కనిపిస్తున్నాయి. (చూ. అ. పు. సం. 165) ఇలాంటి మరికొన్ని ఉదాహరణలు

- 1. 'అవుకు'తవకలు ఎన్నెన్నో! - (అవుకు రిజర్వాయర్ నిర్మాణ పనులు) (ఈనాడు)

2. 'నామ్' మాత్రంగా మిగలకూడదు ! (నామ్ సదస్సు గురించి) (వార్త)

3. ప్రత్యేక రాష్ట్రాల కోసం పాలి'ట్రిక్స్' (ఆంధ్రప్రభ), మొదలైనవి.

### 5.9.6.1.2 రెండు పదాలకు అర్థం ఉండే వాక్యాలు :

ఉల్లేఖన చిహ్నాల్లో ఉంచిన పదానికి, దానితో కలిసి ఉన్న పదానికి రెండింటికి అర్థం ఉంటుంది. ఇక్కడ రెండు అర్థాలు స్పష్టంగా అర్థమవుతాయి. ఇలాంటి శీర్షికల వల్ల వార్తాకథంనం కొంత ముందుగానే ఊహించకోవచ్చు. ఉదాహరణకు - సం'కుల' సమరం. ఇక్కడ కులాల మధ్య సమరం, బాణాలతో సమరం అనే అర్థంలో వచ్చేట్టు శీర్షిక రాయడం జరిగింది. దీని వల్ల ఎన్నికల్లో కులాల మధ్య పోటీ నెలకొంది అని తెలుస్తుంది. ఈ విధమైన శీర్షికలు వార్తాకథనం భావం శీర్షికలోనే కనిపిస్తుంది.

ఇలాంటి ఉదాహరణలు మరికొన్ని -

1. ఈనాడు -

'భూ'కంపం - సీఎం భూములపై స్తంభిచిన అసెంబ్లీ

కార్పొ'రేట్ల'కు ముకుతాడు! - ఫీజులకు గరిష్ఠ పరిమితి

సం'క్షోభ'వసతి గృహాలు

'తత్కాల్'తో రైలు... 'ప్రత్యేకం'తో బస్సు దారిదోపిడి

'బుక్కు'తున్న పైరసీ! - మర్కెట్‌ను ముంచెత్తుతున్న పాఠ్యపుస్తకాలు

యూపీలో 'మాయ'! - ముగిసిన పోలింగ్

పోటీ'దారులు' మూసేశారు - లిడ్‌క్యాప్ స్థలం అప్పగింతలో మతలబు

మోయలేని ఇం'ధన' భారం

ఎంటెక్, పీహెచ్‌డీలకు ... మెయిన్ 'గేట్'

ఎమ్మెస్ 'గిల్లి'కజ్జా - తెరాసకు సవాలుతో గందరగోళం

మారుతున్న బల(గ) ం - కాం(గ్రెస్ ఎదురీత

ఈ 'శిక్ష' ఎన్నాళ్ళు! - కనీస వసతులకు దూరమైన పాఠశాలలు

ఇదేం ఇడుపుల 'మాయో'? - బాసరలో లేని సౌకర్యాలు ఇక్కడ ఉన్నాయ?

భూ'కబ్జా' యజ్ఞం - పేదలకు పంపిణీ ఇక వట్టిమాటే

పేరులో తిర'కాసు' - మర్కెట్ కమిటీలు ఇక సేవాసంస్థలు

గ్రహాంతర 'కళ'కలం - సైబీరియాలో కళాకండాలు లభ్యం!

జనంతో అనుసం'ధనం' - అప్పు తీర్చే అప్పులు

ఎంపీలకు 'దౌత్య' కత్తెర? -ప్రత్యేక పాస్‌పోర్టుల స్వాధీనం!, మొదలైనవి.

(చూ. అ. పు. సం. 163, 164)

2. వార్త -

'ఉత్త'ర్వులు చాలవు

భూముల 'వేలం'వెర్రి

ప్రణాళికాపత్రంలో మాం'టెక్' ఎత్తులు

'శత్రు' శిభిరంలో ... బొత్స బరిలో ఇద్దరూ ఇద్దరే

'చిల్లర' బతుకులతో బడావ్యాపారం

'కరెంటు' మృతులపై మానవతా దృక్పథం

'పథం' దాటొద్దు - ఎమ్మెల్యేలకు సిఎం ఆదేశం

'సరసా'ల ఖాతాలో సినీ తారలు, యాంకర్లు!

కార్పొ'రేటు' గుప్పిట్లో పరిశోధనలు, మొదలైనవి.

3. ఆంధ్రజ్యోతి -

దా'రుణాలు' - ఐదుగురు రైతుల ఆత్మహత్య

'పట్టా'లెక్కిన పోరంబోకు - 286 ఎకరాల భూమి అక్రమంగా అప్పగింత

'ఎర్ర' బీభత్సం - (చూ. అ. పు. సం. 167)

'మానేరు'ను తవ్వి "టైపిస్టు'ను పట్టారు

'అణు'బంధలో భారత్

విద్యార్థుల తెలం'గానం'

'ధర్మల్'లో అధర్మం!

నెంబర్ వన్ ఆంధ్రుడు 'అన్న'గారే ...

ఎన్ని'కాల మహిమ' సిరిసిల్లలో పొంగిపారిన రాజకీయ కన్నీరు

'ఇన్నర్'కే దిక్కులేదు ... ఔటర్‌కు రెక్కలా!

పొగాగు రైతుకూ 2పుర్రె' భయం

పూటకూళ్ళ ఇళ్లకు 'నక్షత్ర'కాంతులు

'లక్ష'ణమైన కుర్రకారు

స్వేచ్ఛకు 'పూచీ'లేదు (బెయిల్ గురించిన వార్త)

'సాగర్' అఖిలపక్షం సమావేశం

పచ్చని పోలాల్లో 'ఎర్ర' బీభత్సం - బద్ధదేవుని "భూమి'లో రైతులపై కాల్పులు

'సరూస్' ఖాతాలన్నీ ఖాళీ - (డిపెప్ కుంబకోణం సరసాదేవి వార్త)

ఇది...'హిందూజా'గీరు -విశాఖలో 1100 ఎకరాలను కట్టబెట్టడానికే ప్రభుత్వంనిర్ణయం,

4. ఆంధ్రప్రభ -

భూములు 'కేశవా'యస్వాహా! (పయ్యావుల కేశవ్ కుటుంబసభ్యుల పేర్లతో భూములు)

పోటా స్థానంలో వచ్చున్ 'వోటా'(ఉగ్రవాద నిరోధక చట్టం స్థానంలో కొత్త చట్టం)

క్రమ'శిక్ష'ణే - గీత దాటొద్దు ... పార్టీయే సుప్రీం (చూ. అ. పు. సం. 170)

సీ'రియల్' సంతర్పణ

కొనసాగుతున్న 'అనంత' హింస

'చే'జారిన అధికారం

రా'బంద్'ల రెక్కల చప్పుడు

'మాయా'లేదు మర్మంలేదు

'కోడ్' నాన్‌స్టాప్ ... ప్రగతికి ఫుల్‌స్టాప్!

ప్రత్యేక రాష్ట్రాల కోసం పాలి'ట్రిక్స్'. మొదలైనవి.

ప్రస్తుత కాలంలో ఉల్లేఖనాల్లో వస్తున్న శీర్షికలు రంగు మార్చి కూడా ప్రచురిస్తున్నారు. ఉదాహరణకు లా'డెన్' (ఈనాడు, 3/5/2011, మంగళవారం) దీనిలో లా అక్షరాన్ని నల్లరంగులో, డెన్ అక్షరాలను ఎర్ర రంగులో ముద్రించారు. ఈ విధంగా ఉల్లేఖనాలో శీర్షికలు కనిపిస్తున్నాయి.

### 5.9.6.1.3 కొత్తపదాలు కల్పించి రాయడం :

శీర్షికల్లో వార్తాకథనం తీవ్రతను బట్టి అసలు పదానికి దగ్గరగా ఉండే పదాన్ని కల్పించి రాయడం కనిపిస్తుంది. అంటే ఇలాంటి శీర్షికల్లో రెండు అర్థాలు గ్రహించాలి, అయితే అలాంటి పదానికి ఎలాంటి అర్థం ఉండకపోయినా వార్తకథనం బట్టి ఒక కొత్త అర్థం బోధపడుతంది. ఉదాహరణకు 'మృగాడు'. ఇక్కడ మృగం లాంటి మగాడు అనే అర్థంలో శీర్షిక రాయడం జరిగింది. ఇలాంటివే మరికొన్ని ఉదాహరణలు -

మరిన్ని 'రిజర్వేషాలు'..! అదిలాబాద్‌లో ఎస్టీ అయిన ఎస్సీ ..., (ఈనాడు)

మృగాడు - యువతి పై కత్తితో దాడి (ఈనాడు)

అన్నదాత (ఈనాడు)

గుత్తేదారు (ఈనాడు)

అత్యాచారం (వార్త)

అభిగ్న వర్గాల భోగట్టా (వార్త)

లబ్దిదారులు (ఆంధ్రప్రభ)

బహిర్భూమి (ఆంధ్రప్రభ) మొదలైనవి.

## 5.10 తెలుగు పత్రికలలో ఇంగ్లీషు పదాలు రాయడం :

పత్రికలలో కనిపిస్తున్న ఇంగ్లీషు పదాలు. పత్రికలలో ఎన్ని ఇంగ్లీషు పదాలు వచ్చాయి అని లెక్కించడం కాకుండా ఇలా ఉన్నాయి అని చెప్పడం ఈ పరిశోధన ఉద్దేశం. ఉదా :

| | | | |
|---|---|---|---|
| ఆఫీసు | ఛాన్సు | ఫోన్లో | డిపాజిట్ ను |
| ఆంగ్లేయులు | ఆర్టీసిలో | ఛాన్సు | కారు |
| ఐటి దాడులు | ఫైల్ | ఫీజు | బస్సు |
| షామియానాలు | శాడిస్టుగా | అడ్మిషన్లు | బ్యాటు |
| బడ్జెట్ | బెట్టింగ్ | ఛానెల్ | బాల్ |
| బ్యాట్స్‌మెన్ | డైరెక్టర్ | డీలర్లు | డిమాండ్ తో |
| డిపోలన్నింటిలో | ఇంగ్లీష్ ను | ఇంజనీర్లు | ఇన్సూరెన్స్ తో |
| జైళ్ళలో | జీపుల్లోకి | జంక్షన్ లో | జి ఓ లు |
| జోక్ చేశారు | కాంట్రాక్టర్ | కాలేజిల్లో | కానిస్టేబుల్ |
| కార్ల ఫ్యాక్టరీ | కార్పొరేటర్లు | కబ్జా | కమీషనర్ |
| కమీషన్ | కమిటీ | కవర్ లోని | కేసులో |
| కోర్టులో | డ్యూటిలో | ఎమ్మెల్యేలు | గ్యాంగులు |
| హాస్టల్ | హైకోర్టు | హైటెక్ | హెలికాప్టర్ |
| ఇండియన్ | పెండిగ్‌లో | పెనాల్టీ | రోడ్డు |
| పిటిషన్లు | ప్లాట్లు | పోస్టుంగ్ లు | ప్రాజెక్టు పై |
| వరల్డ్ బ్యాంకు | ప్రొఫెసర్ | రన్నింగ్ | రిజర్వేషన్లు |

| | | | |
|---|---|---|---|
| రిజిస్ట్రేషన్ కోసం | రికార్డులు | రిపేర్లు | రిటైరయ్యేవారికి |
| రోటిన్‌గా | సీజనల్ | సీనియార్టీలో | సీట్లు |
| సబ్జెక్టులు | సబ్సిడీ | సినిమా | అవార్డు |
| లాజిక్ గా | లైనులో | లైసెన్స్‌లు | లేట్ అయిందని |
| మార్కెట్ కు | నెంబర్లలోని | ఓపెన్‌గా | టెలివిజన్ |
| ఓటింగ్‌లో | పాలిటెక్నిక్‌లలో | పార్లమెంట్ లో | ఆటో |
| సర్టిఫికేట్లను | సర్వే చేయాలి | సస్పెండ్ | సస్పెన్షన్ కు |
| సెంటర్‌కు | సెక్యూరిటీ | సిఫార్సు | స్కాం |
| స్టార్స్ | స్టూడియోలకు | స్టే | స్టేజి |
| సుప్రీం కోర్టు | టాస్ గెలిచారు | టైమ్‌టేబుల్ | ట్యాంకర్లు |
| ఈ టర్మ్ లో | టెండర్లు | వైస్ చైర్మన్ | వ్యాన్‌లో |
| యూనియన్ | మ్యాచ్ ఫిక్సింగ్ | సెటిల్‌మెంట్ | పేపరు |
| ఎక్సర్‌సైజ్ | ఆన్‌లైన్‌లో | ఆప్షనల్ | ఆపరేషన్ |
| ఆయల్ కంపెనీ | ఫ్రీ గా | షాక్ లో | పెన్ను |
| అజెండా | అరెస్టులు | అర్జెంటుగా | అటెండర్ |
| బటన్ నొక్కితే | బెస్టు డ్రస్సులు | బిల్లులను | గన్ను |
| బ్లాక్‌మెయిల్ | బ్లూ ఫిలిమ్స్ కు | బ్రాంచి లో | బ్రాండ్ |
| బ్యానర్లు | చెక్ బుక్ | డెవలప్‌మెంట్ | డిమండ్‌ను |
| డిస్మిస్ | డివిజన్లలో | డ్యూటీ కాదని | ఎక్స్‌ప్రెస్ |
| ఎలక్షన్ | ఎమ్మెల్సీలకు | ఎయిడెడ్ | ఎయిడ్స్ |
| ఏజెంట్లకు | ఏజెన్సీలను | గ్రీన్ సిగ్నల్ | గ్రూపులు |

| | | | |
|---|---|---|---|
| గ్యారంటీ | హాలులో | హాస్టళ్ళలోనే | హైబ్రీడ్ విత్తనాలు |
| హైడ్రామా | హైజాక్ | హెల్ఫ్ లైను | హోర్డింగ్‌లు |
| ఇంటర్‌నెట్ | ఇంటర్వ్యూలను | ఇమేజ్ ను | ఇన్‌చార్జిలుగా |
| ఇరిగేషన్ | జంప్ చేశారు | రేషన్‌కార్డు | కంట్రోలయిపోతారు |
| కమర్షియల్ | కవర్ అయినట్లు | కిడ్నాపులు | పెన్సిల్ |
| క్లాసుకు | కోచింగ్ | క్రేజ్ ఉంది | బ్యాగు |
| క్రిమినల్ | క్వార్టర్స్‌లో | క్యాబినెట్ | క్యాలండర్ |
| లాజికల్ | లీజును | లంచ్‌కు | లింక్‌ను |
| లిఫ్ట్ | లిస్టుల్లో | మార్కులకు | మాస్టర్ ప్లాన్ |
| మావోయిస్టులు | మైక్రోసాఫ్ట్ | మేనేజ్‌మెంట్ | మిల్లర్లు |
| మొబైల్ | మున్సిపాల్టీకి | మ్యూజియంకు | నోడల్ అధికారి |
| ఓపెన్‌గా | ఓవర్‌గా | పబ్లిక్‌గా | పబ్లిసిటీ |
| పెండింగ్ | పొల్యూషన్ | ప్రాక్టీస్ | షాపు |
| ప్రమోషన్ | ఫుల్‌స్టాప్ | ప్రైవేట్ | రూల్స్ |
| రూట్‌లలో | రెగ్యులర్‌గా | రిగ్గింగ్‌కు | రిపోర్టులో |
| రోడ్డు రోమియోగాళ్లు | | సీరియస్‌గా | సర్వీస్ |
| సెక్రటేరియట్‌కు | స్కానింగ్ | స్పెషల్‌గా | స్టేట్‌లో |
| టార్గెట్ గా | టీం కు | టీచర్ పై | టౌనంతా |
| టెండర్ | టెన్షన్‌లో | టెర్రరిస్టేగానీ | టెస్టుకు |
| వాకౌట్ | వారెంట్లు | వర్కింగ్ | వర్మీకంపోస్టు |
| వెబ్‌సైట్‌ను | వోల్వో బసు | | యాక్షన్ |

| | | | |
|---|---|---|---|
| యాక్సిడెంట్లు | యూనిట్‌కి | ఫ్రిజ్ | బ్రాండ్ |
| బ్యాలెట్ | డ్యాం ను | ఎంజాయ్ | బంకు |
| హోల్ సెల్ గా | క్లైమోర్ మైన్‌లు | విడియోగ్రాఫర్ | స్వీట్స్ |
| ఫారాలను | ఫైరింగ్ | ఫనిష్ చేశారు | అమెరికన్లు |
| బ్యారెజ్‌ని | బ్రేక్ వేశారు | బాటిళ్లు | డైరీలో |
| ఎన్‌కౌంటర్ | హాల్‌టికెట్ | ఇమేజ్‌ని | ఇన్ఫర్మేషన్ |
| సీలింగ్‌ను | కోరస్ | సెన్సారింగ్ ను | ఆమ్ ఆద్మీ |
| ఎస్‌ఇజడ్(సెజ్) | ఆర్డినెన్స్ | ఆసియాన్ | ఫెడరల్ |
| ఫెయిత్ | ఫ్యూచర్స్ | షేర్ హోల్డర్లు | అభిదమ్మ |
| అథారిటీగా | అనాలసిస్ | అప్‌గ్రేడేషన్ | అప్‌సెట్ |
| అసన్డ్ లాండ్ | బి-ఫారాలు | బిల్డర్లు | బ్రీఫ్‌కేస్ |
| బ్యాగేజి | బ్యారెక్స్ | బ్యారెల్ | డిఫెన్స్ |
| డిక్లరేషన్ | డిప్యూటీ | ఇంప్లిమెంటేషన్ | ఇన్ ఫ్లో |
| ఇన్ సడర్‌లో | ఇన్వెస్టర్లు | ఇన్విస్టిగేషన్ | జోన్ లో |
| కాంపిటిషన్ ద్వారా | కామెంటరీ | కామెంట్ | కాస్మోటిక్స్ |
| కమర్షియల్ | కేడర్‌లో | క్లాజు ను | సాఫ్ట్‌గా |
| కొకైన్ | కోడ్ ను | డీసెంట్ | డిటెక్టర్ |
| ఎడ్యుకేషన్ | ఎక్సైజ్ | ఎలక్టోరల్ కాలేజి | ఎయిర్ కండిషన్డ్ |
| గెజిట్ | గిఫ్ట్ డీడ్ గా | గ్యాస్ హైడ్రేట్ ను | హై వే |
| హంగ్ గవర్నమెంట్ | హెబియస్ కార్పస్ | హెడ్ క్వార్టర్స్ | హెక్టార్లలోనే |
| హోల్డర్ | పబ్లిక్ పర్పస్ కు | పేషీలో | రీ నోటిఫికేషన్ |

| | | | |
|---|---|---|---|
| రూఫింగ్ | రూడ్‌గా | రేడియేషన్ | రిజర్వ్‌డ్ |
| రిజిష్టర్ | రిలీవ్ | రిసిప్టులను | రిట్ పై |
| సూపర్ స్పెషాలిటీస్ | కోట్ చేయాలని | సెక్యులరిస్ట్‌లకు | క్యాపిటల్ |
| క్యూసెక్కుల నీరు | లాబీయింగ్ | లెజెండ్స్ | లివింగ్ |
| లోక్ అదాలత్ | మాస్టర్ రోల్స్ కు | మినిట్ ఆన్ | మోనోగ్రాఫ్‌లు |
| మ్యాండమాస్ (ఆజ్ఞా) | నార్కో ఎనాలసిస్ | నోట్‌లోను | నోటిఫై చేసిన |
| పాజిటివ్ గా | పీనల్ కోడ్ | పౌండ్లను | సస్పెక్టెడ్‌గా |
| సెక్టార్లలో | సెలబ్రిటీ | సిండికేట్లుగా | సిల్లీఫెలో |
| స్క్రీన్ | స్పెక్యులేషన్ | ట్రిబ్యునల్ కు | వెహికల్స్ |
| విజిటర్స్ | వెయిటేజ్ | విజిటింగ్ | వ్యాల్యూలను |
| యూనిఫామ్ గా | యూరోపియన్ | ఫ్రీ హ్యాండ్ | న్యూట్రల్‌గా |
| ఒకే ప్లాట్‌ఫాంగా | డ్రాప్ అవుట్స్ | ఆక్యూపెన్సీ | సబార్డినేట్ |
| ఆర్గ్యుమెంట్లు | ఆర్మ్‌డ్ రిజర్వ్‌డ్ ఫోర్స్ | ఖరీఫ్ | ఫైనాన్షియర్స్ |
| ఫీడ్ చేశారు | ఫీల్డ్‌లో | ఫర్నీచర్‌ను | ఫోర్స్‌ను ప్రయోగించి |
| ఫ్లడ్ వాటర్ | ఫ్యాక్స్ | షేర్ బ్రోకర్ | ఫిల్లింగ్ |
| షోకాజ్ నోటీస్ | శాంపిల్స్ | థర్డ్ పార్టీ ని | అండర్‌టేకింగ్ పై |
| అటెండెన్స్ | అఫిడవిట్ | అడిక్ట్ అయి | అడ్వర్టజ్‌మెంట్లు |
| అకాడమిక్‌లో | అల్టిమేటమ్ | అనాటమీ | అన్ ఫెయిర్ గా |
| అసైన్‌మెంట్ | బారికేట్లు | బైండోవర్ కేసులు | హైకోర్టు బెంచ్ |
| నాన్ బెయిల్‌బుల్ | బ్యాలెన్సింగ్ | చాంబర్‌లో | డాక్యుమెంట్లు |
| డార్క్ జోన్ గా | స్పెషల్ డెస్క్‌లను | డిజిటల్ | డిప్యూటీ |

| | | | |
|---|---|---|---|
| డిస్టోపి | డిటెన్షన్‌కు | డిటొనేటర్లు | డ్యూస్ |
| డ్యూయల్ సిమ్ | ఎఫెక్ట్స్ కి | ఎగ్జంప్షన్ | ఎగ్జిక్యూటివ్ |
| ఎకానమీ | ఎల్‌నినో | ఎలక్ట్రోల్ కాలేజి | ఎమ్మార్టీపీసీ |
| ఎన్ఫోర్స్‌మెంట్ | గ్లోబలైజేషన్ | గ్లోబెల్స్ | హైకమాండ్ |
| ఇంక్రిమెంట్లను | ఇంప్లిమెంటేషన్ | ఇంటర్‌పోల్ | ఇంటిలిజెన్స్‌ను |
| ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ను | ఇన్ పుట్స్ | ఇనిస్టిట్యూట్ | ఇన్సెంటివ్ |
| జీరో అవర్ | జినోమ్ | కాంపోజిట్ | కాంటెస్ట్ |
| కాన్ఫరెన్స్ | కాన్సెప్టు | కార్నార్ | కార్పొరేట్ సంస్థ |
| కౌంటర్ వాలిడిటీ | కౌన్సిలింగ్ | కన్సల్టెంట్ | కన్వీనర్ |
| కన్విన్స్ | కస్టమ్స్ | కటౌట్లు | కిక్కుతో |
| క్లాసిక్ | క్లయింట్స్‌గా | క్లోరోఫైరిఫోస్ | క్యాట్ వాక్ |
| లాంగ్ టర్మ్ | లాబీల్లోనే | లెజిస్లేటర్ | మార్చురీకి |
| మర్క్‌ఫెడ్ | మల్టీ మీడియా | మీటర్ గేజ్ | సర్క్యులర్ |
| మెయిలర్‌గా | నామినల్‌గా | నాన్ ఎగ్జిక్యూటివ్‌గా | న్యూరోటాక్సిన్ |
| పర్సన్‌లకు | పవర్ పాయింట్ ప్రజెంటేషన్ | | ప్లే కార్డ్స్ పై |
| ప్రాసెస్ | ప్రాసిక్యూటర్ | ప్రైమరీ | ప్రజెంటేషన్ |
| ప్రమోటర్స్ | ప్రోటోకాల్ | ప్యాకెట్ | ఫ్యాబ్రికేషన్ |
| ప్యాకేజిలో | రాయల్టీ | రైల్వే క్రాసింగ్ | రీ షెడ్యూల్ |
| రీఎంబర్స్‌మెంట్ | రష్‌గా | రేషియో | రెసిడెన్షియల్ |
| రేటింగ్ | రిఫైనరీ | రిఫరండంగానే | రిక్రూట్‌మెంట్ కు |
| రిసోర్సు | రిటర్నింగ్ ఆఫీసర్ | సీ బెడ్ | సరెండర్ |

| | | | |
|---|---|---|---|
| సెకండరీ | సెస్ | సెవన్ సీటర్స్ ఆటోలు సిఫారసులన్నింటినీ | |
| సిక్ అయ్యారు | సిస్టమ్‌ను | స్పైసెస్ | స్పిన్నింగ్ |
| స్టాకు | స్ట్రోకిచ్చాడు | టాక్సిన్లను | టైట్‌పాంట్ |
| టెంపర్వరీగా | టెక్నాలజీలో | టేపిజం | డిప్యూటేషన్ పై |
| ట్రాప్ చేసి | ట్రయిల్సకి | ట్రేడింగ్ | ట్రోఫీని |
| వార్మింగ్ | వెరిఫికేషన్ | టాక్సిన్ | విల్ |
| వ్యాలీ | ట్రెడ్ మిల్ | యాక్సిలరేటెడ్ | యార్డులో |
| కస్టోడియన్ | ఫాగింగ్ | ఫార్వర్డ్ | ఫాస్టట్రాక్‌లో |
| ఫిక్సేషన్ | బెనిఫిట్ | బెటాలియన్‌లో | బేసిన్ |
| బేసిక్ | అప్రూవర్‌గా | అప్పర్‌ప్రైమరీ | బ్రూవరీస్ |
| డిస్కౌంట్ | మొదలైనవి. | | |

### 5.11 ఇంగ్లీషు - తెలుగు పదాలు :

పత్రికలలో ఒకే అర్థంలో వచ్చే పదాలు ఇంగ్లీషు, తెలుగు రెండూ వాడుతున్నారు. తెలుగు పదాలు ఉన్నప్పటికీ ఇంగ్లీషు పదాలు అంతే సంఖ్యలో కనిపిస్తున్నాయి ఉదా :

టౌను - పట్టణం

సమాచారం - ఇన్ఫర్మేషన్

శాసన సభ్యులు - ఎమ్మెల్యేలు

గుత్తేదారు - కాంట్రక్టర్

దస్త్రం - ఫైల్

ప్రమాదం - యాక్సిడెంట్

హాలు - గది

విమాన సఖి - ఎయిర్ హోస్ట్

పరువు - ఇమేజ్

న్యాయస్థానం - కోర్టు

అవకాశం - ఛాన్సు

పనిలో - డ్యూటీలో

మరమత్తుల - రిపేర్లు

ఆలస్యం - లేట్

నేరస్థుడు - క్రిమినల్

భద్రత - సెక్యూరిటీ

ఎక్కువగా - ఒవర్‌గా

గుంపులు - గ్రూపులు

సంఖ్య - నంబరు

భారతీయుడు - ఇండియన్

యథావిధిగా - రోటిన్‌గా

పందెం - బెట్టింగ్

పరుగు - రన్నింగ్

సచివాలయం - సెక్రటేరియట్

ఏజెన్సీ - అటవీ ప్రాంతం

బ్రాంచి - శాఖ

మంత్రివర్గం - క్యాబినెట్

ప్రత్యేకం -స్పెషల్

నివేదిక - రిపోర్టు

కార్యాలయం - ఆఫీసు

వసతి గృహం - హాస్టల్

మూర్ఖుడు - శాడిస్టు

వరుస - లైను

ధరావత్తు - డిపాజట్

బహిరంగంగా - ఓపెన్‌గా

ఎన్నికలు - ఎలక్షన్

తరగతి - క్లాసు

కాలుష్యం - పొల్యూషన్

త్వరగా - అర్జెంట్‌గా

ప్రపంచకప్ - వరల్డ్ కప్

ప్రపంచబ్యాంకు - వర్ల్డ్ బ్యాంకు

దర్శకుడు - డైరెక్టర్

కళాశాల - కాలేజి

రిటైరు - పదవీవిరమణ

బటన్ - మీట

ఫ్రీ - ఉచితం

అభివృద్ధి - డెవలప్‌మెంట్

కోపం - సీరియస్

నిబంధనలు - రూల్స్

రాష్ట్రం -స్టేట్

| | |
|---|---|
| లక్ష్యం - టార్గెట్ | కాల్పులు - ఫైరింగ్ |
| ఉపాధ్యాయుడు - టీచర్ | తీవ్రవాది -టెర్రరిస్ట్ |
| శిక్ష - ఫనిష్ | సీసాలు - బాటిళ్లు |
| పరువు - ఇమేజ్ | ఉన్నత చదవులు - హయ్యర్ ఎడ్యుకేషన్ |
| పోటీ - కాంపిటీషన్ | రహదారి - హైవే |
| అనుకూలంగా - పాజిటివ్‌గా | వరదనీరు - ఫ్లడ్ వాటర్ |
| ప్రాథమిక - బేసిక్ | అత్యవసర పరిస్థితి - ఎమర్జెన్సీ |
| పన్ను - సెస్ | పద్ధతి - సిస్టమ్ |
| సాంకేతికత - టెక్నాలజీ | సముద్ర ఉపరితలం - సీ బెడ్ |
| స్పైసెస్ - కారాలు | లొంగుబాటు - సరెండర్ |
| లాభాలు - గెయిన్స్ | బలహీనపడ్డారు - సిక్ అయ్యారు, |

మొదలైనవి.

**5.12 తెలుగులో ఇంగ్లీష్ జాతీయాలు :**

విద్యాస్థాయిలో ఉండే జాతీయాలు, సామెతలు ఇంగ్లీష్ ప్రయోగాలు తెలుగులో పత్రికలు రాస్తున్నాయి. ఉదా :

| | |
|---|---|
| ఇనుప పాదం | - ఐరన్ లెగ్ |
| నల్ల బజారు | - బ్లాక్ మార్కెట్ |
| బంతి నీ కోర్టులో ఉంది | - బాల్ ఈస్ ఇన్ యువర్ కోర్టు |
| కోల్డ్ వార్ | మొదలైనవి. |

### 5.13 పద సంగ్రహ రూపం :

పత్రికలు కొత్త సంగ్రహ పదజాలం సృష్టించడంలో ముందంజలో ఉన్నాయి. ఇంగ్లీషులో పూర్తిగా రాసే వాక్యానికి పద సంకేతంతో రాసే పద్ధతి ఉంది. ఉదా: తెలుగుదేశం అంటే టి.డి.పి అని రాస్తారు. అదే విధంగా ఇంగ్లీష్ పద్ధతిలో గతంలో తెలుగు పత్రికల్లో కూడా అలానే పదాలు రాసేవారు. ఇటీవల కాలంలో తెలుగులోనే పదజాలం రాస్తున్నారు. అలాగే ఇంగ్లీషు సాంకేతిక పదాలకు తెలుగు వివరణ పత్రికల్లో రాస్తున్నారు. ఈ కింద ఉదాహరణలు పరిశీలించవచ్చు.

తెదేపా - తెలుగుదేశం పార్టీ

భాజపా - భారతీయ జనతా పార్టీ

ఐకాస - ఐక్య కార్యాచరణ సమితి

తెరాస - తెలంగాణ రాష్ట్ర సమితి

ప్రరాపా - ప్రజారాజ్యం పార్టీ

ఐరాస - ఐక్య రాజ్య సమితి

తేదేపాపా - తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ

ఎంపీ - మెంబర్ ఆఫ్ పార్లమెంట్

ఈటీవి - ఈనాడు టెలివిజన్

సీవీసీ - సెంట్రల్ విజిలెన్స్ కమీషనర్

ఎంఆర్‌పిఎస్- మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి

కి.మీ - కిలోమీటర్లు

సీబీఐ - సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్విస్టిగేషన్

పీహెచ్‌డి - డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ

ఎంఫిల్ - మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ

యూజీసీ - యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్

ఏపీపిఎస్సీ - ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్

ఎస్సీ - షెడ్యూల్డ్ కాస్ట్

ఎస్టీ - షెడ్యూల్డ్ట్రైబ్

బీసీ - బాక్‌వార్డ్ క్లాస్

ఓసి - ఓపెన్ కేటగిరి

పిసీసీ - ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ

డిసీసీ - డిస్ట్రిక్ కాంగ్రెస్ కమిటీ

ఐఐటీ - ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ

సెజ్ - స్పెషల్ ఎకనామిక్ జోన్

ఆర్డీఓ - రెవిన్యూ డివిజినల్ ఆఫీసర్

జేపీ - జయప్రకాశ్ నారాయణ

ఆర్టీసీ - రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ కార్పోరేషన్

ఏఐసీసీ - ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ

సీడీ - కాంపెక్ట్ డిస్క్

హెచ్ఎంఆర్ఐ - హెల్త్ మేనేజ్‌మెంట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్

యూపీఏ - యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్

ఎన్డీఏ - నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్

సీఎల్పీ - కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ

తితిదే - తిరుమల తిరుపతి దేవస్థానం

ఆర్ఎఫ్సీ - రామోజీ ఫిల్మ్ సిటీ

నెట్ - నేషనల్ ఎలిజిబులిటీ టెస్ట్

స్లెట్ - స్టేట్ లెవల్ ఎలిజిబులిటీ టెస్ట్

ఐఏఎస్ - ఇండియన్ ఎడ్మినిస్ట్రేటివ్ సర్వీస్

బిఎస్పి - బహుజన సమాజ్ పార్టీ

ఎస్పి - సమాజ్వాదీ పార్టీ

ఏఐఎంటీసీ - ఆల్ ఇండియా మోటారు ట్రాన్స్పోర్టు క్రాంగ్రెస్

ఐపిఎల్ - ఇండియన్ ప్రీమియం లీగ్

కేసీఆర్ - కల్వకుంట్ల చంద్రశేఖరరావు

ఏసీబీ - అవినీతి నిరోధక శాఖ

ఎఫ్సీఐ - ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

వ్యాట్ - వాల్యూ యాడెడ్ టాక్స్

ఏవోబీ - ఆంధ్ర ఒడిషా బోర్డర్

ఆర్ఎస్యూ - రాడికల్ స్టూడెంట్ యూనియన్

డీజీపీ - డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు

సీసీటీఎన్ఎస్ - క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ అండ్ సిస్టమ్స్

ఏబీఈటీ - అక్రిడేషన్ బోర్డు ఫర్ ఇంజనీరింగ్ టెక్నాలజీ

ఐఈడీ - ఇంప్రొవైస్డ్ ఎక్స్ప్లోజివ్ డివైజ్

పిఎన్బీ - పంజాబ్ నేషనల్ బ్యాంక్

ఎస్బీఐ - భారతీయ స్టేట్ బ్యాంక్

ఏటిఎల్ - ఐశ్వర్య టెలికాం లిమిటెడ్

బీపీఎల్ఆర్ - బెంచ్‌మార్క్ ప్రైం లెండిగ్ రేటు

బీసీటీ - తమిళనాడు బార్ కౌన్సిల్

పీఏసీ - పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ

ఐఐఐటీ - ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్మర్మేసన్ టెక్నాలజీ

జేపీసీ - జాయంట్ పార్లమెంటరీ కమిటీ

ఎంవోయూ - మెమోరాండం ఆఫ్ ఆండర్‌స్టాండింగ్

విహెచ్‌పీ - విశ్వహిందూ పరిషత్

క్యాఫ్ట్ - కాంగ్రెస్ యాక్షన్ కమిటీ ఫర్ తెలంగాణ

మొదలైనవి.

**5.14 పత్రికలలో ఉర్దూ, హిందీ పదాలు కనిపిస్తున్నాయి. ఉదా :**

| | | | |
|---|---|---|---|
| ఖజానా | శభాష్ | బినామీలతో | కబ్జా |
| పరేశాణ్ | సమ్మె | లోక్ సభ | పైసల్ ఇస్తేనే |
| బంద్ | కితాబు | ఫించను | సైతాన్ |
| కిక్కుతో | బైఠాయించారు | తాహసిల్దార్ | గల్లీలు |
| పల్లీలు | షురూ | సలాం | మీలాఖత్, |

మొదలైనవి.

### 5.15 ముగింపు :

ఈ విభాగంలో పత్రికలలోని భాషాంశాలు పరిశీలించడమైంది. దీనిలో ఈ కింద పేర్కొన్న విషయాలు చర్చించడం జరిగింది.

1. వర్ణస్థాయిలో కనిపించే పర్యాయత. దీనిలో ఒక వర్ణం బదులుగా మరో వర్ణం రాయడం కనిపిస్తుంది. అ/ఇ, ఉ/ఓ, ఉ/వు, వ/వొ, ఓ/వో, ఐ/అయి, ఔ/అవు, ట/డ, మహాప్రాణం/అల్పప్రాణం మొదలైన విషయాలు గుర్తించడం జరిగింది.

2. పద స్థాయలో కనిపించే పర్యాయతలో అయ్యాయి/అయినాయి, అయ్యింది/అయినది, చేశారు/చేసినారు, చేసినాయి/చేసినాయి, లేకపోతే/లేకుంటే, వద్దు/కూడదు, చేయబోతుంది/చేయనుంది, యే/నే, వస్తుంది/వస్తున్నది, సరైంది/సరైనది మొదలైన విషయాలు నిర్ధారించి చర్చించడం జరిగింది.

3. లిపి స్థాయిలో పర్యాయతలో పత్రికలలో రాసే రెండు రకాలు రూపాలు గురించి గుర్తించి చర్చించడమైంది. ఉదాహరణలగా శత్రువు/శతృవు, ఋణం/రుణం, ణ్ణ/ణ్ణ, ళ్ళ/ళ్ల మోదలైనవి కనిపిస్తున్నాయి.

4. వ్యాకరణాంశాల ప్రస్తావన కూడా చేయడం జరిగింది. ఇక్కడ సంప్రదాయ వ్యాకరణాలలో కనింపించే వ్యాకరణ కార్యాలు పత్రికలలో కూడా కనిపిస్తున్నాయని చెప్పడం దీని ఉద్దేశం. అయితే వకారలోపం, భవిష్యతర్థంలో అకారలోపం, సందేహార్థంలో నకారం ఆగమమం వంటి విషయాలు అదనంగా చెప్పడం జరిగింది.

5. మాండలిక పదాలు, నానుడి/జాతీయం/సామెత, జంటపదాలు మొదలైనవాటిని పరిశీలించడమైంది.

6. జనవ్యవహారంలో తక్కువగా, పత్రికలలో ఎక్కువగా కనింపించే ప్రయోగాలు గుర్తించడమైంది.

7. వాక్యం గురించిన ప్రస్తావనలో దీర్ఘవాక్యాలు, సంశ్లిష్ట వాక్యాలు పేర్కొనడమైంది. అలాగే 'కొను' ధాతువు లేని ప్రయోగాలు గురించి వివరించడమైంది.

8. పత్రికలలో కుండలీకరణాల్లో రాసే వాక్యాల గురించి, నామ్నీకరణాల గురించి, ఉల్లేఖనాల్లో రాసే వాక్యాల గురించి, కొత్త పదాలు కల్పించి రాయడం గురించి చర్చించడమైంది.

9. కర్మణి వాక్యాల గురించి, 'బడు' బదులుగా 'జరుగు' క్రియతో రాసే వాక్యాల గురించి వివరించడమైంది.

10. పత్రికలలో ఇంగ్లీషు పదాలు రాయడం, అలాగే ఇంగ్లీషు - తెలుగు రెండు పదాలు ఒకే భావంలో వచ్చే చోట రాయడం, ఇంగ్లీషు జాతీయాలు తెలుగులో, పద సంగ్రహ రూపం, వీటితో పాటుగా పత్రికలలో కనిపిస్తున్న ఉర్దూ, హిందీ పదాలు గురించి పేర్కొనడం జరిగింది.

ఈ విధంగా ఈ విభాంలో భాషా పరమైన విషయాలు విశ్లేషించడం జరిగింది.

!!!!!!!!!!!

# 6. సింహావలోకనం

'ఆధునిక రచనాభాష - పరిశీలన (పత్రికల ఆధారంగా)' పరిశోధన గ్రంథంలో ఈ కింది విషయాలు పరిశీలించడమైంది.

## 1

మొదటి విభాగంలో పరిశోధనా విధానం గురించి వివరించడమైంది. దీనిలో పరిశోధన ఉద్దేశం, పరిశోధన ప్రణాళిక, పరిశోధనకు సంబంధించిన సమాచారం సేకరణ విధానం తదితర అంశాలు పేర్కొనడమైంది.

## 2

రెండవ విభాగంలో భాష అంటే ఏమిటి, మాట్లడేభాకు రాసేభాషకు మధ్య సంబంధం, వాటి లక్షణాలు చర్చించడం జరిగింది. పాశ్చాత్యుల అభిప్రాయాలతో పాటుగా చేకూరి రామారావు గారు, రంగనాయకమ్మగారు చెప్పిన అభిప్రాయాలు కుడా చర్చించడమైంది. వీటి సారాంశమే ఈ కింది లక్షణాలు.

**మాట్లాడే భాష- రాసేభాష మధ్య సంబంధ లక్షణాలు :**

1. మాట్లాడే భాషకు సమయం ప్రధానం. రాసేభాషకు స్థలం ప్రధానం.
2. మాట్లాడే భాషకు, రాసే భాషకు రెండింటికి లక్ష్యాలు, వ్యూహాలు ఉంటాయి.
3. మాట్లాడే భాషలో పునరుక్తులు ఉంటాయి.
4. రాసేభాషలో పునరుక్తులు ఉండవు, ప్రణాళికాబద్ధంగా రాస్తారు.
5. మాట్లాడిన భాషను ఎడిట్ చేయలేం. రాతలో ఉన్నదాన్ని ఎడిట్ చేయవచ్చు.

6. ఒకే వ్యక్తి మాట్లాడిన అంశం మాటల్లోనూ, రాతలోనూ చూపితే మాట్లాడినప్పుడు ముక్కలు ముక్కలుగా ఉన్నట్టు తెలుస్తుంది. అదే రాతలో అయితే కలిసిపోవడం ఉంటుంది. దాని లింక్ ప్రస్ఫుటంగా తెలుస్తుంది.

7. మాట్లాడే భాష అలానే రాస్తే పాఠకుడికి సంక్లిష్టంగా ఉంటుంది.

8. ఒక అంశాన్ని వర్ణించేప్పుడు రాతలో క్రియలకంటే విశేషణాల సంఖ్య ఎక్కువగా ఉంటుంది.

9. మాట్లాడేటపుడు విశేషణాలకంటే క్రియలు ఎక్కువగా ఉంటాయి.

10. ఒక అంశాన్ని మాటల్లోనూ, రాతలోనూ ఉండే తేడాలను శ్రోత, పాఠకుడు వాటి శైలి ఆవిధంగా ఉంటుందని ఆశిస్తారు కాబట్టి అలానే ఉంటాయి.

11. మాట్లాడే భాషకు శ్రోత ఉన్నాడా? లేదా ? అనే స్పృహ ఉంటుంది. రాత పాఠకుడు ఉన్నాడానే స్పృతో కొనసాగుతుంది.

12. మాట్లాడేప్పుడు 'ఉచ్చారణ' ప్రధానంగా ఉంటుంది. రాసేపుడు ఉచ్చారణ ఉండదు. కానీ మనసులో చదువుకుంటారు. చదివేప్పుడు దీని అవసరం ఉంటుంది.

13. మాట్లాడే భాష ప్రభావం రాసేభాష పై ఉంటుంది.

14. మాట్లాడేభాషలో దీర్ఘాలు ఉంటాయి. రాసేభాషలో కొన్నిచోట్ల దీర్ఘాలు ఉండాల్సినచోట అవి కనబడవు. (చూ. పు. )

15. రాతలో చూపించే ముగింపు చుక్క, ప్రశ్నార్థకం వంటి చిహ్నాలు ( . ? ! , ) మాట్లాడే భాషలో భావప్రకటనల్లో చూపుతాం. అంటే స్వరంలో ఊనిక, స్వరభేదం, వ్యవధానం మొదలైనవాటితో ప్రకటిస్తాం.

16. మాట్లాడే భాష వేంటనే గతిస్తుంది. రాసేభాష ఎప్పటికీ అలానే ఉంటుంది.

ఈవిధంగా మాట్లాడేభాష రాసేభాషల మధ్యసంబంధం గూర్చి వివరించవచ్చు. నిజానికి దీనిపై ప్రస్తుత కాలంలో మరికొన్ని పరిశోధనలు జరిగితే మరిన్ని విషయాలు బహిర్గమవుతాయి.

### 3

మూడవ విభగాంలో తెలుగులో రాసేభాష గురించి వివరించడమైంది. దీనిలో సారాంశం పరిశీలిస్తే - తెలుగు భాషను సృజనానత్మక రచనలలో ఎంత మాండలికంలో రాసినప్పటికీ, రచన మొత్తం మీద పరిశీలిస్తే ప్రమాణ భాషలో రచన సాగినట్టు కనిపిస్తుంది. అంటే సృజనాత్మక రచనల్లో రచయితలు ప్రమాణ భాష లేకుండా రచనలు పూర్తి చేయడంలేదని తెలుస్తుంది. స్థానికత ఉన్నా అది పాత్రల సంభాషణలోనే ఎక్కువగా ఉంటుంది.

ఆధికారిక రచనల్లో అనగా ప్రభుత్వం ఇచ్చే పత్రికా ప్రకటనల్లో ఇంగ్లీషు ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. ఇంచుమించు అన్ని ప్రకటనల్లో ఇంగ్లీషు అనువదించి ప్రకటించినవే ఉన్నాయి.

### 4

నాల్గవ విభాగంలో పత్రికాభాష గురించి వివరించడమైంది. దీని సారాశం చూస్తే - పత్రికా భాష కొద్దిపాటి చదువుకున్న వ్యక్తికి సైతం అర్థమవుతుంది. ఇందులో సాధారణంగాను, విస్తారంగాను, సంక్షిప్తంగాను, కవితాత్మకంగా, ఉద్వేగంగా, ఆత్మీయంగా మొ॥ ఇలా చాలా విధాలుగా వార్తా రచనలు వస్తున్నాయి. అన్నీ పాఠకులు చదివి సులువుగా అర్థం చేసుకుంటున్నారు.

# 5

ఈ విభాగంలో పత్రికలలోని భాషాంశాలు పరిశీలించడమైంది. దీనిలో ఈ కింద పేర్కొన్న విషయాలు చర్చించడం జరిగింది.

1. వర్ణస్థాయిలో కనిపించే పర్యాయత. దీనిలో ఒక వర్ణం బదులుగా మరో వర్ణం రాయడం కనిపిస్తుంది. అ/ఇ, ఉ/ఒ, ఉ/వు, వ/వొ, ఒ/వో, ఐ/అయి, ఔ/అవు, ట/డ, మహాప్రాణం/అల్పప్రాణం మొదలైన విషయాలు గుర్తించడం జరిగింది.

2. పద స్థాయలో కనిపించే పర్యాయతలో అయ్యాయి/అయినాయి, అయ్యింది/అయినది, చేశారు/చేసినారు, చేశాయి/చేసినాయి, లేకపోతే/లేకుంటే, వద్దు/కూడదు, చేయబోతుంది/చేయనుంది, యే/నే, వస్తుంది/వస్తున్నది, సరైంది/సరైనది మొదలైన విషయాలు నిర్ధారించి చర్చించడం జరిగింది.

3. లిపి స్థాయిలో పర్యాయతలో పత్రికలలో రాసే రెండు రకాలు రూపాలు గురించి గుర్తించి చర్చించడమైంది. ఉదాహరణలగా శత్రువు/శతృవు, ఋణం/రుణం, ణ్ణ/ణ్న, ళ్ళ/ళ్ల మోదలైనవి కనిపిస్తున్నాయి.

4. వ్యాకరణాంశాల ప్రస్తావన కూడా చేయడం జరిగింది. ఇక్కడ సంప్రదాయ వ్యాకరణాలలో కనింపించే వ్యాకరణ కార్యాలు పత్రికలలో కూడా కనిపిస్తున్నాయని చెప్పడం దీని ఉద్దేశం. అయితే వకారలోపం, భవిష్యతర్థంలో అకారలోపం, సందేహార్థంలో నకారం ఆగమమం వంటి విషయాలు అదనంగా చెప్పడం జరిగింది.

5. మాండలిక పదాలు, నానుడి/జాతీయం/సామెత, జంటపదాలు మొదలైనవాటిని పరిశీలించడమైంది.

6. జనవ్యవహారంలో తక్కువగా, పత్రికలలో ఎక్కువగా కనింపించే ప్రయోగాలు గుర్తించడమైంది.

7. వాక్యం గురించిన ప్రస్తావనలో దీర్ఘవాక్యాలు, సంశ్లిష్ట వాక్యాలు పేర్కొనడమైంది. అలాగే 'కొను' ధాతువు లేని ప్రయోగాలు గురించి వివరించడమైంది.

8. పత్రికలలో కుండలీకరణాల్లో రాసే వాక్యాల గురించి, నామీకరణాల గురించి, ఉల్లేఖనాల్లో రాసే వాక్యాల గురించి, కొత్త పదాలు కల్పించి రాయడం గురించి చర్చించడమైంది.

9. కర్మణి వాక్యాల గురించి, 'బడు' బదులుగా 'జరుగు' క్రియతో రాసే వాక్యాల గురించి వివరించడమైంది.

10. పత్రికలలో ఇంగ్లీషు పదాలు రాయడం, అలాగే ఇంగ్లీషు - తెలుగు రెండు పదాలు ఒకే భావంలో వచ్చే చోట రాయడం, ఇంగ్లీషు జాతీయాలు తెలుగులో, పద సంగ్రహ రూపం, వీటితో పాటుగా పత్రికలలో కనిపిస్తున్న ఉర్దూ, హిందీ పదాలు గురించి పేర్కొనడం జరిగింది. ఈ విధంగా ఈ విభాంలో భాషా పరమైన విషయాలు విశ్లేషించడం జరిగింది.

పైన పేర్కొన్న విషయాలు పత్రికలలో విరివిగా కనిపిస్తున్నాయి. ఈ పరిశీలనలో నాలుగు పత్రికలు భాషాపరమైన అంశాల విషయంలో ఇంచుమించుగా ఒకే విధమైన మార్పులు కనిపిస్తున్నాయి.

అనుబంధంలో ఈనాడు, వార్త, ఆంధ్రజ్యోతి, ఆంధ్రప్రభ పత్రికల జిరాక్స్ కాపీలను జతచేయడం జరిగింది. ఇది కేవలం పత్రికల నమూనా తెలయజేయడానికి మాత్రమేనని గమనించాలి.

ఈ విధంగా "ఆధునిక రచనా భాష - పరిశీలన (పత్రికల ఆధారంగా)" అంశంలో పైన పేర్కొన్న విషయాలు గుర్తించడమైంది. ఇంకా పత్రికలలో మాండలికాలు జిల్లా పత్రికలలో ఎక్కువగా కనిపిస్తున్నాయి వాటినీ, ఎలక్ట్రానిక్ మిడియాలో వచ్చే తెలుగు, రేడియోల్లో వచ్చే తెలుగు తదితర అంశాలను ఇంకా పరిశోధిస్తే మరికొన్ని కొత్త విషయాలు వెలుగులోకి వస్తాయి.

!!!!!!!!!

# 8. ఉపయుక్త గ్రంథసూచి


1. అనంతరామశాస్త్రి నేతి - 2001 - ఆధునిక తెలుగు భాషా శాస్త్ర విజ్ఞానం - ఓరియంట్ లాజ్మన్ లిమిటెడ్, హైదరాబాద్.

2. ఉమామహేశ్వరరావు గారపాటి - 2003 - భాషాసంకేతజ్ఞత ఉపకరణాలు : తెలుగు/ఉర్దు అమలు - విద్యుల్లిపి-4: ప్రత్యేక సంచిక - (CALTS) యునివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, హైదరాబాద్.

3. కిరణ్‌బాబు తాటితోటి - 2007 - భాషా, సాహిత్య విమర్శకుడిగా గురజాడ - సాయి తిరుమల ప్రింటర్స్, హైదరాబాద్ - 20.

4. కృష్ణప్రసాద్ మల్లాది - 2006 - తెలుగు వ్యాకరణము - విక్టరీ పబ్లికేషర్స్ - విజయవాడ

5. కృష్ణమూర్తి భద్రిరాజు - 2000 తెలుగు భాషా చరిత్ర - తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

6. ” 2000 - భాషా - సమాజం - సంస్కృతి -తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

7. క్రిస్ హర్మాన్ - 2006 - ప్రజల ప్రపంచ చరిత్ర - ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాద్.

8. గంగప్ప. ఎస్ - 2007 - రాయలసీమ మాండలికం - రాజరాజేశ్వరి ఆర్ట్స్ అకాడమి, హైదరాబాద్.

9. గోపాలకృష్ణయ్య వావిలాల - 1975 - తెలుగు అధికార భాష - సాధరణ పరిపాలన శాఖ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

10. గోపాలకృష్ణయ్య వడ్లమూడి - వ్యహారిక భాషావ్యాకరణం -

11. గోపాల్‌రెడ్డి .జి - 2003- తెలుగు పత్రికలు ఆధునిక ధోరణులు - రచన
జర్నలిజం కళాశాల - హైదరాబాద్.

12. గోపి. ఎన్ . 2001 - 'తెలుగు కథ 2000' - పొట్టి శ్రీరాములు తెలుగు
విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

13. చక్రవర్తి గోవిందరాజు - 1998 - అనువదించడం ఎలా? మీడియా హౌస్
ప్రబ్లికేషన్స్, హైదరాబాద్.

14. ” - 1997 - జర్నలిస్టుల కోసం - మీడియా హౌస్ పబ్లికేషన్స్,
హైదరాబాదు.

15. చంద్రశేఖర్ .డి - 2001 - తెలుగు దినపత్రికల భాష ఆధునీకరణ -తెలుగు
విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

16. ” - 2001 - మన భాష - మీడియా హౌస్ ప్రబ్లికేషన్స్,
హైదరాబాద్.

17. చెన్నయ్య. జె - 2003 - తెలుగు దినపత్రికలు భాషా సాహిత్య స్వరూపం -
విశాలాంధ్ర పబ్లికేషన్స్, హైదరాబాద్.

18. ” - 2011 - పత్రికలు-ప్రసారమాధ్యమాలు-తెలుగు - హైదరాబాద్.

19. దక్షిణామూర్తి పోరంకి- 1992 - భాష ఆధునిక ధృక్పథం - పి.వరలక్ష్మి
పబ్లికేషన్స్, హైదరాబాద్.

20. దేవనారాయణ. ఆర్ - 2009 - తెలుగు భాషాభివృద్ధి - నీల్‌కమల్ పబ్లికేషన్స్,
హైదరాబాద్.

21. ధర్మారావు. సి - 1989 - అధికార భాష తీరు తెన్నులు - ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, సచివాలయం, హైదరాబాద్.

22. నవీన్ వాసిరెడ్డి, శివశంకర్ - 2007 - కథ - (కథల సంకలనం) - కథాసాహితి - హైదరాబాద్.

23. పవన్ కుమార్ పమ్మి - 1999 - తెలుగు దినపత్రికలలో వార్తారచన : విశేషాభివ్యక్తి - (అముద్రితం) యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, హైదరాబాద్.

24. ప్రభాకర్. ఎ.కె - 2002 - తెలుగులో మాండలిక కథాసాహిత్యం - సాహితీ సర్కిల్, హైదరాబాద్.

25. ప్రసాద్. ఎ.బి.కె - 1997 - నిబద్ధాక్షరి - కాంపస్ పబ్లికేషన్స్, హైదరాబాద్.

26. బాలసుబ్రమణియన్.కె, కాచినేని రామారావు - 1995 - పత్రికాభాషా నిఘంటువు - తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు.

27. మాలతి చంద్ర పల్లా - 2008 - బి.ఎస్. రాములు బతుకుపోరు నవల సామాజికత- సామాజిక తాత్విక విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

28. రంగనాయకమ్మ - 2007 - వాడుక భాషే రాస్తున్నామా? - స్వీట్‌హోమ్ పబ్లకేషన్స్, హైదరాబాద్.

29. ” - 1991 - తెలుగు నేర్పడం ఎలా? - స్వీట్‌హోమ్ పబ్లికేషన్స్, హైదరాబాద్.

30. రజని.ఎన్ - 2007 - తొలితరం తెలుగు కథా రచయితలు స్త్రీ సమస్యల చిత్రణ - చరిత ఇంప్రెషన్స్, హైదరాబాద్.

31. రమేష్. స.వెం - 2008 - పొరుగు తెలుగు - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయం మరియు పరిశోధనాలయం, హైదరాబాద్.

32. రాధాకృష్ణ బూదరాజు - 2003 - అనువాద పాఠాలు - మీడియా హౌస్ పబ్లికేషన్స్,
హైదరాబాదు.

33- ” - 1981 - ఈనాడు భాషా స్వరూపం - ఉషోదయ పబ్లికేషన్స్-
హైదరాబాద్.

34. ” - 1992 - వ్యవహారిక భాషా వికాసం - విశాలంధ్ర ప్రబ్లికేషన్స్,
హైదరాబాద్.

35. ” - 1999 - మాటల వాడుక - వాడుక మాటలు - ప్రగతి పబ్లికేషన్స్,
హైదరాబాద్.

36. ” - 2003 - ఆధునిక వ్యహారకోశం - ప్రాచీన ప్రబ్లికేషన్స్,
హైదరాబాద్.

37. రామకృష్ణారావు వంతరాం - 2008 - అప్పకవీయ గురు బాల దీపిక - ద్రావిడ
విశ్వవిద్యాలయం, కుప్పం.

38. రామచంద్రరెడ్డి రాచమల్లు - 1987 - తెలుగు అనువాద సమస్యలు - విశాలాంధ్ర
పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్.

39. రామచంద్ర తిరుమల - 1992 - తెలుగు పత్రిక సాహిత్య సేవ - విశాలాంధ్ర
పబ్లికేషన్స్, హైదరాబాద్.

40. రామనరసింహం పరిమి - 2006 - తెలుగు భాషాభివృద్ధి - తెలుగు భాషాశాస్త్రజ్ఞుల
వేదిక - హైదరాబాద్.

41. రామమోహనరావు నండూరి - 2004 - ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ, హైదరాబాద్.

42. రామయ్య చుక్కా - ఇంటి భాష - 2004 - స్పృహ సాహితీ సంస్థ, కోదాడ.

43. రామారావు ఆర్వీ - 2005 - తప్పులు దిద్దుకుందాం - ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ, హైదరాబాద్.

44. రామారావు చేకూరి - 1986 - తెలుగు మౌలిక అంశాలు (భాషానువర్తనం లో వ్యాసం) - ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

45. ” - 1990 - తెలుగు వాక్యం - చరితా గ్రాఫిక్స్, హైదరాబాద్.

46. ” - 1990 - భాషాంతరంగం - తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

47. ” - 2002 - భాషాపరివేషం - చరితా గ్రాఫిక్స్, హైదరాబాద్.

48. ” - 2002 - భాషానువర్తనం - చేరా పబ్లికేషన్స్ - హైదరాబాద్.

49. రామారావు చేకూరి, నడుపల్లి శ్రీరామరాజు - 2007 - మరోసారి గిడుగు రామమూర్తి - డెట్రాయిట్ తెలుగు లిటరరీ క్లబ్, USA.

50. రాంబాబు వేదగిరి - 2000 - వెలుగుదారిలో తెలుగు పత్రికలు - శ్రీ వేదగిరి కమ్యూనికేషన్స్, హైదరాబాద్.

51. రెడ్డి. జి.ఎన్ - 1997 - మాండలిక వృత్తి పదకోశం - వడ్రంగం - పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

52. రాసాని. వి. ఆర్., నరేంద్ర మధురాంతకం - 2006 - "కథావార్షిక 2005' -మధురాంతకం రాజారాం సాహిత్యసంస్థ - తిరుపతి.

53. లక్ష్మణరెడ్డి. వి - 2002 - తెలుగు జర్నలిజం అవతరణ - వికాసం - రచన జర్నలిజం కళాశాల, హైదరాబాద్.

54. ” - 2006 - తెలుగు భాష ప్రాచీనత ఆధునిక - నవసాహితీ బుక్‌హౌస్, విజయవాడ.

55. లక్ష్మీనారాయణ శాస్త్రి వేదము (పరిష్కర్త) - 2003 - (మహాకాళి సుబ్బారాయుడు రాసిన) శబ్దార్థచంద్రిక - నిఘంటువు - ఎడ్యుకేషనల్ పబ్లిషర్స్, కర్నూలు.

56. వరదాచారి.జి.ఎస్ - 1990 - ఈ పాతికేళ్లలో తెలుగు పత్రికల ప్రగతి - ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ, హైదరాబాద్.

57. ” - 1991 తెలుగు దినపత్రికలలో కొత్త ప్రయోగాలు - పరిణామాలు - తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

58. ” - 1996 - పత్రికా భాష - ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ, హైదరాబాద్.

59. ” - 1999- దిద్దుబాటు - రచన జర్నలిజం కళాశాల, హైదరాబాద్.

60. విశ్వేశ్వరరావు నామాల - 2001 - పత్రికా రచన - ప్రొగ్రెసివ్ కమ్యునికేషన్స్, హైదరాబాద్.

61 ” - 2001- పత్రికా శైలి - ప్రొగ్రెసివ్ కమ్యునికేషన్స్, హైదరాబాద్.

62. ” - 2003 - తెలుగు జర్నలిజం చరిత్ర - ప్రొగ్రెసివ్ కమ్యునికేషన్స్, హైదరాబాద్.

63. వెంకట రమణారెడ్డి బోర - 2004 - వ్యవహారిక తెలుగు భాషా వ్యాప్తి - ఆంధ్రవిశ్వకళా పరిషత్తు, విశాఖపట్నం.

64. వెంకటేశ్వరరావు పొత్తూరి - 2004 - తెలుగు పత్రికలు - ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమి, హైదరాబాద్.

65. వేంకట రామమూర్తి గిడుగు - 1991 - నేటి తెలుగు : నివేదిక - విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, హైదరాబాద్.

66. వేంకటేశ్వర్లు వజ్ఝల - 1982 - ఆధునిక ప్రామాణికాంధ్ర వ్యాకరణం - సరస్వతి పవర్ ప్రెస్ - రాజమండ్రి.

67. వేంకటేశ్వర్లు వారణాసి - 2001 - ప్రౌఢవ్యాకరణం (బహుజనపల్లిసీతారామాచార్యులు) - వ్యాఖ్యానం - టెక్నికల్ పబ్లిషర్స్, గుంటూరు

68. శరత్‌జ్యోత్స్నా రాణి - 2009 - కథాఝురి (కథా సంకలనం) - జ్యోత్స్నా కళాపీఠం, హైదరాబాద్.

69. శ్రీరామరాజు నడుపల్లి - 1996 - దీపిక - అప్పకవీయ వర్ణపరిచ్ఛేద వివరణ (ద్వితీయాశ్వాసం) - వాగ్దేవి ప్రచురణలు - హైదరాబాదు.

70. శ్రీరాములు మొయిలి - 2006 - కత్తి పద్మారావు సాహితీసాక్షాత్కారం - చరిత ఇంప్రెషన్స్, హైదరాబాద్.

71. శ్రీవిద్యా. సి - 2005 - తెలుగు మాండలికాలు పశ్చిమగోదావరిజిల్లా - తెలుగు అకాడెమి, హైదరాబాద్.

72. శ్రీహరి రవ్వా - 1995 - వాడుక తెలుగులో అపప్రయోగాలు - వరరుచి పబ్లికేషన్స్, హైదరాబాద్.

73. సుబ్రహ్మణ్యం. జి.వి (సంపాదకీయం) 1992 - తిరుమల శ్రీనివాసాచార్య(వ్యాసం) పాతికేళ్ల పత్రికా రచన - యువ భారతి రజతోత్సవ సంఘం, హైదరాబాద్.

74. సుబ్రహ్మణ్యం పి.ఎస్. - 1995 - ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు - తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్

75. ” 1999 - మాటలు వాడుక-వాడుక మాటలు - విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్.

76. సుబ్రహ్మణ్యం. పి.ఎస్ - 2006 - ద్రావిడ భాషలు - పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

77. సూర్‌భాషా రహంతుల్లా - 2004 - తెలుగు అధికారభాష కాలాలంటే - తెలుగుమిత్ర ప్రచురణలు, గుంటూరు.

78. Bloomfield, Leonard - 1985 - Language - Motilal Banarsidass, New Delhi.

79. Barbara Couture - Attributing value to Written text, Wayne University, Detroit.

80. Burrow. T & Emeneau. M.B - 1984 - A Dravidiian Etymological Dictionary (DEDR) Oxford : clarendon press.

81. Campbell .A.D - 1991 - Grammar of the Teloogoo Language — Asian Educational Services - New Delhi.

82. Deborah Tanen - 2007 - Oral and literate Strategies In Spoken and Written Narratives, Georgetown University.

83. D J Alleron - Function and Context in linguastic Analysis, Combridge University, London.

84. Emic Hawkin - Spoken and written language, Combridge University, London.

85. F Niyi Akinnaso - On Difference between Spoken and Written lauguage, University of Colifornia, USA.

86. F Niyi Akinnaso - On similarities between spoken and written language, Lagos state University, Nigeria.

87. Heiner Schenke and Karen Seago - 2008 - Basic German - A Grammar and workbook - Routledge Taylor & Francis Group - London EC4P 4EE.

88. Hockelt - 1985 - C.F.A. Course in Modern Linguistics, New York: Macmillan.

89. Journalism in Andhra Pradesh - Hyderabad Union Of Journalists, Hyderabad

90. Jean Luetke Meyer - An Annotated Biblography of spoken and written language, Georgetown University, USA.

91. Krishnamurti. Bh - 1972 - Telugu Verbal Bases - Motilal Banarsidass, New Delhi

92. "" - 2005 - A Basic Course In Modern Telugu - Telugu Akademi - Hyderabad

93. Michael Beveridge - Journal of child language, University of Manchester, UK.

94. Ranganathacharyulu.K.K - 1987 - A Historical Grammar of Inscriptional Telugu - Center for Advance Study in linguistics, Osmania University, Hyderabad.

95. Ramnarasimham Parimi - 2006 - An Intensive Course in Telugu - Central Institute of Indian Languages - Mysore.

96. Rene Driven and Vilem Fried - Functionalism in Linguastics, University of Duisburg, Germany.

97. Rene Driven and Vilem Fried F Niyi Akinnaso - Eassays.

98. R N Srivastava - Deictic Difference in Oral and Written Discourse

99. Roy Harris - Language & Communication, An Inter disciplinary journal - University of Oxford.

100. Ulrich Bach - Oral Rhetoric in Writings For A Mixed Literature and Illiterature Audience, North Holland.

101. Ulrich. Bach - 1987. Oral Rhetoric In Writings For A Mixed Literate And Illiterate Audience

102. Walter .J. Ong. - 1982. The Orality And Literacy.

103. Venkateswara Sastry - 1972 - Telugu Phonetic Reader - Central Institute of Indian Languages - Mysore.

!!!!!!!!!!!!!!!!